సూర్య ఆదివారం
sunday@suryaa.com
విజ్ఞానం, వినోదం, కథలు మరియు ఆధ్యాత్మిక అంశాలతో కూడిన విషయాలు మీకు ఆదివారం ఉచితంగా అందిస్తున్నది 'సూర్య' ఆదివారం
ప్రతి ఆదివారం 'సూర్య'తో ఉచితంగా అందుకోండి


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శనివారం | 24 మార్చి 2018 | హైదరాబాద్
సంపుటి 11 | సంచిక 146
| పేజీలు 12+16 | వెల: రూ. 5.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



అనుగ్రహం
శ్రీ విళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, చైత్ర మాసం, శుక్ల పక్ష తిథి : సప్తమి ఉ.9.34, మృగశిర మ.3.43, వర్జ్యం రా.11.30 నుంచి 1.00 వరకు,
రాహుకాలం: ఉ.9.00 నుంచి 10.30 వరకు; దుర్ముహూర్తం: ఉ.6.00 నుంచి 7.36 వరకు, సూర్యోదయం : ఉ.6.21 గం; సూర్యాస్తమయం: సా. 6.24 గం.

బడుగులే బాసట


దూకుడు ప్రదర్శిస్తున్న బీజేపీ అధిష్ఠానం





- బీసీలకు చేరువయ్యే వ్యూహంలో బీజేపీ • బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే పరిగణిస్తున్న రాజకీయ పార్టీలు • ఏపీలో అధికారం దక్కాలంటే అత్యధికులు వెంట ఉండాల్సిందే • బీసీలకు రాజ్యాధికారాన్ని చేరువ చేసే యోచనలో బీజేపీ అగ్ర నేతలు • కొత్త నాయకులను తెరపైకి తెచ్చే వ్యూహం • 14 లోక్‌సభ సీట్లు లక్ష్యంగా వ్యూహరచన • తెలుగుదేశం పార్టీపై ఎదురుదాడికి స్క్రిప్ట్ • బీజేపీని ఇరుకున పెట్టే వ్యూహంలో చంద్రబాబు • చంద్రబాబును నిలువరించేందుకు ప్రత్యేక టీమ్ • ఇకపై రోజూ విరుచుకుపడనున్న నేతలు • ఇచ్చిన నిధుల వివరాలతో ప్రజల్లోకి • బీజేపీ జాతీయ కార్యదర్శి రామ్ మాధవ్

హైదరాబాద్: ప్రత్యేక హోదా, విశాఖ రైల్వే జోన్‌లతో పాటు ఏపీకి భారతీయ జనతా పార్టీ ఒక్క హామీని కూడా అమలు చేయడం లేదని టీడీపీతో పాటు ఇతర రాజకీయ పార్టీలు చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని బీజేపీ నిర్ణయించింది. ఇందుకోసం జనాభాలో అత్యధిక శాతం ఉన్న బీసీలకు దగ్గర కావాలని నిర్ణయించింది. అన్ని రాజకీయ పార్టీలకూ ప్రధాన ఓటు బ్యాంకుగా మాత్రమే ఉంటూ, రాజ్యాధికారానికి దూరంగా ఉంటున్న బడుగు, బలహీన వర్గాలకు చేరువ కావడంతో పాటు, రాష్ట్రానికి నిధులు, వనరుల రూపంలో తాము ఇచ్చినవి, ఇస్తున్నవి వారికి స్పష్టంగా అర్థమయ్యేట్లు చెబితే ఏపీలో బలపడవచ్చన్నది బీజేపీ వ్యూహంగా తెలుస్తోంది. ఈ విషయాన్ని పార్టీ జనరల్ సెక్రెటరీ రాం మాధవ్ స్వయంగా వెల్లడించారు. ఈ మేరకు ఎదురుదాడి చేసేందుకు స్క్రిప్ట్‌ను సిద్ధం చేశామని ఆయన అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో లాభం పొందాలంటే, ప్రజల ముందు బీజేపీని దోషిగా నిలపాలన్న తెలుగుదేశం వైఖరిని ప్రజల్లోనే ఎండగట్టాలని నిర్ణయించామని,



మిగతా 6లో

సోనియాగాంధీకి అస్వస్థత



6లో

- ప్రత్యేక విమానంలో హుటాహుటిని ఢిల్లీకి తరలింపు
- కుమార్తెతో కలసి సిమ్లా పర్యటనలో ఉన్న సోనియా
- గురువారం రాత్రి అస్వస్థత
- తొలుత చండీగఢ్ కు, అక్కడి నుంచి ఢిల్లీకి తరలింపు

ఎన్డీఏపై కాంగ్రెస్ అవిశ్వాస నోటీసు



- లోక్ సభలో అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చిన కాంగ్రెస్ • 27న చర్చ చేపట్టాలని నోటీసు • ఏపీకి ప్రత్యేక హెూదాపై చర్చ • చర్చను అడ్డుకోవద్దని టీఆర్ఎస్, అన్నా డీఎంకేలకు విన్నవించిన కాంగ్రెస్ • అవిశ్వాసంపై చర్చ జరపలేమంటూ 27కు లోక్ సభను వాయిదా వేసిన స్పీకర్ • వాయిదా తరువాత ప్రారంభమైన లోక్ సభ • ఆందోళన చేపట్టిన టీఆర్ఎస్, అన్నా డీఎంకే • సభ ఆర్డర్‌లో లేదంటూ వాయిదా వేసిన స్పీకర్

న్యూఢిల్లీ : తెలుగు దేశం, వైసీపీ పోరుబాటలోకి కాంగ్రెస్ పార్టీ కూడా వచ్చి చేరింది. ఇప్పటి వరకు ప్రేక్షక పాత్ర పోషించిన కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చింది. ఈ నెల 27న అవిశ్వాసంపై చర్చ చేపట్టాలని నోటీసు అందజేసింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నేత జేడీ శీలం మాట్లాడుతూ, ఏపీకి ప్రత్యేక హోదా కోసం కాంగ్రెస్ పోరాడుతోందని తాము ముందు నుంచి చెబుతున్నా ఎవరూ నమ్మలేదని, ఇప్పటికైనా వారందరికీ అర్థమవుతుందని భావిస్తున్నామని తెలిపారు. టీఆర్ఎస్, అన్నా డీఎంకే ఎంపీలకు తాము ఓ విన్నపం చేస్తున్నామని, వెల్‌లోకి వచ్చి ఆందోళన చేస్తూ అవిశ్వాస తీర్మానంపై చర్చను అడ్డుకోవద్దని, మాట్లాడే అవకాశం మీకు వచ్చినప్పుడు, మీ సమస్యలను చెప్పుకోవాలని అన్నారు. విభజన హామీలను అమలు చేసి ఉంటే ఈపాటికి ఏపీ బ్రహ్మాండంగా ఉండేదని శీలం అన్నారు. ఊహించిందే మళ్లీ జరిగింది. శుక్రవారం కూడా లోక్ సభలో అవిశ్వాసంపై చర్చను చేపట్టకుండానే వాయిదా

మిగతా 6లో

లోకాయుక్త ఎక్కడ?

- లోకాయుక్తను నియమించేలా చర్యలెందుకు తీసుకోలేదు? • ప్రశ్నించిన సుప్రీం కోర్టు • తెలంగాణ సహా 12 రాష్ట్రాలకు సుప్రీంకోర్టు నోటీసులు • సమాధానం చెప్పాలని తాఖీదు



6లో

కార్తీ చిదంబరానికి బెయిల్



5లో

- షరతులతో కూడిన బెయిల్ మంజూరు • విదేశాలకు వెళ్లరాదని ఆదేశం • అవసరమైతే విచారణకు సహకరించాలి • అధికారులు ఎప్పుడు పిలిచినా వెళ్లాల్సిందే • షరతులు విధించిన కోర్టు • కార్తీ తరఫున వాదించిన కపిల్ సిబల్, అభిషేక్ మను

టీఆర్ఎస్ క్లీన్‌స్వీప్



మూడు రాజ్యసభ స్థానాలనూ గెలుచుకున్న టీఆర్ఎస్



- బండ ప్రకాష్‌కు 33 ఓట్లు • సంతోష్, లింగయ్య యాదవ్‌లకు 32 ఓట్లు • కాంగ్రెస్ తరఫున బరిలోకి దిగిన బలరాం నాయక్‌కు 11 ఓట్లు మాత్రమే • ఫలితాలను ప్రకటించిన రిటర్నింగ్ అధికారి • ధ్రువీకరణ పత్రాలు అందజేత

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణలో జరిగిన రాజ్యసభ ఎన్నికలల్లో మూడింటికి మూడు స్థానాలను టీఆర్ఎస్ కైవసం చేసుకుంది. సంతోష్‌కు 32 ఓట్లు, బండ ప్రకాష్‌కు 33 ఓట్లు, బడుగుల లింగయ్యయాదవ్‌కు 32 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్‌కు 11 ఓట్లుతో సరిపెట్టుకున్నారు. ఎన్నికల ఫలితాలను రిటర్నింగ్ అధికారి శుక్రవారం సాయంత్రం అధికారికంగా ప్రకటించారు. టీఆర్ఎస్ అభ్యర్థుల విజయంతో ఆ పార్టీ కార్యకర్తలు భారీగా అసెంబ్లీకి చేరుకుని గెలిచిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గన్‌పార్క్ నుంచి ర్యాలీగా బయలుదేరి తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. కాగా..ఈ ఎన్నికల్లో 108 మంది ఎమ్మెల్యేలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం ఎమ్మెల్యే సంఖ్య 119 కాగా ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేశారు. దీంతో ఎమ్మెల్యేల సంఖ్య 117కు తగ్గింది. వీరిలో 108 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. బీజేపీ(5), సీపీఎం (1), టీడీపీ (2) ఎన్నికలకు దూరంగా ఉన్నారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశానని, ఓటు వేయనని కాంగ్రెస్ నేత రేవంత్‌రెడ్డి చెప్పారు. కొత్తగా రాజ్యసభకు ఎన్నికైన సభ్యులు ఏప్రిల్ 2న ప్రమాణస్వీకారం చేయనున్నారు.

విమానాశ్రయం విస్తరణ

- ఘనంగా శంషాబాద్ విమానాశ్రయం దశాబ్ది వేడుకలు • ఉత్సవాలను ప్రారంభించిన సీఎం కేసీఆర్ • జీఎంఆర్ ప్రతినిధులతో పాటు వేడుకల్లో పాల్గొన్న మంత్రులు కేటీఆర్, మహేందర్ రెడ్డి, ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, సినీ నటుడు రామ్‌చరణ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చి పదేళ్లు పూర్తయిన సందర్భంగా జీఎంఆర్ (హైదరాబాద్) సంస్థ ఏర్పాటు చేసిన దశాబ్ది వేడుకలను తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు ప్రారంభించారు. 2008లో ప్రారంభమైన విమానాశ్రమం క్రమక్రమంగా విస్తరిస్తూ వస్తోంది. హైదరాబాద్ కీర్తిని పెంచుతూ, సిటీ ఐకాన్‌గా నిలిచింది. ఈ దశాబ్ది వేడుకల్లో డెకెడ్ ఆఫ్ ఎక్సలెన్స్ స్టాంప్‌తోపాటు, ఎన్వలప్‌ని విడుదల చేశారు. జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ నిర్వహించే శిక్షణ కార్యక్రమాల కోసం ప్రభుత్వంతో మూడు ఎంవోయూలపై సంతకాలు చేశారు. శంషాబాద్ విమానాశ్రయాన్ని అంతర్జాతీయ స్థాయిలో విస్తరించే పనులకు కేసీఆర్ శంకుస్థాపన చేశారు. అదే విధంగా దేశంలో అతి పెద్ద కన్వెక్షన్ సెంటర్‌కు శిలాఫలకం ప్రారంభించారు. దేశంలోనే మెట్టమొదటి స్మార్ట్ గ్రీన్ ఫీల్డ్ సిటీని కూడా ఆయన ప్రారంభించారు. ఏడాదికి కోటి ఇరవై లక్షల ప్రయాణికుల సామర్థ్యంతో విమానాశ్రయం ప్రారంభమైనా.. భవిష్యత్తులో ఏడాదికి నాలుగు కోట్ల మందిని తట్టుకునేలా విస్తరణ చేపడతామని జీఎంఆర్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ వేడుకల్లో జీఎంఆర్ చైర్మన్ గ్రంధి మలికార్జునరావు, మంత్రులు కేటీఆర్, మహేందర్ రెడ్డి, ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, సినీ నటుడు రామ్‌చరణ్ పాల్గొన్నారు.

చక్రబంధంలో పవన్ కల్యాణ్?

- అధికార టీడీపీ వ్యూహరచన? • వ్యక్తిగతంపై దాడితో పవన్‌ను ఇరకాటంలోకి నెట్టే యోచన • ఐటీ తదితర అస్త్రాలను సిద్ధంచేయనున్నారా? • తెరపైకి పవన్ మూడు పెళ్లిళ్ల వ్యవహారం • సొంత పిల్లలను రోడ్డుపై వదిలేశారన్న ఆరోపణలకు పదును • పవన్‌పై ముప్పేట దాడికి అధికార టీడీపీ యోచన • త్వరలో తెరపైకి అస్త్రాలు • ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చిన టీడీపీ





అవినీతి ఆరోపణలతో తమపై విమర్శల దాడికి దిగిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను అదే రీతిలో ఎదుర్కోవాలని అధికార టీడీపీ యోచిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో పవన్ కళ్యాణ్‌ను విమర్శలకు గురిచేసే విషయంలో చక్రబంధంలో బంధించాలని టీడీపీ సమాలోచనలు చేస్తోంది. అవకాశమున్న ప్రతి చోట పవన్ టార్గెట్‌గా కొనసాగాలని ఇప్పటికే ఆ పార్టీ ఓ నిర్ణయం తీసుకొంది.

(ఏపీ-పొలిటికల్ బ్యూరో) : మరీ ముఖ్యంగా పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితం అంశాలను తెరపైకి తీసుకు రావాలని యోచిస్తోంది. తద్వారా పవన్ కళ్యాణ్ దూకుడుకు కళ్లెం వేయాలని భావిస్తోంది. లేనిపక్షంలో ఆయన రెచ్చిపోయి మరీ తమ ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు చేస్తుంటే దాని ప్రభావం ప్రజల్లో తీవ్రంగానే ఉంటుందని టీడీపీ భావిస్తోంది. గత 2014 సాధారణ ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ కూటమికి జై కొట్టిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇటీవల జరిగిన తన పార్టీ నాలుగవ ఆవిర్భావ సభలో టీడీపీ సర్కార్‌పైనా, సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లక్ష్యంగా తీవ్రమైన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అదే విధంగా ఏపీ మంత్రులను టార్గెట్ చేసుకోవడమే కాకుండా టీడీపీ ఎంపీ, ఎమ్మెల్యేలను ఆయన టార్గెట్ చేసుకొని పలు అంశాలను పవన్ కళ్యాణ్ ప్రస్తావించారు. వారిపై

మిగతా 6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

అంతా ఇంతే!



రోజు రోజుకూ మన మీద అందరికీ విశ్వాసం తగ్గిపోతోంది సార్

సంక్షేమ పథకాల అమలులో టీఆర్ఎస్ విఫలం : టిపిసిసి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: గత ఎన్నికలలో టీఆర్ఎస్ అనేక సంక్షేమ కార్యక్రమాల అమలుకు అనేక హామీలను ఇచ్చి పూర్తిగా విఫలమయిందని టిపిసిసి అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రజలను మభ్యపెట్టి మోసం చేసి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తరువాత వార్ని పట్టించుకోకుండా పక్కనపెట్టిందని విమర్శించారు. పెన్షన్లు, ఇండ్లు, సంక్షేమ పథకాల అమలు విషయమై అధ్యయనం చేసేందుకు సీఎల్పీ ఉపనేత జీవన్ రెడ్డి నేతృత్వంలో 42 మంది సభ్యులతో అధ్యయన కమిటీ ఏర్పాటు చేశారు. శుక్రవారం గాంధీభవన్‌లో జీవన్ రెడ్డి అధ్యక్షతన ఆ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రజలకు సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందాయన్నారు. రానున్న రోజుల్లోను కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమానికి పెద్ద పీట వేయనుందని చెప్పారు. ఈ సమావేశంలో జీవన్ రెడ్డితోపాటు టిపిసిసి ప్రధాన కార్యదర్శులు హర్కర వేణుగోపాల్, నిరంజన్, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, మాజీ విప్ ఈరవర్తి అనిల్, డిసిసి అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, నాయకులు ఫక్రుద్దీన్, రవిందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు. పవిత్ర అజ్మీర్ షరీఫ్ ధర్గాకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నుంచి చాదర్‌ను పంపించారు. శుక్రవారం గాంధీభవన్‌లో మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, మైనారిటీ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

దేశంలో అత్యధిక గురుకులాలు తెలంగాణలోనే

● 71 ఏళ్లలో 296 గురుకులాలు ● మూడేళ్లలో 577 గురుకులాలు ● సొసైటీల కింద ఉన్న గురుకులాలను విద్యాశాఖ పరిధిలోకి తెచ్చే విధంగా పరిశీలన ● గురుకులాలన్నింటిలో ఒకే మెను అమలు చేస్తున్నాం ● దేశంలో తొలిసారిగా బాలికలకు సానిటరీ న్యాప్కిన్స్ ఇస్తున్నాం ● గురుకులాల్లో ఒక్కో విద్యార్థిపై లక్ష రూపాయలకు పైగా ఖర్చు చేస్తున్నాం ● శాసనమండలిలో ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మూడేళ్లలోనే 577 గురుకులాలు ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి కేసీఆర్ చరిత్ర సృష్టించారని ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ మేనిఫెస్టోలోనే కేజీ టు పీజీ వరకు ఉచిత విద్య అమలు చేస్తామని చెప్పామని, ఇందులో భాగంగానే అత్యధిక సంఖ్యలో గురుకులాలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యనందిస్తున్నామని చెప్పారు. దేశానికి స్వాతంత్య్రం వచ్చిన 71 ఏళ్లలో రాష్ట్రంలో 296 గురుకులాలు ఏర్పాటు చేస్తే తెలంగాణ రాష్ట్రంలో కేవలం మూడేళ్లలోనే 577 గురుకులాలు ఏర్పాటు చేశామని చెప్పారు. తెలంగాణ శాసన మండలిలో గురుకులాలపై జరిగిన స్వల్పకాలిక చర్చలో భాగంగా పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి సమాధానం ఇచ్చారు. రాజ్యాంగంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పొందుపర్చిన ఆర్టికల్ 3వల్లే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని, ఆయన స్ఫూర్తిని భావితరాలకు అందించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని, గ్రంథాలయాన్ని, స్మృతివనాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారన్నారు. ఆ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం పెట్టినప్పుడు ఇంకా అంబేద్కర్ స్ఫూర్తిని భావితరాలకు అందించేందుకు ఏం చేయాలని అడిగినప్పుడు తాము ఎస్సీ, ఎస్టీ, బలహీన, మైనారిటీ వర్గాలకు ఇంకా నాణ్యమైన విద్య అందుబాటులో లేదని చెప్పామని తెలిపారు. వారికి నాణ్యమైన విద్య అందించేందుకు అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా 125 గురుకులాలు ఏర్పాటు చేయాలని సీఎం కేసీఆర్ ను కోరినట్లు చెప్పారు. అయితే మనసున్న మారాజు కేసీఆర్‌ను తాము 125 గురుకులాలు అడిగితే ఈ మూడేళ్లలో 577 గురుకులాలు ఏర్పాటు చేశారన్నారు. కొంతమంది రాజకీయ నాయకులు తెలంగాణ వస్తే ఏం వచ్చిందని ఇంకా ప్రశ్నిస్తున్నారని, అయితే తెలంగాణ రావడం వల్లే ఎస్సీ, ఎస్టీ, బలహీన, మైనారిటీ వర్గాల పిల్లలకు ఈ 577 గురుకులాలు వచ్చాయని గుర్తించాలన్నారు. ఎస్సీలకు 134, ఎస్టీలకు 75, బీసీలకు 143, మైనారిటీలకు 192 గురుకులాలు ఈ మూడేళ్లలో ఏర్పాటు కాగా...33 గురుకులాలను జూనియర్ కాలేజీలుగా అప్ గ్రేడ్ చేశామన్నారు. వీటిల్లో 2,60,137 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని చెప్పారు. ఈ గురుకులాలకు ఈసారి బడ్జెట్ లో ఎస్సీలకు రూ.1221 కోట్లు, ఎస్టీలకు రూ. 401 కోట్లు, బీసీలకు రూ.296 కోట్లు, మైనారిటీలకు రూ.735 కోట్లు, విద్యాశాఖ గురుకులాలకు రూ.170 కోట్లు కలిపి మొత్తంగా రూ.2823 కోట్లు కేటాయించారని చెప్పారు. ఎస్సీ గురుకులాల్లో 2809, ఎస్టీ గురుకులాల్లో 1027, బీసీ గురుకులాల్లో 2003, మైనారిటీ గురుకులాల్లో 327, విద్యాశాఖ గురుకులాల్లో 2268 పోస్టులను మంజూరు చేశామన్నారు. ఈ పోస్టుల భర్తీకి సంబంధించిన పరీక్షలు, ఎంపిక పూర్తయిందని, రానున్న విద్యా సంవత్సరం 2018-19లో 8434 మంది అధ్యాపకులు గురుకులాల్లో చేరనున్నారని చెప్పారు. కొత్తగా ఏర్పాటు చేసిన గురుకులాల్లో ఇప్పటికే 240 గురుకులాలకు నూతన భవనాల కోసం స్థలాన్ని కేటాయించామని, ఒక్కో గురుకుల భవనానికి కోటిన్నర రూపాయలు ఖర్చుతో భవన నిర్మాణం చేయనున్నామని చెప్పారు. సంవత్సరంలోపు ఈ భవనాల నిర్మాణాలన్ని పూర్తి చేస్తామన్నారు. నాలుగు క్రికెట్ అకాడమీలను కూడా ఏర్పాటు చేస్తున్నామని కడియం వెల్లడించారు.

డిస్కంల భారాన్ని ప్రభుత్వమే భరిస్తుంది



హైదరాబాద్, మేజర్‌న్యూస్: డిస్కంల భారాన్ని ప్రభుత్వమే భరించనున్నట్లు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి తెలిపారు. శాసనమండలిలో విద్యుత్ ఛార్జీల పెంపు, విద్యుత్ శాఖపై భారం, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, వ్యయం తదితరాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. ఉదయ్‌స్కీమ్ లో చేరడం వల్ల రూ. 8923 కోట్లను ప్రభుత్వం చెల్లించిందన్నారు. 1610 కోట్ల డిస్కంల మీద ఇప్పటికీ భారం ఉందని అయినా మన డిస్కంలో ఇప్పటికీ ఆరోగ్యకరంగానే ఉన్నాయన్నారు. విద్యుత్ రంగంలో ప్రభుత్వం ప్రజలకు అందించే రూ. 4,777 కోట్ల సబ్సిడీలను ప్రభుత్వమే భరిస్తుందన్నారు. 2015-16లో విద్యుత్ ఛార్జీలను కేవలం 5% రివిజన్ చేయడం జరిగిందని చెప్పారు. ఎక్కడ కూడ గృహావసరాలకు వాడుతున్న విద్యుత్ చార్జీల రివిజన్ జరుగలేదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు విద్యుత్ సబ్సిడీలను అందించలేమని మంత్రి వెల్లడించారు. సబ్సిడీలు ఇచ్చుకుంటూ పోతే కట్టే వారెవరూ ఉండరని, కట్టేవారు ఉన్నప్పుడే రాయితీలు, సబ్సిడీలకు అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో సౌర విద్యుత్ ఏర్పాటు రాష్ట్ర ప్రభుత్వ పరిదిలో లేదని తెలిపిన మంత్రి ప్రతిపాదనలు అందజేస్తే అధికారులతో సంప్రదించి పరిశీలన చేస్తామని పేర్కొన్నారు.

నెలఖారులోగా కాంగ్రెస్‌లోకి 'నాగం'



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ సీనియర్‌నేత రావుల చంద్రశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరితే, రానున్నా ఎన్నికల్లో ఆయనకు మక్తల్ సీటు ఇస్తామని మాజీమంత్రి, వనపర్తి ఎమ్మెల్యే చిన్నారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెలాఖరులో నాగం జానార్ధన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరతారన్నారు. నాగంతోపాటు దయాకర్‌రెడ్డి పార్టీలో చేరే విషయం జైపాల్‌డ్డి చూస్తున్నారని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి తన కొడుకుకు టికెట్ ఇవ్వాలని కోరుతున్నారని, అయితే నాగం పోటీచేయటం ఇదే ఆఖరిసారని చెబుతున్నారన్నారు. ఈ సారి ఎన్నికల్లో నాగంకు మద్దతు ఇచ్చి, వచ్చేసారి దామోదర్‌రెడ్డి కొడుకు టికెట్ ఇస్తామని చిన్నారెడ్డి పేర్కొన్నారు.

గుడంబా తయారీని పూర్తిగా రూపుమాపాం



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో గుడుంబా తయారీని పూర్తి స్థాయిలో రూపుమాపామని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి పద్మారావు తెలిపారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా గుడుంబా అంశంపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇస్తూ గ్రామాల్లో తాటి, ఈత చెట్ల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. గుడుంబా విక్రేతలకు పునరావాసం, ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పిస్తున్నామని చెప్పారు. ప్రత్యామ్నాయ జీవనోపాధి కింద రూ. 2 లక్షల వరకు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సబ్సిడీ రుణాల మంజూరు ద్వారా వారు ఇతర వృత్తుల్లో స్థిరపడే వెసులుబాటు లభిస్తుందన్నారు. ఈ పథకంలో వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇప్పటికే కొన్ని వేల మందికి పునరావాసం కల్పించినట్లు మంత్రి చెప్పారు. నల్లబెల్లం తయారీ, అమ్మకాలపై నిఘా పెడుతున్నామని తెలిపారు. హరితహారం కింద ఈత, తాటి, కర్జూర మొక్కలను నాటుతున్నామని చెప్పారు. ఇప్పటి వరకు కోటి 70 లక్షల మొక్కలు నాటామన్నారు.

కాంగ్రెస్ నేతృత్వంలో రాష్ట్రంలో మహా కూటమి?

● ఇప్పటికే ఆదిశగా అడుగులు ● దేశం, కోదండరామ్, సిపిఐలు కూటమిలో చేరే అవకాశం ● దేశం ప్రతిపాదనలను కాంగ్రెస్ ప్లీనరీలో ప్రస్తావించిన తెలంగాణ నేతలు ● తెలంగాణ తమ్ముళ్లకు బాబు గ్రీన్ సిగ్నల్ ● మంద కృష్ణ మాదిగ మద్దతు ఇచ్చే అవకాశం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో రాజకీయపార్టీలు ఎన్నికల వైపు ముమ్మరంగా అడుగులు వేస్తున్నాయి. మహకూటమిగా ఏర్పడి ఎన్నికలను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ సిద్దపడుతుంది. మహకూటమిలో కాంగ్రెస్‌తో పాటు తెలుగుదేశం, కోదండరామ్ పార్టీ, సిపిఐలు భాగస్వాములు కాబోతున్నాయి. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు , మిత్రులు ఉండరనే దానికి నిదర్శనగా ఉప్పు నిప్పులా ఉండే తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలు కలిసి పోటిచేయబోతున్నాయి. కాంగ్రెస్ వ్యతిరేకతతో పుట్టిన టిడిపి కాంగ్రెస్‌తో చేతులు కలుపేందుకు సిద్దపడుతుందనే వార్తపై ఆశక్తికర చర్చలు జరుగుతున్నాయి. ఇది నిజమేనా? అంటు ఇరు పార్టీలకు చెందిన అభిమానులు ఆరా తీస్తున్నారు. మూడు రోజుల క్రితం ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ ప్లీనరీ సమావేశాల్లో తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఈ విషయాన్ని ప్రస్తావించారు. తెలుగుదేశం నుంచి తమకు ఆఫర్ వచ్చిందని వారు 30 అసెంబ్లీ, 2 పార్లమెంట్‌సీట్లను అడుగుతున్నట్లు ప్లీనరీ వేధికగా వెల్లడించారు. పార్లమెంట్ సీట్లలో మాల్కాజ్‌గిరి, నిజామాబాద్ అడుగుతున్నట్లు కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలో ఎన్నికల పొత్తులకోసం కాంగ్రెస్ పార్టీ మిత్రుల కోసం అన్వేషణలో పడింది. దేశంలో వేడేక్కుతున్నరాజకీయ పరిణామాలు, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులతో కేసీఆర్ పాలనపై విసిగి వేసారి ఉన్న తెలుగుతమ్ముళ్లు కాంగ్రెస్ దోస్తికి సై అంటున్నట్లు తెలుస్తుంది. తమ పార్టీకి చెందిన 12 మంది శాసనసభ్యులను టిఆర్‌యస్‌లో చేర్చుకోవటంపై కూడా తెలుగుదేశం గుర్రుగా ఉంది. అయితే మోత్కుపల్లి నర్సింహులు లాంటివారు దీన్నివ్యతిరేకిస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌తో కలిసి వెళ్లాలనే విషయం ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి , తెలుగుదేశం దోస్తీ కటిఫ్ కాక ముందే తీసుకున్న నిర్ణయంగా ఇక్కడ దేశం వర్గాలు చెబుతున్నారు. కొంత మంది తెలుగుదేశం నాయకులు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించినప్పటికి మెజార్టీ సభ్యులు సమర్ధించినట్లు తెలుస్తుంది. తెలుగుదేశంకు రాష్ట్రంలో ఇప్పటికి కొన్న చోట్ల మంచి ఓటు బ్యాంకు ఉంది. 15శాతం ఓట్లు తమకు ఉన్నాయని తెలుగుతమ్ముళ్ళు చెబుతున్నా కనీసం 10శాతం ఉండే అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతి నియోజకవర్గంలో ఇప్పటికి తెలుగుదేశం ను అభిమానించే కార్యకర్తలు ఉన్నారు. వారు గెలుపోటములను నిర్ణయించే స్థితిలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన ప్రొపెసర్ కోదండరామ్ కూడా కాంగ్రెస్ కూటమిలో చేరతారని ప్రచారం జరుగుతుంది. సిపిఐ రాష్ట్రంలో కేసీఆర్ నియంత పాలన పోవాలంటే కాంగ్రెస్‌తో జతకట్టాల్సిందేననే అభిప్రాయంతో ఉంది. సిపిఐ ఖమ్మం పార్లమెంట్‌తో పాటు 15 అసెంబ్లీ సీట్లను అడిగే అవకాశం ఉంది. ఖమ్మం పార్లమెంట్‌ను తమ పార్టీ అడుగుతుందని, అంతే కాకుండా ఖమ్మంజిల్లాలో 3 అసెంబ్లీ సీట్లను కోరుతుందని సీనియర్ సిపిఐ నేత పువ్వాడ నాగేశ్వరరావు పార్టీ సమావేశంలో వెల్లడించారు. గత ఎన్నికల్లో కూడా సిపిఐ ఖమ్మం పార్లమెంట్ సీటును తీసుకుని డాక్టర్ కె.నారాయణను అభ్యర్ధిగా బరిలో దించింది. ఖమ్మం జిల్లాలో వైరా, భ ద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెం, పినపాక నియోజకవర్గాలను సిపిఐ అడిగే ఆవకాశం ఉంది. అయితే కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే పినపాక అసెంబ్లీకి మాజీ ఎమ్మెల్యే రేగా కాంతా రావును తమ అభ్యర్థిగా ప్రకటించింది. తెలుగుదేశం పొత్తులో భాగంగా ఖమ్మం పార్లమెంట్ కోరే ఆవకాశం ఉంది.తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లాలోనే తెలుగుదేశం బలంగా ఉంది. గత ఎన్నికల్లో సత్తుపల్లి నియోజకవర్గంలో గెలవటంతో పాటు ఖమ్మం పార్లమెంట్‌ను కేవలం 12 ఓట్ల తేడాతో కోల్పోయింది. దీంతో మిగతా అన్ని నియోజకవర్గాల కన్నా ఖమ్మంను ఆశించే ఆవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. అయితే మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం కూడా తెలుగుదేశంకు బలమైంది. అక్కడ ఆంధ్రప్రాంతం నుంచి వచ్చిన సెటిలర్లు ఎక్కువగా నివాసముంటున్నారు. ఎస్సీ రిజర్వేషన్ల కోసం గత 24 సంవత్సరాలుగా అలుపురెగని పోరాటం చేస్తున్న మందకృష్ణమాదిగ పార్లమెంట్‌లో బిల్లు పెట్టెందుకు కాంగ్రెస్ అంగీకరిస్తే ఎన్నికల్లో దానితో కలిసి పనిచేసేందుకు సిద్దపడుతున్నాడు. ఇటీవల ఢిల్లీలో జరిగిన ఎఐసిసి ప్లీనరీ సమావేశం జరుగుతున్న ప్రాంతంలో ఆయన కనిపించిన ఫోటోలు వచ్చాయి. షో ఈ సారి కాంగ్రెస్ మాస్టర్ ప్లాన్‌తోనే ఎన్నికల బరిలోకి దిగుతుందనేది జరుగుతున్న పరిణామాలను గమనిస్తే అర్దం అవుతుంది. అధికారంలో ఉన్న టిఆర్‌యస్ ను సమిష్టింగా ఎదుర్కొనేందుకు అందరూ కలుస్తున్నారన్న మాట. ఇక బిజెపి ఇప్పటికే మాస్టార్‌ప్లాన్‌లో ఉంది. ఈ శాన్య రాష్ట్రాల విజయాలతో అక్కడ ఫార్మలాను ఇక్కడ ఇంప్లిమెంట్ చేయాలనే యోచనలో ఉన్నారు. టిఆర్‌యస్ తో ఎంఐఎం దోస్తిచేస్తుంది. దేశంలో మారుతున్న రాజకీయ పరిణామాల నేపధ్యంలో కేసీఆర్ ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటు దిశగా పావులు కదుపు తున్నారు. ఇది ఎంతవరకు సక్సెస్ అవుతుంది. ఎవరేవరు కలిసి వస్తారు. ఉన్న ఆవకాశాలు ఏమిటి అనేదానిపై ఇది ఆదారపడి ఉంటుంది. రాష్ట్రంలో ఏర్పడబోయో మహకూటమి మాత్రం టిఆర్‌యస్‌కు గట్టి పోటిఇస్తుందని రాజకీయ పండితులు అభిప్రాయపడుతున్నారు.


దేవాదాయ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు : మంత్రి ఐకె రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: దేవాదాయ భూములు అన్యాక్రాంతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు గృహ నిర్మాణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి తెలిపారు. దేవాదాయ భూములు ఆక్రమించిన వారిపై కేసులు నమోదు చేస్తామని, అన్యాక్రాంతమైన భూములను స్వాదీనం చేసుకుంటామని వెల్లడించారు. ధూప దీప నైవేద్య పథకంపై అసెంబ్లీలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. 74155 ఎకరాల దేవాదాయ భూములు ఉన్నట్లు భూ సర్వేలో గుర్తించిన్టు మంత్రి చెప్పారు. ఇందులో 50 శాతం భూములకు పట్టా పాస్ బుక్ లు ఉన్నాయని, మిగితా వాటికి పట్టా పాస్ బుక్ లు జారీ చేసేందుకు ఆయా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. కాగా గత ప్రభుత్వాలు ధూప దీప నైవేద్య పథకం ద్వారా 1805 దేవాలయాలకు రూ.2500 మాత్రమే ఇచ్చేవని తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ దాన్ని రూ.6000వేలకు పెంచారని వెల్లడించారు. కొత్తగా మరో 3000 ఆలయాలకు దూప దీప నైవేద్య పథకాన్ని విస్తరింపజేయనున్నట్లు మంత్రి తెలిపారు.

శరవేగంగా కొనసాగుతున్న ఉదయసముద్రం పనులు

● 2007లో ఉదయసముద్రం పనులు ప్రారంభం
● 2014 వరకు ముందుకు సాగని ప్రాజెక్టు పనులు
● టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పనులు వేగవంతం
● కోయిల్ సాగర్ ప్రాజెక్టు ఆధునికీరణకు అన్ని చర్యలు
● రాష్ట్ర భారీ నీటి పారుదలశాఖ మంత్రి హరీష్‌రావు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లాలోని ఉదయ సముద్రం ప్రాజెక్టు పనులు శర వేగంగా కొనసాగుతున్నాయని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. శాసనసభలో ఉదయం సముద్రం ప్రాజెక్టు పనులపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2007లో ఈ ప్రాజెక్టును ప్రారంభించారని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో కమిషన్ల కోసం పంపులు, పైపులు తెచ్చి పెట్టారన్నారు. కానీ పనులు జరగలేదని విమర్శించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా 2014 వరకు ఉదయసముద్రం ప్రాజెక్టు పనులు ముందుకు సాగలేదన్నారు. పంప్ హౌజ్, టన్నెల్ నిర్మాణ పనులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. బిల్లులు మాత్రం తీసుకున్నారని ఆరోపించారు. కరువు పీడిత ప్రాంతాలకు వెళ్లే ప్రాజెక్టని, తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు పనులను వేగవంతం చేసిందన్నారు. ఇప్పటి వరకు రూ. 125 కోట్ల పని పూర్తి అయిందన్నారు. నకిరేకల్, మునుగోడు, తుంగతుర్తి నియోజకవర్గాలకు ఈ ప్రాజెక్టు ద్వారా సాగు, తాగు నీరు అందిస్తామని తెలిపారు. . పంప్‌హౌజ్, లైనింగ్ పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ఈ ప్రాజెక్టు కింద వాన కాలం పంటకు నీరు అందిస్తామన్నారు. 40 చెరువులను నింపుతామని హరీష్‌రావు వెల్లడించారు. అలాగే మహబూబ్‌నగర్ జిల్లాలోని కోయిల్‌సాగర్ కుడి, ఎడమ కాల్వలను ఆధునీకరిస్తున్నామని మంత్రి హరీష్‌రావు తెలిపారు. శాసనసభలో కోయిల్‌సాగర్ కాల్వల ఆధునీకరణపై దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ ఎడమ కాల్వ అభివృద్ధికి రూ. 33 కోట్లు మంజూరు చేశామన్నారు. కుడి కాల్వ అభివృద్ధికి కూడా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇది ప్రభుత్వ పరిశీలనలో ఉందన్న ఆయన, త్వరలోనే నిధులు మంజూరు చేసి పనులు చేపడుతామన్నారు. మొత్తంగా కోయిల్‌సాగర్ కింద 58 వేల ఎకరాలకు నీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. వరద నీటి కాలువ ద్వారా 11 చెరువులను నింపే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని వెల్లడించారు. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు కింద కుడి, ఎడమ కాలువలను రీఇంజినీరింగ్ చేసి 630 క్యూసెక్కులు ప్రవహించే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి హరీష్‌రావు తెలిపారు.

మహారాష్ట్ర, కర్నాటకల్లో రైతు ఆత్మహత్యలధికం : మంత్రి హరీష్

బీజేపీ పాలనలో ఉన్న మహారాష్ట్ర, కాంగ్రెస్ పాలనలో ఉన్న కర్నాటకలో రైతు ఆత్మహత్యలు పెరిగాయని మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆర్థికపద్దులపై చర్చ సందర్భంగా శాసనసభలో మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు తగ్గినట్లు స్వయంగా కేంద్రమంత్రి పార్లమెంట్‌లో ప్రకటించారన్నారు. మనది రైతు ప్రభుత్వం కాబట్టే రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు గతేడాది కంటే 53 శాతం తగ్గినయన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం కోసం పటిష్టమైన విధానం అమలు చేస్తున్నామన్నారు. కొత్తగా పలువురు ఇంజినీర్లను నియమించినట్లు హరీశ్‌రావు తెలిపారు. పంట పెట్టుబడి ఇస్తామనడం వల్ల రైతుల్లో ఆత్మవిశ్వాసం పెరిగిందన్నారు. ఎన్నికల్లో ఓడిపోయిన కాంగ్రెస్ నాయకులు కోర్టులో కేసులు వేసి ప్రాజెక్టులను అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. చనిపోయిన వారి పేర్ల మీద కోర్టులో కేసులు వేసి న్యాయస్థానాలను పక్కదోవ పట్టించిన చరిత్ర కాంగ్రెస్‌దని విమర్శించారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను చూసి ఓర్వలేకే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.

అవిశ్వాసంపై ఏడోసారి నోటీసులు



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏడోసారి అవిశ్వాస తీర్మానంపై నోటీసులు ఇచ్చింది. సభా సమావేశాలు వాయిదా అనంతరం వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి శుక్రవారం లోక్‌సభ సెక్రటరీ జనరల్ స్నేహలతా శ్రీవాస్తవకు ఏడోసారి నోటీసులు అందచేశారు. ఈ సందర్భంగా పార్టీ ఎంపీలు మాట్లాడుతూ అవిశ్వాసంపై ఈ నెల 27న చర్చకు నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. హోదాపై చర్చ జరిగే వరకూ తమ పోరు కొనసాగుతుందని స్పష్టం చేశారు.

ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీలన్నీ నెరవేర్చా

● గతంలో ఎన్నడూరానన్ని నిధులను తీసుకువస్తున్నాం ● నగరంలోని అన్ని పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేస్తాం ● ఎంపీ కవిత



నిజామాబాద్, మేజర్‌న్యూస్ : ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీలను నెరవేర్చాను. జిల్లా అభివృద్ధిలో ముందుండేందుకు ప్రయత్నాలు చేస్తున్నాను. గతంలో ఎన్నడూరానన్ని నిధులను తీసుకువస్తున్నాం. అభివృద్ధి పనులను చేస్తున్నాం. నగరంలోని అన్ని పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేస్తాం. పసుపు రైతులను ఆదుకుంటామని నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత అన్నారు. నిజామాబాద్‌లో ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నిజామాబాద్, పెద్దపల్లి రైల్వేలైన్‌ను పూర్తి చేస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్న ఆమె, రైల్వే పనులను పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లాలోని ప్రజలందరికి తాగు, సాగునీరు అందిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇవడం జరిగిందని, హామీ అమలుకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. కాళేశ్వర పథకం ద్వారా మొట్టమొదట ప్రయోజనం పొందేది నిజామాబాద్ జిల్లాయేనని ఆమె పేర్కొన్నారు. ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకం ద్వారా జిల్లాకు 360 రోజులు నీళ్లు అందుతాయన్నారు. నిజాంసాగర్ ఆయకట్టుకు ఢోకా ఉండదని చెప్పారు. రైతులకు ఇచ్చిన మాటకు అనుగుణంగా సాగునీటిని అందిస్తున్నామన్నారు. జిల్లాలోని ప్రజలందరికి తాగునీటికి ఇబ్బంది లే కుండా చూస్తామమి హామీ ఇచ్చానన్నారు. మిషన్ భగీరథ పనులన్ని దాదాపు పూర్తి కావచ్చాయన్నారు. త్వరలోనే అన్ని గ్రామాలకు ఈ పథకం ద్వారా తాగునీరు అందించడం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో నిజాం షుగర్స్ ఫ్యాక్టరీపై హామీలు ఇచ్చినట్లు పేర్కొన్న కవిత, రైతులకు, కార్మికులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. చెరుకు పండించే రైతులు ప్ర త్యామ్నయ పంటలు వేసుకునే విధంగా ప్రోత్సహించామన్నారు. వారు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. శనగ రైతులను ఆదుకున్నామన్నారు. జిల్లాలోని ఎర్రజొన్నలను గతంలో ఏ ప్రభుత్వం కొనని విధంగా ఈ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఎర్రజొన్నల కోస మే రూ.150 కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఎన్నికల్లో పసుపు బోర్డును ఏర్పాటు చేస్తామని హామీ ఇవడం జరిగిందన్న కవిత, ఇ తర రాష్ట్రాల ఎంపీలను కలుపుకుని కేంద్ర ప్ర భుత్వంపై ఒత్తిడి తీసుకువస్తున్నామన్నారు. పసుపు రైతులను ఆదుకునే విధంగా ప్రభు త్వం అన్ని చర్యలు చేపట్టిందన్నారు. మన రాష్ట్రంతో పాటు తమిళనాడు, ఏపీ, మహారాష్ట్ర, ఉత్తరాది రాష్ట్రాల ఎంపీలను కలుపుకుని ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పాటు కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి కలిసి పలుమార్లు విన్నవించామన్నారు. కేంద్రం ఎలాంటి నిర్ణయం ఇం కా తీసుకోకున్న తమ ప్రయత్నం చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పసుపు పార్కు కోసం 30 కోట్లను విడుదల చేసిందన్నారు. కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి తమ శాఖ తరుపున 20 కోట్లు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. నందిపేటలోని ఫుడ్‌పార్క్‌లో పతంజలి గ్రూప్‌కి భూములు కేటాయించనున్నామన్నారు. పతంజలి సంస్థ ఇక్కడ తమ కార్యాలయాన్ని ఏర్పా టు చేస్తే పసుపు రైతులకు మేలు జరుగుతుందన్నారు.

భూరికార్డుల ప్రక్షాళన విజయవంతం

ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో భూరికార్డుల ప్రక్షాళన విజయవంతమైందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి మహముద్ అలీ తెలిపారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా అసైన్డ్ భూములపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. ఏప్రిల్ 20 నుంచి పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తామని తెలిపారు. భద్రతా ప్రమాణాలతో పాసుబుక్‌లను తయారు చేస్తున్నామని చెప్పారు. భూరికార్డుల సమగ్ర సర్వేను సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని పేర్కొన్నారు. జగిత్యాలలో వంద శాతం సర్వే పూర్తయిందని వెల్లడించారు. అన్ని జిల్లాల్లో భూరికార్డుల ప్రక్షాళన దాదాపుగా పూర్తయిందన్నారు. కొన్ని చోట్ల సమస్యలున్నప్పటికీ, త్వరలోనే ఆయా ప్రాంతాల్లో కూడా భూ సర్వే పూర్తి చేస్తామని ప్రకటించారు. అసైన్డ్ భూములను పేదలు పేదలకే అమ్మితే పట్టాలిస్తామని స్పష్టం చేశారు.



బంగారు తెలంగాణాగా తీర్చిదిద్దేందుకు సీఎం కేసీఆర్ కృషి

- టీఆర్ఎస్ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి పెరిగింది
- శాసనసభలో మంత్రి జూపల్లి కృష్ణారావు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: గడిచిన నాలుగేళ్లుగా రాష్ట్రంలోని గ్రామాల్లో పరిస్థితి బాగా మెరుగుపరిచామని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. గ్రామాలు పచ్చగా ఉండాలి.. గ్రామీణ ప్రజలు సంతోషంగా ఉండాలనే ఉద్దేశంతో గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. శాసనసభలో ఆర్థిక పద్దులపై చర్చ సందర్భంగా మంత్రి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రతి అంశంలో మార్పు వచ్చింది. సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని చెప్పారు. ఆసరా పథకం కింద 39 లక్షల మందికి పింఛన్ల రూపంలో రూ. 5,300 కోట్ల ఇస్తున్నారు. గడిచిన మూడు సంవత్సరాల కాలంలో రూ. 1460 కోట్లతో గ్రామాల్లో హరితహారం చేపట్టామని తెలిపారు. మిషన్ భగీరథలో భాగంగా 22 వేల గ్రామాలకు తాగు నీరు అందించబోతున్నామని చెప్పారు. 4,500ల గ్రామాల్లో వైకుంఠధామాలు నిర్మించామని పేర్కొన్నారు. గ్రామపంచాయతీల నిధులతోనే సీసీ రోడ్లు వేస్తున్నామన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలనే ఉద్దేశంతో 7 వేల డంప్‌యార్డ్స్ మంజూరు చేయడం జరిగిందన్నారు. పట్టణాల్లో మాదిరిగానే గ్రామాల్లో చెత్తను తరలించేందుకు 22 వేలకు పైగా ట్రైసైకిళ్లను పంపిణీ చేశామన్నారు. ప్రతీ గ్రామం కూడా ఓడీఎఫ్‌గా ఉండాలనే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ప్రతీ గ్రామంలో ఎల్ఈడీ దీపాలు ఏర్పాటు మంత్రి తెలిపారు. వచ్చే కొన్ని నెలల్లో వంద శాతం అన్ని గ్రామాల్లో ఎల్ఈడీ దీపాలు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ప్రతీ ఇంటి ఆవరణలో మురికి నీరు చేరకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. పంచాయతీరాజ్ చట్టాన్ని సమూలంగా మార్చబోతున్నామని, తండాలను గ్రామపంచాయతీలుగా మార్చబోతున్నామని మంత్రిజూపల్లి కృష్ణారావు తెలిపారు.

బాబుపై అస్త్రశస్త్రాలతో బీజేపీ?

- అస్త్రాలను పోగేస్తున్న కమలం
- ఐటీ, ఈడీ, సీబీఐ, పోలవరం, రాష్ట్రానికి ఇచ్చిన నిధులు
- వీటిని జనంలోకి బలంగా తీసుకెళదాం
- ఏపీలో నష్టనివారణకు ఇదే మార్గం?
- ఇరకాటంలోకి నెట్టిన బాబును మనం అదే మార్గంలో ఎదుర్కొందాం?
- ఏపీ బీజేపీ నేతలకు ఇప్పటికే అందిన కమలం అధినాయకత్వం సంకేతాలు
- సందర్భం వచ్చినప్పడల్లా ఏపీకి జాతీయ నేతల రాక-టార్గెట్ బాబు



(ఏపీ-పొలిటికల్‌బ్యూరో) : ఏపీకి ప్రత్యేక హోదా...విభజన బిల్లులోని హామీల అమలు పేరుతో కేంద్రంపై దండెత్తిన చంద్రబాబుకు కమలం నాయకత్వం ప్రతిదాడితో ఎదుర్కోవాలని యోచిస్తోంది. ఇప్పటికే సీఎం చంద్రబాబును టార్గెట్ చేసిన బీజేపీ అగ్రనాయకత్వం రాజకీయంగా ఎదుర్కోవడమే కాకుండా చంద్రబాబును ఇరకాటంలోకి నెట్టేందుకు వీలున్న ప్రతి మార్గాన్ని అనువుగా మల్చుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇందుకు అనువుగా ఉన్న అస్త్రాలను బీజేపీ అగ్రనాయకత్వం ఇప్పటికే పోగేసినట్లు తెలుస్తోంది. వాటిలోని అస్త్రాలను ఒక్కొక్కటిగా సంధించి చంద్రబాబుపై ముప్పేట దాడిని ప్రారంభించాలని, ఎన్నికల నాటికి ఆయన్ని మరింత బలహీనం చేయాలని కమలం పార్టీ యోచిస్తోంది. రాష్ట్ర సర్కార్ అవినీతిపై ఇప్పటికే ఏపీలోని వైసీపీ, జనసేన, సీపీఐ, సీపీఎంలతోపాటు కాంగ్రెస్ సైతం విమర్శల వర్షం కురిపిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాను చేసే అవినీతి ఆరోపణలకు మరింత బలం వస్తుందని, అందుకు అనువైన అంశాలు పోలవరం, ఓటుకు నోటు కేసు అని బీజేపీ నేతలు పేర్కొంటున్నారు. ఇదే దేశంలోని సంపన్న సీఎంల జాబితాలో రెండో పేరుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి పేరు ఉంది. ఈ నేపథ్యంలో ఆయన ఆస్తుల వ్యవహారం, హెరిటెజ్ వ్యాపారం వంటి అంశాలు కూడా ప్రతిపక్షాలు చేసే విమర్శలలో భాగమై ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ అంశాలను తెరపైకి తీసుకొచ్చి ప్రచారం చేయడంతోపాటు వాటిపై విచారణకు పట్టుపడితే చంద్రబాబు కచ్చితంగా ఇరకాటంలో పడాల్సి వస్తుందని కమలం నేతలు పేర్కొంటున్నారు. రోగి తలిచిందే డాక్టర్ ఇచ్చిన మాధిరిగా ఏపీలోని టీడీపీ వ్యతిరేక పక్షాలన్నీ ఏ అంశాలను ప్రస్తావించి విమర్శలు గుప్పిస్తున్నాయో వాటినే తాము కూడా తెరపైకి తెస్తామని, ఈ అంశాల విషయంలో తాము చేసే ప్రచారానికి మరింత బలం వస్తుందని బీజేపీ నేతలు పేర్కొంటున్నారు. ఎందుకంటే ఎప్పటినుంచో ఈ అంశాలపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి గనుక అదే అవినీతిపై ఒకప్పుడు టీడీపీకి మిత్రపక్షంగా ఉన్న తాము ప్రస్తావిస్తే సహజంగానే తమ ప్రచారానికి బలం వస్తుందని బీజేపీ సీనియర్ నేతలు పేర్కొంటున్నారు.

హెరిటేజ్ మొదలు పోలవరం వరకు? : ఏపీకి ప్రత్యేక హోదాకు బదులు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని తొలుత ఒప్పుకొన్న చంద్రబాబు ఇప్పుడు యూటర్న్‌తో తమను ఇరకాటంలోకి నెడుతున్న ఆయన్ని ఎదుర్కొనేందుకు తమ వద్ద బలమైన అస్త్రాలు ఉన్నాయని బీజేపీకి చెందిన కొందరు నేతలు పేర్కొంటున్నారు. వాటిని త్వరలోనే చంద్రబాబుపై సంధిస్తామని వారు తేల్చిచెబుతున్నారు. తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఓటుకు నోటు కేసు వ్యవహారం అంశంలో సీబీఐ విచారణ సాగుతోందని, అది తమకు కీలకమని బీజేపీ నేతలు చెబుతున్నారు. కేంద్రం అనుకొంటే చంద్రబాబు యొక్క హెరిటెజ్‌వ్యాపారం, ఆస్తుల అంశాన్ని తెరపైకి తెచ్చి విచారణ చేయించే అధికారముందని వారు చెబుతున్నారు. అదే సందర్భంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతలు కేంద్రం నుంచి రాష్ట్రం చేపట్టేలా చంద్రబాబు తీసుకొచ్చిన ఒత్తిడి, నిధుల దుర్వినియోగం ఇలా ప్రతి అంశాన్ని జనంలోకి తీసుకెళ్తామని వారు చెబుతున్నారు. పోలవరం నిర్మాణ వ్యయం పెంచడంపై, అందులో సాగుతున్న అవినీతిపై కాంగ్రెస్ సీనియర్‌నేత, రాజ్యసభసభ్యులు కేవీపీ రామచంద్రరావు తరుచూ టీడీపీ సర్కార్‌పై పోరాటం చేస్తున్న విషయం తెలిసిందే. ఇదే అంశాన్ని వైసీపీ కూడా తరుచూ ప్రస్తావిస్తున్న విషయం తెలిసిందే. ఈ పరిస్థితుల్లో పోలవరం ప్రాజెక్టులో టీడీపీ సర్కార్ అవినీతిని తాము లేవనెత్తితే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ఎన్నికల వేళ ఇరకాటంలో పడకతప్పదని కొందరు కమలం నేతలు పేర్కొంటున్నారు. ఆయన్ని ఇరకాటంలో పెట్టేందుకు వీలుగా పోలవరం నిర్మాణ వ్యయం లెక్కలు తమ వద్ద ఉన్నాయని వారు చెబుతున్నారు. ఏపీకి ప్రత్యేక హోదా విషయంలో తమను ఇరకాటంలోకి చంద్రబాబు నెట్టినా ఇప్పటికిప్పుడు పెద్దగా వచ్చే నష్టంగానీ కోల్పోయే ఇతర ప్రయోజనాలు ఏమీ లేవని బీజేపీ నేతలు పేర్కొంటున్నారు. కానీ తాము చేసే ప్రచారంవల్ల చంద్రబాబుకు ముచ్చెమటలు పట్టడం ఖాయని వారు పేర్కొంటున్నారు. పోలవరం విషయంలో, ఓటుకునోటు వ్యవహారం, హెరిటెజ్ సంస్థ ఆర్థిక లావాదేవీలు ఇలా అన్ని అంశాలను తాము తెరపైకి తీసుకొస్తే మాత్రం చంద్రబాబు నాయుడు వ్యక్తగత ఇమేజ్‌కే ఎక్కువ దెబ్బపడుతుందని వారు చెబుతున్నారు. ఇకపై టీడీపీపైనా ముప్పేట దాడి తప్పదని వారు స్పష్టంచేస్తున్నారు.

ఆపరేషన్ గరుడ వెనుక ఉన్న వ్యక్తి ఎవరో బయటపెట్టాలి

ఏపీలో అవినీతి పెరిగిపోయింది : ఎమ్మెల్సీ సోము వీర్రాజు



అమరావతి,సూర్యబ్యూరో: ఓటుకు నోటు, మిషన్ గరుడని విచారించి వాస్తవాలు బయటపెట్టాలని ఆపరేషన్ గరుడ వెనుక ఉన్న వ్యక్తి ఎవరో బయటపెట్టాలని బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఆపరేషన్ గరుడకు సంబంధించిన ఆధారాలు ఉన్నాయని చెబుతున్న వ్యక్తి, వాటి ఆధారంగా ఎందుకు కేసు పెట్టలేదని ప్రశ్నించారు. ఓటుకు నోటు కేసు, మిషన్ గరుడని విచారించి వాస్తవాలు బయటపెట్టాలని ఈ సందర్భంగా సోము వీర్రాజు డిమాండ్ చేశారు. ఏపీలో అవినీతి విపరీతంగా పెరిగిపోయిందని, మరుగుదొడ్ల నిర్మాణంలో కూడా అవినీతి జరిగిందని, టెండర్లు లేకుండా పనులు చేయడం వల్ల పట్టిసీమ నిర్మాణ వ్యయం పెరిగిందని అన్నారు.

రాజ్యసభ సభ్యుడిగా సీఎం రమేశ్ ఏకగ్రీవం



న్యూఢిల్లీ,సూర్యబ్యూరో: ఏపీ నుంచి రాజ్యసభ సభ్యుడిగా సీఎం రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారంఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వంపై పార్ల మెంట్‌లో అవిశ్వాస తీర్మానం చర్చకు రాకుండా బీజేపీ అడ్డుకుంటుందని ఆయన అన్నారు. అన్నాడీఎంకే బీజేపీ చెప్పు చేతుల్లో నడుస్తుందని చెప్పారు. అవిశ్వాసం విషయంలో ప్రభుత్వం పారిపోయిందని, దిగివచ్చి సమస్య పరిష్కరించేంతవరకు పోరాటం చేస్తామని రమేశ్ తెలిపారు. నాలుగేళ్ళు టీడీపీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు కనిపించని అవినీతి ఇప్పుడు కనిపిస్తుందా అని ప్రశ్నించారు. టీడీపీ ప్రభుత్వం అవినీతి లేకుండా పరిపాలన చేస్తుందని వెల్లడించారు. బీజేపీ ఆడుతున్న డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని సీఎం రమేశ్ అన్నారు. రెండోసారి తనను రాజ్యసభకు పంపినందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌కి ధన్యవాదాలు తెలిపారు.

హిట్లర్ లా పాలించాలని మోడీ అనుకుంటే కుదరదు : జూపూడి ప్రభాకర్



అమరావతి,సూర్యబ్యూరో: దేశాన్ని నియంత హిట్లర్ లా పాలించాలని ప్రధాని మోదీ అనుకుంటే కుదరదని ఏపీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ప్రభాకర్ రావు వ్యాఖ్యానించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఒక ముఖ్యమంత్రికి అపాయింట్ మెంట్ ఇవ్వని ప్రధాని మోదీ, ఆర్థిక నేరగాళ్లకు ఏ విధంగా అపాయింట్ మెంట్ ఇస్తున్నారు? ప్రధాన మంత్రి తరపున విజయసాయిరెడ్డి మాట్లాడుతున్నారు. ప్రధాన మంత్రి కార్యాలయం (పీఎంఓ) ఏమన్నా ఆర్థిక నేరగాళ్లు, ఉగ్రవాదుల స్థావరమా? అని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబుపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇస్తే సమాధానం ఇచ్చి తీరుతామని జూపూడి ఘాటుగా సమాధానమిచ్చారు.

జేపీతో రీయూనియన్‌కు చంద్రబాబు యత్నం

- బాబుపై ప్రివిలేజ్ నోటీసులు ఇస్తా
- ఎంపీ విజయసాయిరెడ్డి



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్ : రాజకీయ పార్టీలు, కూటములకు విడాకులు ఇవ్వడం, మళ్లీ మళ్లీ కలిసిపోవడం చంద్ర బాబుకు అలవాటేనని వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ఎద్దేవా చేశారు. కేంద్ర మంత్రులతో టీడీపీ ఎంపీల రహస్య భేటీలు, ప్యాకేజీ సాధన కోసం జరుగుతోన్న ప్రయత్నాలను ఆయన తప్పుపట్టారు. అవినీతి, అక్రమాలు బయటపడతాయనే భయంతోనే తిరిగి బీజేపీతో రీయూనియన్ అయ్యేందుకు చంద్రబాబు యత్నిస్తున్నారని చెప్పారు. పార్లమెంట్ వాయిదా అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తన నాలుగేళ్ల పాలనలో చోటుచేసుకున్న అక్రమాలు, అవినీతి వ్యవహారాలు బయటపడతాయని చంద్రబాబు భయపడుతున్నారు. అందుకే బీజేపీకి తిరిగి దగ్గరయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. సినిమాల్లో మాదిరి ఆయన చేస్తోన్న డబుల్, ట్రిపుల్ యాక్షన్లను ప్రజలు గమనిస్తున్నారు. స్వప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని తాకట్టుపెట్టిన బాబుకు జనం బుద్ధిచెప్పేరోజు ఎంతో దూరంలోలేదు. కూటముల్లోకి వెళ్లడం, మళ్లీ విడాకులు తీసుకోవడం ఆయనకు అలవాటే అని విజయసాయి అన్నారు.

బాబుపై ప్రివిలేజ్ నోటీసులు : నేరస్తుల అడ్డాగా మారిందంటూ ప్రధాని కార్యాలయం(పీఎంవో)ను కించపర్చేలా వ్యాఖ్యలు చేసిన చంద్రబాబుపై ప్రివిలేజ్ నోటీసులు ఇవ్వనున్నట్లు విజయసాయిరెడ్డి తెలిపారు. ఎంపీలు ప్రజాసమస్యలపై పీఎంవోకు వెళ్లడం తప్పేమీకాదని, అయితే చంద్రబాబు మాత్రం సంప్రదాయాలకు విరుద్ధంగా పీఎంవోపై విమర్శలు చేయడం గర్హనీయమని, ఈ విషయాన్ని ఇంతటితో వదిలిపెట్టబోమని అన్నారు.

ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు విఫలం

- ఆ ముగ్గురి స్ఫూర్తితో పోరాటం
- 1931లో మాతృ దేశం కోసం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ బలిదానం
- పవన్ కల్యాణ్



హైదరాబాద్,సూర్యబ్యూరో: స్వాతంత్య్ర సమర యోధులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల స్ఫూర్తితో ఏపీ ప్రయోజనాల కోసం పోరాటం చేద్దామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. శుక్రవారం జనసేన పార్టీ పత్రికా ప్రకటన విడుదల చేసింది. 1931లో ఇదే రోజు మాతృ దేశం కోసం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ బలిదానం చేశారు. బానిస శృంఖలాల నుంచి భారత మాతని విడిపించేందుకు భావి తరాల కోసం తమ జీవితాలని అర్పించారు. వారి త్యాగాలు లక్షల మంది మనసుల్ని జ్వలింపచేశాయి. ఈ రోజుకీ ఎక్కడైనా అన్యాయంపై ఎదురుతిరగడంలో ఆ త్యాగధనుల జీవితాలు ఇచ్చిన స్ఫూర్తే ఉంటుంది. ఉరి కంబాన్ని ఎక్కే కొన్ని రోజుల ముందు భగత్ సింగ్ తన మాతృమూర్తితో ఇలా అన్నారు.. నేను చనిపోకపోతే దేశానికి అదో ఉత్పాతంగా మిగిలిపోతుంది. నేను నవ్వుతూ మృత్యువుని అల్లుకొంటే భారత దేశంలో ఉన్న మాతృమూర్తులు అందరూ తమ బిడ్డలు భగత్ సింగ్ లా కావాలని కోరుకొం టారు. బలీయమైన స్వాతంత్య్ర కాంక్ష ఉన్న సమరయోధులు అసంఖ్యాకంగా ఉద్భవిస్తారు. అప్పుడే విప్లవయోధులు సాగిస్తున్న పోరాటాన్ని నిలువరించడం దుష్ట శక్తులకు సాధ్యం కాదు. అప్పుడు భగత్ సింగ్ తల్లి ఇలా స్పందించారు.. ప్రతి ఒక్కరు ఎప్పుడో ఒకప్పుడు చనిపోవలసిందే. గొప్ప మరణం అనేది ఎలా ఉంటుందంటే ప్రపంచమంతా ఆ మరణం గురించే చెప్పుకొంటుంది. తన బిడ్డ ఉరి కొయ్యని ముద్దాడే ముందు ఇంక్విలాబ్ జిందాబాద్ అనిపించిందా మాతృమూర్తి. భగత్ సింగ్ ఔన్నత్యాన్ని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఈ విధంగా కొనియాడారు. మేధావి అనే పదానికి అసలైన అర్థం ఏమిటంటే ఓ వ్యక్తి గొప్ప ఆలోచనలతో పరితపించాలి. భవిష్యత్ తరాల కోసం, జనం కష్టాల పట్ల స్పృహతో, వారి సంక్షేమం కోసం స్వతంత్రమైన ఆలోచనలతో స్పష్టమైన ప్రణాళిక కలిగి ఉండాలి. మేధావి అని సాధికారికంగా భగత్ సింగ్ ని పిలిచేందుకు అన్ని అర్హతలూ ఉన్నాయి. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు చేసిన ఆత్మార్ప ణను ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణలోని యువత ఈ రోజు స్మరించుకుంది. ఆర్థికం గా మెరుగైన పరిస్థితుల్ని తీసుకురావడంలో రెండు ప్రభుత్వాలూ విఫలం కావడంపై వారి స్ఫూర్తితో పోరాడుతుంది. నిస్వార్థంగా, సాహసోపేతమైన ఆ ముగ్గురి త్యాగాలను స్మరించుకొంటూ జనసేన సెల్యూట్ చేస్తోంది. జై హింద్ అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

బడ్జెట్ పద్దులో బిసిలకు అన్యాయం

- 10బిసి కుల ఫెడరేషన్లకు అరకొర కేటాయింపులే
- బిసిల బడ్జెట్‌ను రూ.10వేల కోట్లకు పెంచాలి
- 12 బిసి సంఘాల సమావేశంలో ఆర్.కృష్ణయ్య



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః తెలంగాణ శాసనసభలో ప్రవేశపెట్టిన బిసిల బడ్జెట్ పద్దులో బిసిల బడ్జెట్ పెంచకుండా కొత్త స్కీములు ఏవీ ప్రవేశపెట్టకుండా అన్యాయం చేశారని 12 బిసి సంఘాల సమావేశం విమర్శించింది. శుక్రవారం విద్యానగర్‌లోని బిసి భవన్‌లో బిసి సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ గత డిసెంబర్ నెలలో సీఎం కేసీఆర్ మూడు రోజుల పాటు బిసి ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించి, చర్చించి తయారు చేసిన 215 సిఫార్సులకు సంభందించి ఈ బడ్జెట్‌లో ఎక్కడా కూడా వాటి ప్రస్తావన లేదన్నారు. సీఎం స్వయానా తయారు చేయించిన బిసి డిక్లరేషన్‌పై ప్రజలు ఆశలు పెంచుకున్నారు. కానీ.. బడ్జెట్‌లో ఎక్కడా వాటి జాడ లేదన్నారు. ఈ రాష్ట్ర బడ్జెట్ 140వేల కోట్లనుంచి 175వేల కోట్లకు పెంచారు. కానీ బిసిల బడ్జెట్‌ను ఈ నిష్పత్తిలో పెంచలేదన్నారు.


బిసిల సంక్షేమానికి రూ.5900కోట్లు కేటాయించినా..అందులో ఖర్చు పెట్టడానికి వీలులేని విధంగా ఉన్నాయన్నారు. 10 బిసి కుల ఫెడరేషన్లకు బిచ్చమేసినట్లు చాలా తక్కువ కేటాయించారని, వడ్డెర, పూసల ఫెడరేషన్‌కు రూ.5కోట్లు, వాల్మీకి, బట్రాజు రూ.2కోట్లు, మేదర ఫెడరేషన్‌కు రూ.3కోట్లు, కుమ్మర ఫెడరేషన్‌కు రూ.8కోట్లు, (సగర) ఉప్పర, గీత, విశ్వబ్రాహ్మణ ఫెడరేషన్లకు రూ.10కోట్లు చొప్పున కేటాయించడం సరికాదన్నారు. ఈ సామాజిక వర్గాలకు తక్కువ కేటాయింపులు చేసి వారిని అవమానపర్చారని ఆయన ప్రభుత్వంపై మండిపడ్డారు. బడ్జెట్‌ను రూ.10వేల కోట్లకు పెంచాలని, బిసి డిక్లరేషన్ ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గుజ్జ కృష్ణ, భూపేష్ సాగర్, హరికిషన్, కె.నర్సింహాగౌడ్, భార్గవ్, జి.కృష్ణ, బర్క కృష్ణ, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక చైతన్యానికి గ్రంథాలయాలు దోహదం : ఉపముఖ్యమంత్రి కడియం



హైద్రాబాద్, మేజర్‌న్యూస్: గ్రంథాల్యాలు సామాజిక చైతన్యాన్ని పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలంగాణ రాష్ట్రంలోని గ్రంథాలయాలకు పూర్వ వైభవం తీసుకువస్తామని ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 10 జిల్లాలను 31 జిల్లాలుగా ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్న ఆయన, 31 జిల్లా కేంద్ర గ్రంథాలయాలను ఏర్పాటు చేశామన్నారు. వీటిలో 537 బ్రాంచ్ గ్రంథాలయాలు, 831 పుస్తక డిపాజిట్ కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. సిద్ధిపేట జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 10 బ్రాంచ్ గ్రంథాలయాలు, 38 పుస్తక డిపాజిట్ కేంద్రాలు పని చేస్తున్నాయన్నారు.

ప్రజాసంకల్పయాత్ర 119వ రోజు షెడ్యూల్



గుంటూరు, మేజర్‌న్యూస్ : ప్రజాసంకల్ప యాత్ర 119వ రోజు షెడ్యూల్ ఖరారు అయింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శనివారం ఉదయం గుంటూరు జిల్లా కావూరు శివారు నుంచి పాదయాత్రను ప్రారంభించనున్నారు. అక్కడ నుంచి కోమిటినేనివారిపాలెం, గంగన్నపాలెం, ఐర్లపాడు, అమీనాషాహెబ్ పాలెం, బాసిక్ పురం, కేశానుపల్లి మీదగా నర్సరావుపేట వరకూ ప్రజాసంకల్పయాత్ర కొనసాగనుంది. ఈ మేరకు పాదయాత్ర షెడ్యూల్‌ను వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలశిల రఘురాం శుక్రవారం విడుదల చేశారు.

రైతు ఆదాయం నెలకు ఆరువేలే

రాజ్యసభలో విజయసాయి రెడ్డి ప్రశ్నకు స్పందించిన కేంద్ర మంత్రి



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్ : దేశంలో ఒక రైతు కుటుంబం అన్ని వనరుల నుంచి పొందే ఆదాయం సగటున నెలకు కేవలం రూ.6,426 మాత్రమేనని వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ శుక్రవారం రాజ్య సభలో వెల్లడించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిచ్చారు. దేశంలోని రైతు కుటుంబాల వార్షిక ఆదాయ గణాంకాలను జాతీయ శాంపిల్ సర్వే 2013లో సేకరించినట్లు మంత్రి తెలిపారు. ఆ సర్వే దేశంలోని ఒక రైతు కుటుంబం పొందే నెలసరి ఆదాయం సగటున 6426 రూపాయలుగా అంచనా వేసినట్లు తెలిపారు. 2018-19 ఏడాదికి రైతు కుటుంబాల వార్షిక ఆదాయాల గణన నేషనల్ శాంపిల్ సర్వే చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం 2018 జనవరి నుంచి 2019 డిసెంబర్ వరకు కొనసాగుతుందని మంత్రి పేర్కొన్నారు.

మైక్రో ఇరిగేషన్‌తో ఖర్చుల్లో తగ్గుదల : సాగు వ్యయంలో మైక్రో ఇరిగేషన్ ద్వారా 20 నుంచి 50 శాతం ఖర్చులు తగ్గించుకోవచ్చునని గజేంద్ర సింగ్ వెల్లడించారు. ఎరువుల ఖర్చులో 28 శాతం ఆదా చేయవచ్చునని తెలిపారు. విద్యుత్ వాడకాన్ని 31 శాతం తగ్గించుకునే అవకాశం మైక్రో ఇరిగేషన్ కల్పిస్తుందన్నారు. ఈ విధానంలో పంట ఉత్పాతకత 42 నుంచి 52 శాతం పెరుగుతుందని ఒక అధ్యయనంలో వెల్లడైందని మంత్రి అన్నారు. రైతు ఆదాయంలో గణనీయమైన పెరుగుదల సాధ్యమౌతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

నాగం రాజీనామాతో మాకేం నష్టంలేదు: లక్ష్మణ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి తమ పార్టీకి రాజీనామా చేయడం వల్ల తమకేమీ నష్టంలేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ అన్నారు. పార్టీ సంప్రదాయాలకు భిన్నంగా నాగంకు సముచిత స్థానం కల్పించామని చెప్పారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసమే ఆయన తమ పార్టీని వీడారన్నారు. అవినీతిపై బీజేపీ పోరాటం చేయడంలేదనే నాగం ఆరోపణల్లో వాస్తవంలేదన్నారు. ప్రభుత్వ అవినీతి కార్యక్రమాలపై పోరాటానికి కమిటీ వేసి నాగంను ఛైర్మన్‌గా నియమించినట్టు చెప్పారు. అయినా, ప్రభుత్వం అవినీతిపై నాగం ఎందుకు పోరాటం చేయలేదో చెప్పాలని డిమాండ్ చేశారు.

మునిసిపాలిటీల స్వయం సమృద్ధికి కృషి

- 4లక్షల ఎల్ఈడీ దీపాల ఏర్పాటుతో నెలకు రూ.35 కోట్లు ఆదా
- రాష్ట్ర వ్యాప్తంగా 2.65లక్షల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం
- హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దుతాం
- త్వరలో నగరంలో 826 ఆధునిక బస్ షెల్టర్ల ఏర్పాటు
- శాసనసభలో మంత్రి కేటీఆర్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణలోని పురపాలక సంస్థలు స్వయం సమృద్ధి సాధించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి కేటీఆర్ తెలిపారు. శుక్రవారం శాసనసభలో మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పన కోసం 43 పట్టణాల్లో వెయ్యి కోట్లకు పైగా నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పట్టణాల్లో పార్కులు, రహదారులు, కూడళ్లు, కనీస అవసరాలకు నిధులిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పట్టణాలకు స్వచ్ఛ టిప్పర్లను ప్రభుత్వం సమకూరుస్తోందన్నారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. నాలుగేళ్లుగా భారత్‌లో అత్యుత్తమ నగరంగా హైదరాబాద్ నిలిచిందన్నారు. హైదరాబాద్, వరంగల్‌లో వ్యర్థ పదార్థాల ప్లాంటు ఏర్పాటు చేయబోతున్నామని తద్వారా పట్టణాల్లో కాలుష్యాన్ని తగ్గించేందుకు వీలు కలుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అత్యున్నత ప్రమాణాలతో పౌరసేవా కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 2.65లక్షల రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం చేపడుతుంటే.. అందులో లక్ష హైదరాబాద్‌లోనే నిర్మిస్తున్నామన్నారు. వీధి దీపాలను ఎల్ఈడీ లైట్లుగా మారుస్తున్నామని.. ఇప్పటివరకు 4లక్షల ఎల్ఈడీ బల్బులు మార్చడం ద్వారా నెలకు రూ.35కోట్లు ఆదా అవుతోందని తెలిపారు.

హైదరాబాద్‌లో ప్రజా రవాణా మరింత మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని.. మెట్రోరైల్ నాగోల్ నుంచి మియాపూర్ వరకు 30 కిలోమీటర్ల మేర ఇప్పటికే ప్రారంభించామని.. త్వరలోనే ఇతర మార్గాల్లోనూ సేవలు ప్రారంభిస్తామన్నారు. నగర ప్రజల కోసం 826 ఆధునిక బస్ షెల్టర్ల నిర్మాణం చేపడతున్నట్లు కేటీఆర్ తెలిపారు. ఒకప్పుడు రాష్ట్రంలో ఖాళీ కుండల ప్రదర్శన జరిగేది. నీటి సరఫరా, విద్యుత్ సరఫరా గణనీయంగా మెరుగుపడింది. హైదరాబాద్‌కు ఐటీ కంపెనీలు, పరిశ్రమలు పెద్ద ఎత్తున తరలివస్తున్నాయి. చార్మినార్ ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం. మురికివాడల్లో ఉన్న వారికి మెరుగైన వైద్యం అందించే ప్రయత్నం చేస్తామన్నారు. హైదరాబాద్ పట్టణంలో రూ. 288 కోట్లతో 20 సరస్సులను సుందరంగా తీర్చిదిద్ది, వాకింగ్ ట్రాక్సను ఏర్పాటు చేస్తామని కేటీఆర్ ప్రకటించారు.

ప్రత్యేక హోదాపై బాబుకు చిత్తశుద్ధి లేదు



విజయవాడ, మేజర్‌న్యూస్ : ప్రత్యేక హోదాపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు చిత్తశుద్ధి లేదని ఆంధ్ర మేధావుల ఫోరం అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్ విమర్శించారు. ఓ వైపు ప్రత్యేక హోదా అంటూనే మరోవైపు చర్చలు జరపడమేంటని ఆయన ప్రశ్నించారు. హోదాపై టీడీపీ మూడు సార్లు మాట మార్చిందని ఆయన గుర్తుచేశారు. హోదాతో పాటు విభజన హామీలన్నింటినీ అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. పార్లమెంట్ సమావేశాలను అర్థాంతరంగా ముగిస్తే ఆ రోజును చీకటి దినంగా పాటిస్తామని అన్నారు. ఈ నెల 28వ తేదీన విద్యార్థి సంఘాలతో, యువజన నేతలతో సమావేశమై జేఏసీ ఏర్పాటు చేస్తామని ఆయన వెల్లడించారు. జేఏసీ ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని, కర్ణాటకలో ఎన్నికల్లో బీజేపీకి బుద్ధి చెప్పేలా అక్కడికి వెళ్లి పని చేస్తామని ఆయన తెలిపారు.

శివాజీ చెప్పింది కాశీ మజిలీ కథ: ఉండవల్లి



అమరావతి, మేజర్‌న్యూస్ : హీరో శివాజీ చెప్పిన ఆపరేషన్ గరుడ అబద్ధమని తేలిపోయిందని ఉండవల్లి అరుణ్‌కుమార్ చెప్పారు. ఆయనకు ఎవరో కాశీ మజిలీ కథ చెప్పి ఉంటారని కొట్టిపారేశారు. శివాజీ చెప్పినట్టు సినిమాల్లో మాత్రమే జరుగుతుందని రాజకీయాల్లో అసాధ్యమని చెప్పారు. శివాజీ చెప్పిన విషయాలను మీడియాలో చూశాను. నిజమా కాదా అని తేలడానికి శివాజీ మంచి ఛాలెంజ్ సబ్జెక్ట్ వదిలారు. ఈ రోజు తేలుతుందని, ముగ్గురు తెలుగులోనూ, ముగ్గురు ఇంగ్లీష్‌లో మాట్లాడుతారని శివాజీ చెప్పారు.

సూర్య
హైదరాబాద్
శనివారం
24 మార్చి 2018

సంపాదకీయం

editpage@suryaa.com

“ 1970లో అనంతరామన్ అధ్యక్షతన ఏర్పాటైన బిసి కమిషన్ ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఉన్న తూర్పు కాపులను, తెలంగాణలోని మున్నూరు కాపు కులస్థులను బిసిలుగా గుర్తించింది. తదనుగుణంగా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం 1793 జిఒ విడుదల చేసి వారిని బిసిలుగా గుర్తించింది. అప్పటిలోనే కోస్తా జిల్లాల్లోని కాపు కులస్థులను బిసి జాబితాలో చేర్చలేదు. అంటే అప్పటికే కాపు కులస్థులు సామాజికంగా ముందడుగులో ఉన్నారు. అప్పటికే రాజకీయ ప్రాతినిధ్యం ఉంది. ఆర్థికంగా అభివృద్ధి చెందిన వారు కూడా ఎక్కువ సంఖ్యలోనే ఉన్నారు. గత ఐదు దశాబ్దాల కాలంలో కాపు కులస్థులు మరంతగా అభివృద్ధి చెందారనడంలో సందేహం లేదు. అయితే, కేవలం కొందరు నేతలను సంతృప్తిపరచడానికా అన్నట్లు గతంలో బడ్జెట్‌లో రూ. 500 కోట్లను కాపు కార్పొరేషన్‌కు కేటాయించిన ప్రభుత్వం తరువాత అదనంగా వెయ్యి కోట్ల రూపాయలు సమకూర్చనున్నట్లు తెలియజేసింది. ”

కుల సమీకరణాలకు పార్టీల ఎత్తులు

ఒకే ఒరలో రెండు కత్తులు ఇమడవన్నది నానుడి. అయితే రెండు కత్తులను ఒకే వరలో దూర్చేందుకు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమధ్య ప్రయత్నం చేశారు. అది– సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ఎంతో వెనుకబడి ఉన్న బిసిలను, ఆ రంగాలలో ఎంతో మెరుగ్గా ఉన్న కాపు కులస్థులను ఒకే గాటన కట్టేయడం. బిసిల అభ్యున్నతికి పాటుపడతామని తెలుగు దేశం పార్టీ ఎన్నికల ప్రణాళికలో చెప్పింది. అదే విధంగా కాపు కులస్థులను బిసిలలో చేరుస్తామని కూడా ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది. ఈ రెండు వేరు వేరు అంశాలైతే అమలు చేయడం సులువే అవుతుంది కానీ ఈ రెండు కూడా ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నవి. ఆంధ్ర ప్రదేశ్‌లో 48 శాతం, తెలంగాణలో 52 శాతం మేరకు ఉన్న బిసిలు రాజ్యాధికారంలో వాటా కోసం చాలా కాలంగా ఉద్యమిస్తున్నారు. సామాజికంగా, ఆర్థికంగా, విద్య పరంగా రిజర్వేషన్లను జనాభా దామాషాలో పెంచాలని కోరుతున్నారు. ఈ సమయంలో మరి కొన్ని కులాలను బిసిలలో చేరిస్తే మరింత అన్యాయం జరుగుతుందనేది బిసిల ఆందోళన. ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేక హోదా అంశంపై పట్టుపట్టుతూ తమకు తెలుగు దేశం పార్టీ దూరం కాగా రాష్ట్రంలో పట్టు సాధించేందుకు కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న భారతీయ జనతా పార్టీ ఇప్పుడు అదే వ్యూహం అనుసరించే ఆలోచనలో ఉన్నది. ప్రత్యేక హోదా, విశాఖ రైల్వే జోన్‌లతో పాటు ఆంధ్ర ప్రదేశ్‌కు తాము (బిజెపి) ఒక్క హామీని కూడా అమలు చేయడం లేదని టిడిపితో పాటు ఇతర రాజకీయ పార్టీలు చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని బిజెపి నిర్ణయించింది. ఇందు కోసం జనాభాలో అత్యధిక శాతం ఉన్న బిసిలకు దగ్గర కావాలని పార్టీ నిర్ణయించింది. అన్ని రాజకీయ పార్టీలకూ ప్రధాన వోటు బ్యాంకుగా మాత్రమే ఉంటూ, రాజ్యాధికారానికి దూరంగా ఉంటున్న బడుగు, బలహీన వర్గాలకు చేరువ కావడంతో పాటు, రాష్ట్రానికి నిధులు, వనరుల రూపంలో తాము ఇచ్చినవి, ఇస్తున్నవి వారికి స్పష్టంగా అర్థమయ్యేట్లు చెబితే ఎపిలో బలపడవచ్చన్నది బిజెపి వ్యూహంగా తెలుస్తోంది. ఈ విషయాన్ని పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ మాధవ్ స్వయంగా వెల్లడించారు. చెప్పుకోతగిన వోటు బ్యాంకు ఉన్న కాపు వర్గాన్ని టార్గెట్ చేసుకుని, వారికి దగ్గర కావాలని, ఇదే సమయంలో ఇతర బడుగు, బలహీన వర్గాల ప్రజలకు చేరువైతే, మొత్తం 25 లోక్ సభ స్థానాల్లో కనీసం 14 స్థానాల్లో విజయం సాధ్యమేనని భావిస్తున్నారు. ఈ మేరకు పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా ఇప్పటికే కార్యాచరణ సిద్ధం చేయగా, దానిని అమలు చేసే బాధ్యతను రామ్ మాధవ్ భుజాన వేసుకున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి కాపు కులస్థులకు రాజ్యాధికారంలో పెద్ద వాటానే ఉంది. ఆ కులానికి చెందిన వారు ఎంఎల్‌ఎలుగా, ఎంపిలుగా ఎన్నికవుతూ వస్తున్నారు. మంత్రులుగా కూడా ఉన్నారు. విద్యా రంగంలో కూడా కాపులు వెనుకబడి లేరు. సామాజికంగా వారి పట్ల వివక్ష లేదు. ఈ అంశాలన్నీ ఇప్పటికే నిర్ధారణ అయి ఉన్నాయి. అందుకే రాజకీయంగా అధిక ప్రాతినిధ్యం, ప్రాబల్యం ఉన్న కాపు కులస్థులను బిసిలలో చేర్చడం అంత సులభం కాదు. అదీ కూడా బిసిలకు అన్యాయం జరగకుండా. ఏ మాత్రం రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా, సామాజికంగా ఎంతో వెనుకబడి ఉన్న బిసి కులాలతో కాపులను చేర్చడానికి ఏ కమిషన్ కూడా అంగీకరించే అవకాశం లేదు. రాజకీయ ఒత్తిడి మేరకు కమిషన్ ఆ విధమైన నిర్ణయం తీసుకున్నా న్యాయపరంగా నిలబడే అవకాశం లేదు. ఇవన్నీ ఆలోచించకుండా ముందడుగు వేయడం పోగొట్టుకున్న వస్తువును చీకటిలో వెతుక్కోవడం వంటిదే. 1970లో అనంతరామన్ అధ్యక్షతన ఏర్పాటైన బిసి కమిషన్ ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఉన్న తూర్పు కాపులను, తెలంగాణలోని మున్నూరు కాపు కులస్థులను బిసిలుగా గుర్తించింది. తదనుగుణంగా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం 1793 జిఒ విడుదల చేసి వారిని బిసిలుగా గుర్తించింది. అప్పటిలోనే కోస్తా జిల్లాల్లోని కాపు కులస్థులను బిసి జాబితాలో చేర్చలేదు. అంటే అప్పటికే కాపు కులస్థులు సామాజికంగా ముందడుగులో ఉన్నారు. అప్పటికే రాజకీయ ప్రాతినిధ్యం ఉంది. ఆర్థికంగా అభివృద్ధి చెందిన వారు కూడా ఎక్కువ సంఖ్యలోనే ఉన్నారు. గత ఐదు దశాబ్దాల కాలంలో కాపు కులస్థులు మరంతగా అభివృద్ధి చెందారనడంలో సందేహం లేదు. అయితే, కేవలం కొందరు నేతలను సంతృప్తిపరచడానికా అన్నట్లు గతంలో బడ్జెట్‌లో రూ. 500 కోట్లను కాపు కార్పొరేషన్‌కు కేటాయించిన ప్రభుత్వం తరువాత అదనంగా వెయ్యి కోట్ల రూపాయలు సమకూర్చనున్నట్లు తెలియజేసింది. కాపులకు రిజర్వేషన్ కోరుతూ ఆమధ్య నాలుగు రోజుల పాటు నిరాహార దీక్ష చేసిన సీనియర్ నాయకుడు ముద్రగడ పద్మనాభంను శాంతింపచేసేందుకు ప్రభుత్వం అలా ప్రకటించింది. అభివృద్ధి చెందిన కులాన్ని మరింతగా అభివృద్ధి పరచేందుకు అంత మొత్తంలో నిధులు కేటాయిస్తే మరి వెనుకబడిన కులాలను, వర్గాలను ఆర్థికంగా వృద్ధిలోకి తీసుకురావడానికి ఎన్ని వేల కోట్లు కేటాయించవలసి ఉంటుందో? ప్రభుత్వం ఆ విషయం ఆలోచించిందా? అవిభాజ్య ఆంధ్ర ప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా కొద్ది కాలం పని చేసిన దామోదరం సంజీవయ్య కాపులను బిసిలలో చేరుస్తూ జారీ చేసిన జిఒను హైకోర్టు కొట్టేసింది. ప్రతి సారీ ఇలాగే జరుగుతున్నా కూడా వివిధ రాజకీయ పార్టీలు తమ తమ రాజకీయ అవసరాల కోసం కాపులను బిసిలలో చేరుస్తామనే నినాదాన్ని బయటకు తీసుకువస్తూనే ఉన్నాయి. ఇప్పటికీ బిసి జాబితాలోని 120 కులాలకు రాజకీయ ప్రాతినిధ్యమే లభించడం లేదు. ఎంఎల్‌ఎలు, ఎంపిలుగా వారు ఎదగడానికి ఇంకా ఎన్ని సంవత్సరాలు పడుతుందో తెలియదు. విద్యా రంగంలో కూడా బిసిలు ఇంకా ఎంతో ఎదగవలసి ఉంది. ఆర్థికంగా ఎంతో చితికిపోయి ఉన్న బిసి కుల వృత్తిదారులను ఆదుకునేందుకు ఏ ప్రభుత్వమూ ముందుకు రావడం లేదు. కుల వృత్తిదారులు దారుణమైన జీవనాన్ని గడుపుతున్నా పట్టించుకునే నాథుడే లేడు. ప్రస్తుతం ఉన్న బిసి రిజర్వేషన్లకు ఏమాత్రం నష్టం వాటిల్లకుండా కాపులను బిసి జాబితాలో ఎలా చేరుస్తారో ప్రభుత్వం ముందుగా ప్రజలకు చెప్పవలసిన అవసరం ఉంది. రాజకీయ కోణంలో చూసినా కూడా బిసిల జనాభానే ఎక్కువగా ఉన్నందున ఆయా వర్గాలను శత్రువులుగా చేసుకోవడం ఏ రాజకీయ పార్టీకీ పాడి కాదు. తమను రాజకీయంగా ఎదగకుండా అడ్డుకుంటున్న పార్టీలను దెబ్బ తీయాలంటే,

‘అవిశ్వాసం’ బరిలోకి దిగిన కాంగ్రెస్

- వరుస వాయిదాలు- క్రమం తప్పని నోటీసులు
- ప్లీనరీలో నిర్ణయం మేరకు కాంగ్రెస్ అవిశ్వాసం
- స్పీకర్‌కి అందించిన కాంగ్రెస్ ఎంపీ ఖర్గే
- మంగళవారం సభలో చర్చకు వచ్చే అవకాశాలు?
- టిఆర్ఎస్ సభ్యులకు తెలుగుదేశం ఎంపీల బుజ్జగింపులు

సత్య ఎంవిఎస్– హైదరాబాద్



ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఎపి రాజకీయపార్టీలు టిడిపి, వైకాపాలకు దేశంలోని పలు విపక్షాలు మద్దతు ఇస్తున్నాయి. ఇప్పటివరకు తెదేపా, వెకాపా కేంద్ర ప్రభుత్వంపై ఇచ్చిన అవిశ్వాస తీర్మానాలకు మద్దతు ఇచ్చిన కాంగ్రెస్ ఈసారి తానే స్వయంగా రంగంలోకి దిగి కాంగ్రెస్ పార్టీ లోక్‌సభాపక్ష నేత మల్లిఖార్జున ఖర్గే మోది ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం నోటిసును స్పీకర్ సుమిత్రా మహాజన్ కార్యాలయానికి పంపడం విశేషం.

వచ్చే మంగళవారం నిర్వహించే సభా కార్యకలాపాలకు సంబంధించిన జాబితాలో తమ అవిశ్వాస నోటీసును చేర్చాలని విజ్ఞప్తి చేశారు. మరో వైపు, ఈ రోజు కూడా సభ మంగళవారానికి వాయిదా పడటంతో మరోసారి తెదేపా, వెకాపా తమ అవిశ్వాస తీర్మానాలను ఇచ్చాయి. గత శుక్రవారం తెదేపా అవిశ్వాస తీర్మానం ఇచ్చిన తర్వాత పార్లమెంట్ ఉభయ సభల వాయిదాల పరంపర కొనసాగుతూ వస్తోంది. ఈ రోజు కాంగ్రెస్ లోక్‌సభాపక్ష నేత మల్లిఖార్జున ఖర్గేను కూడా కలిసి వెకాపా సభ్యులు అవిశ్వాసానికి మద్దతు ఇవ్వాలని లోక్‌సభ కారిడార్‌లో కలిసి కోరగా వైకాపా,టిడిపిలు అవిశ్వాస తీర్మానం నోటిసు ఇచ్చే ముందు తమతో కనీసం సంప్రదించక పోవడంపై ఖర్గే అసంతృప్త వ్యక్తం చేశారు.

శుక్రవారం సభ ప్రారంభం కాగానే టీడీపీ, వైసీపీలు ఇచ్చిన అవిశ్వాస తీర్మానాలను స్పీకర్ సుమిత్రా మహాజన్ చదివి వినిపించారు. ఇదే సమయంలో టీఆర్ఎస్, అన్నాడీఎంకే ఎంపీలు వెల్ లోకి దూసుకెళ్లి ఆందోళన చేపట్టారు. సీట్లలోకి వెళ్లి కూర్చోవాలని, అవిశ్వాసంపై చర్చకు సహకరించాలని స్పీకర్ పదేపదే కోరారు. అయినా గందరగోళం ఆగకపోవడంతో... సభ ఆర్డర్‌లో లేదని, ఈ పరిస్థితుల్లో చర్చను చేపట్టలేమని చెబుతూ సభను వాయిదా వేసి వెళ్లపోయారు. తదుపరి సమావేశం ప్రారంభమైనా ఇదే పరిస్దితి నెలకొంది.

ఈ క్రమంలో పార్లమెంట్‌లో నెలకొన్న ప్రతిష్టంభనకు తెరపడేలా ఇతర పార్టీలతో చర్చలకు టిడిపి మరోముందడుగు వేసింది. ఈ సమావేశాలో ఎలాగైనా అవిశ్వాసంపై చర్చ జరిగేలా టీడీపీ సభ్యులు కేంద్రంపై ఒత్తిడి తీసుకు వస్తున్నారు. అటు అధికార పక్షానికి చెందిన ఎంపీలు కూడా టీడీపీ సభ్యులపై సానుభూతి వ్యక్తం చేస్తుండటం గమనార్హం. తమకు ఎంతో నమ్మకమైన టీడీపీ ఎన్డీయే నుంచి బయటకు రావడం చాలా దురదృష్టకరమని, ఆందుకు దారి తీసిన పరిస్థితులు అలా ఉన్నాయని చర్చించుకోవటం పార్లమెంటు లాబీలలో కనిపించింది. మరోవైపు అవిశ్వాసం చర్చకు రాకుండా తమ డిమాండ్లతో పదే పదే అడ్డుకుంటున్న అన్నాడీఎంకే, టీఆర్ఎస్ సభ్యులతో టీడీపీ నేతలు చర్చలు జరుపటం ప్రారంభించారు. గందర గోళం కారణంగా సభ్యులను గురితంచలేనంటూ స్పీకర్ తేల్చి చెప్పడంతో ఇప్పటికే టీడీపీ నేతలు స్పీకర్‌ను కలిసి తమకు మద్దతు ఇస్తున్న సభ్యులను తమ కార్యాలయం ముందు పెరెడ్ చేయిస్తామని చెప్పారు. లేకపోతే సంతకాల సేకరణ చేసి ఇస్తామని, అప్పుడైన అవిశ్వాసంపై చర్చ చేపట్టాలని కోరినప్పటికీ దీనిపై స్పందించిన ఆమె... హౌస్ ఆర్డర్‌లో ఉన్నప్పుడు మాత్రమే హెడ్ కౌంట్ చేయాలని, అదే పద్ధతి అని అన్నారు. అధికరపక్షం తలచుకుంటేనే చర్చ జరుగుతుందని, లేకపోతే తామేమి చేయలేమని టీడీపీ నేతలు తామ ఆందోళన స్పీకర్ ముందే వ్యక్తం చేసారని సమాచారం. ఈ క్రమంలోనే అవిశ్వాసం చర్చకు వచ్చేలా బీజేపీ నేతలతో టీడీపీ ఎంపీలు చర్చలు జరిపే అవకాశం ఉన్నట్లు సమాచారం. మరోవైపు తెలుగుదేశం పార్టీ ఇచ్చిన అవిశ్వాస తీర్మానానికి అన్ని పార్టీల నేతలతో మాట్లాడి మద్దతు ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కూడగడు తున్నారు. ఇప్పటికే ఎంపీలతో టెలికాన్ఫరెన్స్‌లో పార్లమెంటులో అనుసరించాల్సిన వివరాలను పార్లమెంటులో జరిగిన పరిణామాలు టిఆర్ఎస్, అన్నా డిఎంకెల సాయంతో అధికార బీజేపీ, వైసీపీలు ఏ విధంగా చర్చను అడ్డుకున్నది యావత్ భారతవని చూస్తోందని, ఇకపై ప్రతి రోజు అప్రమత్తంగా వ్యవహరించాలని అన్ని పార్టీల సభా నేతలతో సమన్వయం చేసుకొని పోరాటం కొనసాగించాలంటూ సూచనలు చెపుతున్నారు. మరోవైపు అవిశ్వాసానికి మద్దతుగా పలువురు పార్టీల నేతలతో మాట్లాడుతున్న చంద్రబాబు దాదాపు 120 మందికి పైగా సభ్యుల మద్దతు సంపాదించినట్లు మీడియాలో కథనాలు పుంఖనాలుగా వస్తున్నాయి.

మరోవైపు నిత్యం చంద్రబాబుని వ్యతిరేకించే మావోయిస్టులు కూడా పార్లమెంటులో అవిశ్వాస తీర్మానం చర్చ జరగాల్సిందేనని డిమాండ్ వినిపించడం ఆసక్తికరంగా మారింది. ఈమేరకు ఏవోబీ స్పెషల్ జోన్ కమిటీ పేరుతో మావోయిస్టుల లేఖ కలకం రేవుతోంది. ప్రత్యేక హోదా సాధన కోసం ప్రజలందరూ ముందుకు రావాలని ఏవోబీ స్పెషల్ జోన్ కమిటీ కార్యదర్శి చంద్రమౌళి లేఖలో కోరారు. నాలుగేళ్లుగా టీడీపీ, బీజేపీ ప్రజలను మోసం చేశాయనిఎన్నికలు సమీపిస్తుండటంతో చంద్రబాబుతో సహా అంతా ప్రత్యేక హోదా అంటున్నారని మరో బూర్జువా పార్టీ సభ్యులు రాజీనామాలు చేస్తామని చెప్పినా నేటికీ ఆ పని చేయలేదంటే వారి చిత్తశుద్ధిని శంకించాల్సి వస్తోందని చెప్పారు. పెట్టుబడిదారుల హోదా వద్దని.. ప్రజల హోదా కావాలని చంద్రమౌళి స్పష్టం చేస్తూ, పజా పోరాటం . ఎన్నికలు లాబీయింగ్ ద్వారా కాకుండా పోరాటం ద్వారా సాధించాలని ఆయన పిలువు నివ్వటం విశేషం.

వైసీపీ మొదటి నుంచి ప్రత్యేక హోదా కోసం పోరాడుతూనే ఉంది. ప్రత్యేక హోదాను వదిలేసి ప్రత్యేక ప్యాకేజీకి మొగ్గు చూపి చంద్రబాబు తప్పు చేశారని ఆరోపిస్తోంది. నాలుగేళ్లపాటు కిమ్మకుండా కూర్చొని ఇప్పుడు మళ్లీ ప్రత్యేక హోదా గళమెత్తడం చంద్రబాబు అవకాశవాద రాజకీయాలకు నిదర్శనమనేది వైసీపీ వాదన. ఏదైతేనేం.. ఇప్పుడు రెండు పార్టీలూ మోదీ సర్కార్ పై కన్నెర్ర చేశాయి. అవిశ్వాస తీర్మానాలిచ్చాయి. వీటిపై చర్చకోసం పట్టుబడుతున్న నేపథ్యంలో లోక్ సభ పదే పదే వాయిదాలు పడుతుండటంతో ఇప్పటికి ఏడు పర్యాయాలుగా ఇరు పార్టీలు నోటీసులు అందిస్తునే వస్తున్నాయి. ఈ క్రమంలోఇటివల జరిగిన కాంగ్రెస్ ప్లీనరీలో ఆంధ్రప్రదేశ్ వ్యవహారంపైనా ప్రధానం గా చర్చించిన నేపథ్యంలో శుక్రవారం ఉదయం పార్టీ నేతలతో చర్చించి కాంగ్రెస్ పార్టీయే అవిశ్వాస నోటీసును ఇవ్వాలని నిర్ణయించి ఈ మేరకు స్పీకర్ సుమిత్రా మహాజన్ కార్యాలయానికి నోటిసు పంపారు. స్పీకర్ తాము పెట్టిన తీర్మానాన్ని మంగళవారం సభా కార్యకలాపాల జాబితాలో ఉంచాలని ఆయన కోరారు.

వాస్తవానికి ఇవాళ సభ నిరవధికంగా వాయిదా పడుతుందని అందరూ భావించారు. అయితే సభను నిరవధికంగా వాయిదా వేయలేదు. మంగళవారానికి వాయిదా వేశారు. దీన్ని బట్టి అవిశ్వాసంపై చర్చించేందుకే ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్టు అర్థమవుతోంది ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఇచ్చే అవిశ్వాస తీర్మానం నోటిసునైనా స్పీకర్ పరిగణలోకి తీసుకొని చర్చకు అవకాశం ఇస్తారా లేదా అనేది మంగళవారం తేలనుంది.

చరిత్రలో ఈరోజు

మార్చి 24

జననాలు
1775: ముత్తుస్వామి దీక్షితులు, రచయిత, వాగ్గేయకారుడు
1914: వుట్టపర్తి నారాయణాచార్యులు కవి
1984: ఆడ్రియన్ డీసౌజా, భారత హాకీ క్రీడాకారుడు.
మరణాలు
1603: ఇంగ్లాండ్ యొక్క ఎలిజబెత్ , ఇంగ్లాండు మహారాణి.
1963: అవసరాల సూర్యారావు, ప్రధానంగా నాటక కర్త
2016: వి.డి.రాజప్పన్, మలయాళ సినిమా హాస్యనటుడు.
2017: గ్రంధి సుబ్బారావు వ్యాపారవేత్త

ఎలిజబెత్


ఎలిజబెత్ (సెప్టెంబర్ 7, 1533 మార్చి 24, 1603) ఇంగ్లాండ్ మహారాణి మరియు 1558 నవంబరు 17 నుండి ఆమె మరణించే వరకు ఐర్లాండ్‌కు మహారాణిగా ఉంది. వర్జిన్ క్వీన్, గ్లోరియాన, ఒరియాన, లేదా గుడ్ క్వీన్ బెస్గా కొన్నిసార్లు పిలవబడే, ఎలిజబెత్ ట్యూడర్ సామ్రాజ్యమునకు ఐదవ మరియు ఆఖరి రాణి. హెన్రీకి కూతురిగా జన్మించటంతో, ఆమె పుట్టుకతోనే యువరాణి అయింది, కానీ ఆమె తల్లి అన్నే బోలిన్, ఆమె జన్మించిన రెండున్నర సంవత్సరముల తర్వాత ఉరితీయబడింది, దానితో ఎలిజబెత్ చట్ట విరుద్ధమైన సంతానంగా ప్రకటించబడింది. ఆమె సోదరుడు, ఎడ్వర్డ్, తన సోదరీమణులకు వారసత్వం ఇవ్వకుండా లేడీ జెన్ గ్రేకు కిరీటాన్ని అందజేశాడు. అతని అభీష్టానికి వ్యతిరేకంగా, 1558 లో కాథలిక్ మేరీ తర్వాత ఎలిజబెత్ సింహాసనాన్ని అధిరోహించింది.

వుట్టపర్తి నారాయణాచార్యులు



వుట్టపర్తి నారాయణాచార్యులు (మార్చి 28, 1914–సెప్టెంబర్ 1, 1990) తెలుగు పదాలతో శివతాండవం ఆడించిన కవి. ఇంత హాయలుగా గేయం సాగడానికి వారికి తప్పక సంగీత పరిజ్ఞానం ఉండాల్సిందే. నిజానికి సంగీతం, సాహిత్యం మూర్తీభవించిన వ్యక్తిత్వం ఆయనది. ఆయన పలుకు పలుకులో మధురిమ ఒలుకుతుంది. ఆధునిక మహాకావ్యంగా పలువురు పండితులు అభివర్ణించే శివతాండవ కావ్యం యొక్క సృ‌ష్టికర్త, తెలుగు సాహితీకారులలో అగ్రగణ్యుడు, బహుబాషా కోవిదుడు వుట్టపర్తి నారాయణాచార్యులు. నారాయణాచార్య విరచితమైన ఆ కావ్యం చదువుతున్నంతసేపూ గుక్క తిప్పుకోనీయదు. కనురెప్ప వాల్చనీయదు. ఆ కావ్యంలో ఆయన సాధించిన లయాత్మక సౌందర్యం అనితరసాధ్యం. అందుకే ఆ కావ్యాన్ని ఆధునిక మహాకావ్యంగా పలువురు పండితులు అభివర్ణిస్తారు.

ముత్తుస్వామి దీక్షితార్



ముత్తుస్వామి దీక్షితర్ కర్ణాటక సంగీతత్రయంలో ఒకరైన వాగ్గేయ కారుడు. వాతాపి గణపతిం భజే అన్న కీర్తన వినని వారుండరంటే అది అతిశయోక్తి కాదేమో. అది ఆయన రచించినది. రామ స్వామి దీక్షితర్, సుబ్బలక్ష్మి అంబాళ్ పుణ్యదంపతుల సంతానంగా 1775లో పుట్టాడు. తనతండ్రి వద్ద తెలుగు, సంస్కృతంతో పాటు శాస్త్రీయ సంగీతాన్ని కూడా ఈయన అభ్యసించాడు. సంగీతంపై వెలువడిన వెంకటామఖి సుప్రసిద్ధ గ్రంథం చతుర్‌దండి ప్రకాశికైను అధ్యయనం చేశాడు. కావలసిన మేరకు మన ధర్మ గ్రంథాల పరమైన జ్ఞానాన్ని కూడా సంపాదించగలిగాడు. వారణాసిలో ఉన్నప్పుడు ముత్తుస్వామి ఉత్తరదేశపు సంగీతమైన హిందూస్తానీ కూడా నేర్చుకున్నాడు. శ్రీనాథాధి గరు గుహోజయతి అనే మాటలతో ప్రారంభమయ్యే తొలి కీర్తనను ఇతడు ప్రథమా విభక్త్యంతంగా సంస్కృతంలో రచించి రాగం కూర్చాడు. తిరుత్తణిలో వెలసిన శివుడి కుమారుడైన మురుగ భగవానుడి భక్తిపారవశ్యంలో లీనమైనప్పుడుపై సంకీర్తనను అతడు రచించాడు. తరువాత ప్రథమా విభక్తి మొదలుకొని సంబోధనావిభక్తి వరకుకల ఏడు విభక్తులతో ఏడు కీర్తనలు రచించాడు.

డేటా లూటీ



–డా. డి.వి.జి.శంకరరావు,
మాజీ ఎంపీ, పార్వతీపురం.

సామాజిక మాధ్యమం ఫేస్ బుక్ ద్వారా 5కోట్ల మంది వ్యక్తిగత వివరాలు,వారి అనుమతితో నిమిత్తం లేకుండా వ్యాపారావసరాలకు వినియోగించబడ్డాయని తెలిసి రావడం ఆశ్చర్యకరం కాని విషయం.ఆ సంస్థ అధినేత అందుకు పశ్చాతాపం తెలియజెయ్య డం మంచిదే



కానీ, మళ్ళీ ఇలాంటి తప్పు జరగదని గ్యారెంటీ అయితే లేదు. ఇంకోసారి ఇంకో సంస్థ ద్వారా ఇలాంటి పనే జరగ డానికి అవకాశాలు పుష్కలం.అవి అడ్డుకొనే మార్గాలు కూడా ప్రస్తు తం ఏ ప్రభుత్వం దగ్గరా లేనట్టే. డిజిటల్ సాంకేతికత పెరిగి ఎన్ని సౌలభ్యాలను చేకూర్చిందో, అంతకు మించి మనిషి గోప్యతని రోడ్డున పడేసింది. ఇప్పుడంతా బహిరంగమే.అయితే ఆ సమాచారా న్ని అనైతికంగా వ్యాపారానికో, ప్రలోభపెట్టడానికో,అడ్డ దారిలో ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేయడానికో వినియోగించడం నమ్మక ద్రోహం.ఉచిత యాప్ లను ఎరవేసి బదులుగా సమాచాంమంతా లాగడం మామూలైపో యింది.కేంబ్రిడ్జి అనాలిటికా లాంటి సంస్థలు వివిధ దేశాల్లో ఎన్నికల్ని ప్రభావితం చేశామని చెప్పుకోఎడమే కాదు,అటు ఉచితంగా వ్యక్తిగత సమాచారాన్ని పొంది,ఇటు మార్కెట్‌కి అమ్మి సొమ్ముచేసుకొంటున్నాయి.ఇప్పుడీ ఉదంతాలు ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలి డిజిటల్ ప్లాట్ ఫారంలో సమాచార తస్కరణ జరగకుండా పటిష్ట రక్షణ చర్యలు,జరిగితే తగు శిక్షలుండేలా వ్యవస్థని కాలానుగుణంగా తీర్చిదిద్దుకోవాలి.

(ఆధార్ సంస్థ ముఖ్య అధికారి మాట్లాడుతూ ‘తమది పటిష్టమైన వ్యవస్థ. దాన్ని చొరబడి,ఛేదించడానికి– ఒక అత్యాధునిక కంప్యూటర్ వాడినా సరే– కొన్ని కోట్ల సంవత్సరాలు పడతా’యని సుప్రీం కోర్టుకి చెప్పారు.అయితే ఆ సమాచారం దొంగిలించడానికి క్షణం పట్టదన్న విషయం ఆయన చెప్పలేదు.ఆవిషయాన్ని ఆమధ్య ఒక పత్రిక ఆధారాలతో సహా బయటపెట్టింది కూడా.ప్రజలకు అభూతకల్పనలు కాదు.. వాస్తవాలు తెలియాలి.)

స్పీకర్‌గారూ! ఇదేం తీరు!!

- నేటికీ చర్చకు రాని ఆంధ్ర సభ్యుల అవిశ్వాసం
- నినాదాల మాటున పలు తీర్మానాలకు ఆమోదం
- ఉద్దేశ పూర్వకంగా టిఆర్ఎస్ , అన్నాడిఎంకెల నినాదాలు
- వారికి హామీ ఇచ్చే ఆస్కారం ఉన్నా పట్టని ప్రభుత్వం
- వాయిదాల పర్వంతో అవిశ్వాసం చర్చ హుళక్కేనా?



విరాజిత ,9700747280

దేశంలో అత్యంత పవిత్రమైన దేవాలయంగా భావించేది పార్లమెంట్. ఎందుకంటే?దేశ ప్రజల భవిష్యత్తు అక్కడే నిర్మాణం చేస్తారు. మరి ఆ దేవాలయాన్ని నడిపే స్పీకర్ నిజంగా నిస్పక్షిపతంగా వ్యవహరిస్తున్నారా? లేదు ఎప్పటికీ అలా జరగదు ఎందుకంటే మనది అతిపెద్ద స్వతంత్ర దేశం కదా ! అందుకే ఎవరి స్వాత్రంతం వారిదే దేశంతో అవసరం లేదు ప్రభుత్వాలకు తొత్తులుగా స్పీకర్ వ్యవస్థ ఏనాడో దిగజారిపోయింది. అసలు స్పీకర్ ను ఎలా ఎన్నుకుంటున్నారు? లోకసభ ఎంపిగా గెలిచిన వారిలో ఒక్కరిని స్పీకర్ గా అందరూ కలిసి నిర్ణయించుకొని తొలుత ప్రోటెం స్పీకర్ గా ఒకరు వ్యవహరించి అంటే తాత్కాలిక స్పీకర్ అనమాట ఆయన స్పీకర్ చేత ప్రమాణ స్వీకారం చేయిస్తారు. తర్వాత సభ్యులంతా స్పీకర్ పై అభినంద తీర్మానం ప్రవేశ పెట్టి స్పీకర్‌కి అభినందనలు తెలువుతారు.నిజానికి స్పీకర్‌ని లోకసభలో ప్రభుత్వం ఏర్పాటు చేసే పార్టీవారు ఎన్నుకుంటారు. ఇక్కడే సమస్య మొదలౌతుంది. ఒక పార్టి చేత ఎన్నిక కాబడిన స్పీకర్ వారికీ తొత్తులుగా వ్యవహరించి ప్రభుత్వ పక్షాన నిలబడటం చూసి దేశం సిగ్గుపడుతోంది. ఇంతవరకు ఏ ఒక్క స్పీకర్ స్వతంత్రంగా వ్యవహరించిన దాకలాలు చాలా తక్కువే అనుకోవాలి. స్పీకర్ ఎలా వ్యవహరించాలన్నది నియమ నిబంధనలు, విధివిధానాలు కూడా ఉన్నాయి. దీనికి తోడూ సభ్యుల ప్రవర్తనను నిర్దేశిస్తూ ప్రవర్తనా నియమావళి ఉంటుంది. వివిధ అంశాలకు సమయం కేటాయింపు కొరకు బిజినెస్ ఎడ్వైజరీ కౌన్సిల్ కూడా ఉంటుంది. కాని నేడు ఆ కౌన్సిల్ కూడా పెద్దగా పనిచేయదు ఎందుకంటే ? అందులో పూర్తిగా ప్రభుత్వంలోని మంత్రులదే పైచెయ్యి వారు ఎలా అంటే అలానే సాగుతుంది. ఆరోజు కాంగ్రెస్ కూటమి మొదటి సారిగా ఒక మహిళకు స్పీకర్ గా అవకాశం ఇచ్చారు. దానిని కొనసాగిస్తూ నేటి బిజెపి ప్రభుత్వం కూడా ప్రస్తుత 16 లోక్ సభ స్పీకర్ గా భారతీయ జనతా పార్టీ తరవునా సుమిత్రా మహాజన్ గారిని ఎన్నుకున్నారు. కనీసం మహిలలైన ఆ స్థానానికి వన్నె తెచ్చారా అంటే అది లేదు ? దానికి నేడు పార్లమెంట్ లో జరుగుతున్నా పరిణామాలే ప్రత్యక్ష సాక్ష్యం.గత కొద్దిరోజులుగా లోక్‌సభ, రాజ్యసభలో ఒకే రకమైన పరిస్థితులు కన్పిస్తున్నాయి.కేంద్రంపై టిడిపి, వైసీపీలు ఇచ్చిన అవిశ్వాస తీర్మానంపై నోటీసులపై చర్చ జరగకుండానే పార్లమెంట్ ఉభయ సభలు పదే పదే వాయిదా పడుతునే వస్తున్నాయి. సభలో టిఆర్ఎస్, అన్నాడిఎంకె సభ్యులు ఆందోళనకు దిగుతున్న నిలువరించే యత్నం జరగటం లేదు. రిజర్వేషన్ల విషయమై టిఆర్ఎస్, కావేరీ బోర్డు ఏర్పాటు విషయమై అన్నాడిఎంకె నేతలు ఆందోళనకు దిగితే, వారికి కనీస హామీ ఇచ్చి కూర్చోబెట్టే అవకాశాలున్నటికీ ఉద్దేశ పూర్వకంగానే సభ వాయిదాలు పడుతోందన్నది వాస్తవం తెలుగు ప్రజలు గమనిస్తునే ఉన్నారు. ఎన్.డి.ఎ పాలనలో తొలిసారి ప్రవేశపెడుతున్న అవిశ్వాస తీర్మానంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని లోకసభ స్పీకర్ సుమిత్ర మహాజన్ తెలిపారు.లోకసభ సమావేశాలు ప్రారంభమైన మార్చి 5 వ తేది నుంచి సభా వ్యవహారాలు సక్రమంగా జరగకపోవడం వల్ల వెంటనే అవిశ్వాసంపై నిర్ణయం తీసుకోలేక పోతున్నట్లు స్పీకర్ తెలిపారు. నిత్యం సభలో ఏదోక పార్టీ నిరసన వ్యక్తం చేస్తూ గందరగోళం సృష్టిస్తున్నందు వల్ల సభ ఆర్డర్‌లో లేదన్నారు. అవిశ్వాస తీర్మానంపై చర్చకు అనుమతి ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు వివరించారు.. అయితే సభ సజావుగా జరిగితేనే అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టగలమని పేర్కొన్నారు. ఇలాగే గందరగోళ పరిస్థితులు నెలకొంటే తీర్మానాలను తీసుకురాలేమని స్పష్టం చేశారు. అవిశ్వాస తీర్మానం మన తెలుగు వారు పెట్టడం సభలో సభ్యులు ఆర్డర్ లో లేరని వాయిదా వేయడం చూస్తె ఇదేనా మన పార్లమెంట్ ఇందుకేనా ఎందఱో మహాను భావు లు త్యాగాలు చేసింది అని కన్నీరు వస్తోంది. బిల్లులు ఆమోదించడానికి సభ యొక్క ఆర్డర్ అవసరం లేదు కానీ స్పీకర్ గారు అవిశ్వాస తీర్మానం కోసం సాకు లు చెప్పే తీరును చూస్తే చాలా భాదేస్తుంది. స్పీకర్, రాష్ట్రపతి,గవర్నర్, ఇలాంటి పదవులలో ఉన్న వారు కూడా దేశం గురించి ప్రజల ఆకాంక్షల గురించి పట్టించుకోకపోతే ఇంకా ఆ స్థానం ఒక్క విలువ రోజురోజుకి దిగజారుతూనే ఉంటుం ది. అందుకే ఆనాడు మన అన్న ఎన్టిఆర్ గారు గవర్నర్ వ్యవస్థ అవసరం లేదు ప్రజల సొమ్ము వృధా అని అన్నా రు. నేడు గవర్నర్లు రాష్ట్ర ప్రభుత్వాల తొత్తులుగా ఉండటం చూస్తే నిజమే అనిపిస్తుంది. ఏది ఏమైనా రాజకీయ పదవులు వేరు రాజ్యాంగ పదవులు వేరు అని ఆ స్థానాలలో ఉండే వారు అర్థం చేసుకోని మసులుకుంటే ప్రజలకు మేలు చేసిన వారౌతారు.

ఇకపోతే రాజ్యాంగా పదవి కాకపోయినా స్పీకర్ కూడా దేశ ప్రజల గురించి అలోచించి కొన్ని అయినా స్వతంత్ర నిర్ణయాలు తీసుకోకపోతే రాను రాను పార్లమెంట్ పై ప్రజలకు నమ్మకం పోతుంది. ప్రపంచలో మన పార్లమెంట్ వ్యవస్థపై మంచి అభిప్రాయం కూడా కోల్పోయే ప్రమాదం ఉంది. నిజానికి రాష్ట్రపతి ఒక రబ్బరు స్టాంప్ అని నానుడి ఉంది. చాలా మంది రాష్ట్రపతులు దీనిని నిజం చేశారు కూడా. కాని ప్రజల రాష్ట్రపతి అనిపించుకున్నది ఒక అబ్దుల్ కలాం గారు మాత్రమే. ఇప్ప టినుండి అయినా స్పీకర్ స్వచ్ఛందంగా ప్రజల గురించి ఆలోచించాలి ప్రజలు కోరిందే నిర్ణయించాలి లేదంటే పార్లమెంట్ పై నమ్మకం పెట్టుకున్న ఎంతోమందిని ముంచేసినట్లే.



రిలయన్స్ జియో దూకుడు

న్యూఢిల్లీ: ఉచిత కాల్స్‌తో టెలికాం రంగంలో సంచలనం సృష్టించింది రిలయన్స్ జియో. అతి తక్కువ కాలంలోనే 10కోట్ల మంది వినియోగదారులను సొంతం చేసుకుంది. తాజాగా ఈ ఏడాది జనవరిలో 8.3మిలియన్ల మంది కొత్తగా జియో కనెక్షన్ తీసుకున్నట్లు టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) వెల్లడించింది. దీంతో టెలికాం మార్కెట్‌లో 14శాతం వాటా జియో సొంతమైంది. ఇదే సమయంలో భారతీ ఎయిర్‌టెల్ 1.5మిలియన్లు, వొడాఫోన్ 1.28మిలియన్లు, ఐడియా సెల్యులార్ 1.14 మిలియన్ల మంది కొత్త వినియోగదారులు వచ్చి చేరారు.


మార్కెట్‌లో జియో వాటా స్థిరంగా కొనసాగడమే కాకుండా వృద్ధి దిశగా అడుగులు వేస్తోంది. గతేడాది సెప్టెంబరులో 11.72శాతంగా ఉన్న జియో మార్కెట్ షేర్ జనవరి నాటికి 14.62శాతానికి చేరినట్లు ట్రాయ్ పేర్కొంది. అయితే అత్యధిక మంది వినియోగదారులు కలిగిన నెట్‌వర్క్‌గా ఎయిర్‌టెల్ తొలిస్థానంలో కొనసాగుతోంది. భారతీ ఎయిర్‌టెల్‌కు దేశవ్యాప్తంగా 291.61 మిలియన్ల మంది కస్టమర్లు ఉన్నారు. ఆ తర్వాతి స్థానంలో వొడాఫోన్‌కు 213.81 మిలియన్లు, ఐడియా 197.64 మిలియన్లతో రెండు, మూడు స్థానాల్లో ఉండగా, 168.39 మిలియన్ల యూజర్లతో జియో నాలుగో స్థానంలో ఉంది. ప్రభుత్వ రంగ బీఎస్ఎన్ఎల్‌కు 0.39 మిలియన్ల యూజర్లు మాత్రమే ఉన్నారు. జనవరిలో బీఎస్ఎన్ఎల్ మార్కెట్ వాటా 9.4శాతంగా ఉంది.

బిజినెస్

23-3-2018 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్		& నిఫ్టీ	
ఆరంభం	32,818.22	ఆరంభం	9,968.80
గరిష్ఠం	33,067.24	గరిష్ఠం	10,021.35
కనిష్ఠం	32,731.63	కనిష్ఠం	9,954.90
ముగింపు	**32,596.54**	ముగింపు	**9,998.05**
మార్పు (పా)	-409.73	మార్పు (పా)	-116.70
మార్పు (శా)	-1.24	మార్పు (శా)	-1.40

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	10,457.25	-120.77	-1.14
S&P BSE SENSEX Next 50	32,364.68	-300.79	-0.92
S&P BSE 100	10,368.33	-116.08	-1.11
S&P BSE Bharat 22 Index	3,402.23	-48.46	-1.40

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
IBVENTUREPP	92.75	+6.35	+7.35
HCC	25.10	+1.20	+5.02
VIDEOIND	13.71	+0.65	+4.98
DISHTV	69.90	+2.85	+4.25
ASTRAL	866.40	+25.80	+3.07

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
UNIONBANK	86.85	-7.85	-8.29
SYNDIBANK	53.80	-4.30	-7.40
FORTIS	143.45	-11.05	-7.15
SAIL	68.85	-4.85	-6.58
JAICORPLTD	128.25	-8.90	-6.49

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
PEL	2398.70	64.71	261487
AXISBANK	501.00	56.65	1120645
TATASTEEL	566.60	52.99	942198
HEG	3200.55	50.69	160541
HEROMOTOCO	3414.65	50.05	147091

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	65.1333	యూరో	80.3354
యన్	62.1300	పౌండ్	91.9552

ట్రంప్ దెబ్బకు భారీగా పతనమైన మార్కెట్లు

● చైనా దిగుమతులపై ట్రంప్ ఆంక్షలు ● వాణిజ్య యుద్ధానికి దారి తీయవచ్చనే భయాందోళనలలో ఇన్వెస్టర్లు ● 410 పాయింట్లు పతనమైన సెన్సెక్స్ ● చైనా వస్తువులతో అమెరికాలో 20 లక్షల ఉద్యోగాలు పోయాయి: వైట్ హౌస్ ● 370 బిలియన్ డాలర్లకు వాణిజ్య లోటు ● ప్రతి బిలియన్ డాలర్లకు 6,000 ఉద్యోగాల నష్టం ● చైనా అనైతిక వాణిజ్య విధానాలను అనుసరిస్తోందన్న వైట్ హౌస్



న్యూఢిల్లీ: చైనా దిగుమతులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన వాణిజ్య ఆంక్షల నేపథ్యంలో ఇన్వెస్టర్లు భయాందోళనలకు గురవుతున్నారు. ప్రపంచ వాణిజ్య యుద్ధానికి ఇది దారి తీయవచ్చని భయపడుతున్నారు. దీని ప్రభావంతో అమెరికా, ఐరోపా మార్కెట్లు డీలాపడ్డాయి. దీని ప్రభావం మన మార్కెట్లపై కూడా పడింది. దీంతో, ఈ రోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 410 పాయింట్లు పతనమై 32,597కు పడిపోయింది. నిఫ్టీ 117 పాయింట్లు కోల్పోయి 9,998కి దిగజారింది. బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్‌గా, హిందుస్థాన్ కన్ స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ (5.02%), వీడియోకాన్ ఇండస్ట్రీస్ (4.98%), డిష్ టీవీ (4.25%), ఎల్ అండ్ టీ టెక్నాలజీ సర్వీసెస్ (3.39%), సద్భావ్ ఇంజినీరింగ్ (2.38%) తదితర కంపెనీలుండగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (-8.29%), సిండికేట్ బ్యాంక్ (-7.40%), ఫోర్టిస్ హెల్త్ కేర్ (-7.15%), సెయిల్ (-6.58%), జై కార్పొరేషన్ (-6.49%) తదితర కంపెనీలు నష్టపోయాయి.

అమెరికా-చైనా మధ్య నెలకొన్న ట్రేడ్ వార్ ఆందోళనలతో దేశీయ స్టాక్ మార్కెట్లు కుదేలయ్యాయి. ప్రారంభంలోనే భారీగా నష్టపోయిన మార్కెట్లు, అమ్మకాల ఒత్తిడితో పడుతూ లేస్తూ.. చివరికి కూడా భారీ నష్టాలతోనే ముగిశాయి. దాదాపు అన్ని రంగాల షేర్లు నీరసించగా.. చైనా స్టీల్, అల్యూమినియం ఉత్పత్తులపై అమెరికా దిగుమతి సుంకం విధించడంతో మెటల్ సెక్టార్ భారీగా నష్టపోయింది. దాంతో పాటు అమ్మకాల తీవ్రతతో పీఎస్‌యూ బ్యాంక్స్ కూడా టాప్ లూజర్‌గా నష్టాల్లోనే కొనసాగింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ సుమారు 300 పాయింట్లు కిందకి పడిపోయాయి. యాక్సిస్ బ్యాంకు, ఎస్‌బీఐ, వేదంత, హిందాల్కో, టాటా స్టీల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎల్ అండ్ టీ, మారుతీ సుజుకీ 5 శాతం వరకు నష్టపోయాయి. వీటితో పాటు యూనియన్ బ్యాంకు, ఐడీబీఐ బ్యాంకు, బ్యాంకు ఆఫ్ ఇండియా, ఆంధ్రా బ్యాంకు, ఓబీసీ, అలహాబాద్ బ్యాంకు, జై ప్రకాశ్ అసోసియేట్స్, సెయిల్, ఎంఎంటీసీ, అదానీ ఎంటర్‌ప్రైజస్, బజాజ్ హిందుస్తాన్, ఫోర్టిస్ హెల్త్‌కేర్‌లు కూడా నష్టాలోనే నడిచాయి. అయితే హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ 2.5 శాతం ర్యాలీ జరుపగా.. టెక్ మహీంద్రా 0.5 శాతం లాభపడింది.

అమెరికా విధించిన స్టీల్, అల్యూమినియం దిగుమతుల సుంకానికి బదులుగా.. చైనా కూడా ప్రతీకారం తీర్చుకోబోతోంది. అమెరికా నుంచి దిగుమతి అయ్యే డ్రై ఫ్రూట్స్, వైన్, స్టీల్ పైప్స్‌లపై 15శాతం, పంది మాంసం ఉత్పత్తులపై 25 శాతం సుంకం, రీసైకిల్ చేసిన అల్యూమినియంపై సుంకాలను చైనా పరిశీలిస్తోందని ఆ దేశ వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. దీంతో అమెరికా-చైనాల మధ్య ట్రేడ్ వార్ ఆందోళనలు నెలకొన్నాయి.

కాగా, చైనా చౌక ఉత్పత్తులు అమెరికాను కలవరపెడుతున్నాయి. అందుకే చైనా ఉత్పత్తులపై అమెరికా భారీ సుంకాలకు తెరతీసింది. చైనాతో అమెరికా వాణిజ్య లోటు 370 బిలియన్ డాలర్లకు చేరినట్టు అమెరికా అధ్యక్ష కార్యాలయం తెలిపింది. దీంతో చైనా నుంచి దిగుమతి అవుతున్న 60 బిలియన్ డాలర్ల ఉత్పత్తులపై పన్నులను సమం చేయాలని అధ్యక్షుడు ట్రంప్ అధికారులను ఆదేశించారు. కేవలం చైనా దిగుమతుల కారణంగా దేశంలో వేలాది పరిశ్రమలు మూతపడి, 20 లక్షల ఉద్యోగాలు తగ్గిపోయినట్టు అమెరికా ఆరోపిస్తోంది. చైనా అనైతిక వాణిజ్య విధానాలను అనుసరిస్తోందంటూ విమర్శలు గుప్పించింది. ప్రతీ బిలియన్ డాలర్ల వాణిజ్య లోటు ఫలితం 6,000 ఉద్యోగాల నష్టం. ఓ అంచనా మేరకు దీనివల్ల చైనాలో 2 మిలియన్ (20లక్షలు) ఉద్యోగాలు పెరగ్గా, అమెరికాలో ఆ మేరకు తగ్గాయి అని అధ్యక్ష కార్యాలయం తెలిపింది

వీకోకు ఐకనిక్ బ్రాండ్ ఆఫ్ ది ఇయర్ అవార్డు



ముంబై: ప్రముఖ వీకో ల్యాబొరేటరీస్ తాజాగా ఆయుర్వేద విభాగంలో ఐకానిక్ బ్రాండ్ ఆఫ్ ది ఇయర్ అవార్డును అందుకుంది. హెర్బల్ ప్రొడక్ట్ కేటగిరీ ఆధారిత మీడియా ప్రకటనల విభాగంలో వీకో ముందుంది. ఇండియన్ సెంటర్ ఫర్ రీసెర్చ్ అండ్ ప్రొమోషన్(ఐసీఆర్‌పీ) నిర్వహించి సర్వేలో వీకో ల్యాబొరేటరీస్ మొత్తం 5 వేల బ్రాండ్లకు సంబంధించిన ప్రకటనలలో అగ్రగామిగా ఉందని తేలింది. లింక్డ్ ఇన్, యూట్యూబ్, ఫేస్‌బుక్ మొదలైన సోషల్ మీడియా ప్రచార విభాగంలో వీకో అగ్రగామిగా ఉంది. ఈ సందర్భంగా వీకో ల్యాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ సంజీవ్ పెంథార్కర్ మాట్లాడుతూ సంస్థ ఐకానిక్ బ్రాండ్‌గా ఎంపికకావడం మా బాధ్యతను మరింత పెంచిందన్నారు. వినియోగారులకు ఉత్తమ సేవలు అందించడంలో సంస్థ ముందుంటుందని పేర్కొన్నారు.

ఎన్ఎండీసీ ఆధ్వర్యంలో స్వచ్ఛత సదస్సు




హైదరాబాద్: ఎన్ఎండీసీ ఆర్ అండ్ డీ జీరో వేస్ట్ థీమ్‌తో స్వచ్ఛతా పక్వాడా సదస్సును నిర్వహించింది. ఈ సదస్సును ఎన్ఎండీసీ డైరెక్టర్(టెక్నికల్) ఎన్‌కే నందా ప్రారంభించగా, ఆర్ఆర్ఎల్ మాజీ డైరెక్టర్ డాక్టర్ టీ సి రావు, ఆర్ అండ్ డీ సెంటర్ హెడ్ శ్రీ రాజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ ఎన్‌కే నందా ప్రారంభోపన్యాసాన్ని చేశారు. వ్యర్థ పదార్థాల నిర్మూలనకు అందరూ నడుంబిగించాలని పిలుపునిచ్చారు. వేస్టేజీని రీసైక్లింగ్ ద్వారా ఉపయుక్తంగా తీర్చిదిద్దవచ్చన్నారు. సదస్సులో డాక్టర్ టీసీ రావు మాట్లాడుతూ వ్యర్థాలను తిరిగి మరో రూపంలో వినియోగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సదస్సులో పాల్గొన్న పలువురు వక్తలు తమ అభిప్రాయాలు తెలిపారు.

తినడానికి తిండే లేనప్పుడు ఇక గోప్యత హక్కుపై ప్రశ్నకు చోటేది?

ఆధార్‌ను సమర్థించుకున్న కేంద్రం

● ఆధార్‌తో ఆహారం, సబ్సిడీలు నేరుగా పేదలకు ● నిధుల దోపిడీకి అడ్డుకట్ట ● ఆధార్ డేటా పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకున్నాం ● సుప్రీంకోర్టుకు తెలిపిన అటార్నీ జనరల్ వేణుగోపాల్



న్యూఢిల్లీ: ఆధార్‌ను అన్ని సంక్షేమ పథకాలకు, పెట్టుబడులకు అనుసంధానించడాన్ని కేంద్ర ప్రభుత్వం సమర్థించుకుంది. అయితే, పౌరులకు సంబంధించిన సమస్త సమాచారంతో కూడిన ఆధార్‌ను ఈ విధంగా వినియోగించడం అన్నది గోప్యత హక్కుకు (రైట్ టు ప్రైవసీ) భంగకరమంటూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. విచారణలో భాగంగా కేంద్రం విధానాన్ని అటార్నీ జనరల్ కె.కె.వేణుగోపాల్ సమర్థించుకునేలా ఈ రోజు వాదనలు వినిపించారు. ఆహార పదార్థాలు, ఇతర సబ్సిడీలు నేరుగా పేదలకు చేరేందుకు ఆధార్ వీలు కల్పిస్తుంది. సంక్షేమ నిధుల దోపిడీని అడ్డుకుంటుంది. జీవించే హక్కు అన్నది కేవలం జంతువుల ఉనికికి సంబంధించినది కాదు. గౌరవంగా, జీవనోపాధితో జీవించే హక్కు. ఒకవేళ తినడానికి ఆహారం, ఉండడానికి ఇల్లు అంటూ లేకపోతే ప్రజల గోప్యత ప్రశ్నకు చోటేది? అంటూ అటార్నీ జనరల్ వేణుగోపాల్ వాదించారు. ఆధార్ డేటా పరిరక్షణకు ఎన్నో చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు.

విలీనంతో స్కేఫ్లర్ ఇండియా మరింత బలోపేతం

SCHAEFFLER

న్యూఢిల్లీ: స్కేఫ్లర్ ఇండియా లిమిటెడ్ ఇటీవల సంస్థాగతంగా ఉన్న వాటాదారులు, రుణదాతల ఓటింగ్ మేరకు ఐఎన్ఎ బేరింగ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, లక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు స్కేఫ్లర్ ఇండియా లిమిటెడ్‌లో విలీనమయ్యాయి. ముంబైలో ఇటీవల జరిగిన సమావేశంలో ఈ మేరకు బోర్డు డైరెక్టర్లు నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా స్కేఫ్లర్ ఇండియా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ధర్మేష్ అరోరా మాట్లాడుతూ ఈ విలీనానికి సహకరించిన వాటాదారులు, రుణదాతలకు ధన్యవాదాలు. ఈ విలీనంతో వినియోగదారులకు మరింత ఉత్తమ సేవలు అందుతాయని తెలిపారు. అలాగే ఈ విలీనంతో ఆదాయం రూ.4 వేల కోట్లకు చేరుకుంటుందని, అలాగే ఉద్యోగుల సంఖ్య 3 వేలకు చేరుతుందని పేర్కొన్నారు.

ఎపిస్ ఇండియా ప్రొడక్ట్ బాస్కెట్‌లో ఖర్జూరాలు



ముంబై: ప్రముఖ పోషకాహార ఉత్పత్తులను మార్కెట్‌కు అందించే ఎపిస్ ఇండియా తాజాగా రెండు వెరైటీలలో ఎపిస్ అరేబియన్ పెరల్ పేరిట అత్యంత నాణ్యమైన ఖర్జూరాలను ప్రవేశపెట్టింది. ఇప్పటికే ఎపిస్ ఇండియా తేనే, బేకరీ ఉత్పత్తులను మార్కెట్‌లోకి తీసుకువస్తోంది. తాజాగా ఎపిస్ ఇండియా ఖర్జూరాలు 500 గ్రాములు, 250 గ్రాముల ప్యాకేజీలలో లభిస్తాయని సంస్థ తెలిపింది. ఇవి దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రిటైల్ షోరూంలలో లభిస్తాయని, ఆన్‌లైన్ లోనూ లభ్యమవుతాయని పేర్కొంది. కాగా ఖర్జూర్లాలో పుష్కలంగా ఉండే వివిధ రకాల మినరల్స్, విటమిన్స్, ఫైబర్ ఆరోగ్యానికి ఎంతో మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. అలాగే ఖర్జూర్లాలో హల్తీ ఫ్యాట్, క్యాల్షియం, సల్ఫర్, పొటాషియం, ఫాస్పరస్, మాంగనీస్, కాపర్, మెగ్నీషియం మొదలైనవి ఉన్నాయని తేలింది. ఇవి చక్కని ఆరోగ్యానికి దోహదపడతాయి.

ఒంగోలులో హెచ్‌డీఎఫ్‌సీ నూతన కార్యాలయం



ఒంగోలు: భారతదేశపు ప్రీమియర్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ, హెచ్‌డీఎఫ్‌సీ లిమిటెడ్ తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో తమ ఉనికిని పటిష్టం చేసుకుంటూ ఒంగోలులో నూతన కార్యాలయం ప్రారంభించింది. ఈ కార్యాలయం ఆంధ్రప్రదేశ్‌లో పదవది. హెచ్‌డీఎఫ్‌సీ ఈ నూతన కార్యాలయం ద్వారా ఒంగోలు, చీరాల, అద్దంకి, మార్టూర్, టంగుటూరు, కందుకూరు, చీమకుర్తి చుట్టుపక్కల ప్రాంతాల్లోనివినియోగదారులకు ఇంటిని కొనుగోలు చేయడానికి అనువుగా గృహ ఋణాలను పొందడాన్ని మరింత సౌకర్యవంతం చేస్తుంది. అందరికీ అందుబాటులో ఉండటంతోపాటుగా వినియోగదారుల సౌకర్యానికి అత్యుత్తమ ప్రాధాన్యతను అందించడాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ నూతన ప్రాంగణాన్ని ప్రారంభించింది.

కామెడ్‌కే - యునిగేజ్ పరీక్షకు యూనివర్శిటీల గుర్తింపు



న్యూఢిల్లీ: కమ్డ్ కే- యునిగేజ్ ఏకీకృత ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షా విధానానికి 150కి మించిన విద్యాసంస్థలు, 25 యూనివర్శిటీలు గుర్తింపు నిచ్చాయని కమ్డ్ కే- యునిగేజ్ సంస్థ నిర్వాహకులు తెలిపారు. లక్ష మందకిపైగా విద్యార్థులకు ఆన్‌లైన్ విధానంలో పరీక్ష నిర్వహిస్తూ దేశంలో అతిపెద్ద బహుళ విశ్వవిద్యాలయాల ప్రైవేట్ ఇంజినీరింగ్ పరీక్షగా ఇది మారింది. ఈ సందర్భంగా ఈరా ఫౌండేషన్ సీఈవో మురళీధర్ మాట్లాడుతూ కామన్ ఎంట్రన్స్ పరీక్షను దేశంలోని వంద ప్రైవేటు యూనివర్శిటీలు, 300 కళాశాలలకు నిర్వహించడమే తమ ధ్యేయమన్నారు. అలాగే 2020 నాటికి ఈ విధంగా 50 వేల ఇంజినీరింగ్ సీట్లను విద్యార్థులకు అందించడమే తమ ధ్యేయమన్నారు.

కార్తీ చిదంబరానికి బెయిల్

● షరతులతో కూడిన బెయిల్ మంజూరు ● విదేశాలకు వెళ్లరాదని ఆదేశం ● కార్తీ తరపున వాదించిన కపిల్ సిబల్, అభిషేక్ మను



న్యూఢిల్లీ: ఐఎన్ఎక్స్ మీడియాలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల మండలి అనుమతులకు సంబంధించిన కేసులో కార్తీ చిదంబరానికి షరతులతో కూడిన బెయిల్‌ను ఢిల్లీ హైకోర్టు మంజూరు చేసింది. షరతుల్లో భాగంగా ఆయన విదేశాలకు వెళ్లరాదని ఆదేశించింది. బెయిల్ మంజూరు కావడంతో సీబీఐ కస్టడీలో ఉన్న కార్తీకి ఊరట లభించినట్టయింది. కాగా, కార్తీ తరవున ప్రముఖ న్యాయవాదులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కపిల్ సిబాల్, అభిషేక్ మను సింఘ్వి తమ వాదనలు వినిపించారు. కాగా, ఇరవై మూడు రోజుల సీబీఐ కస్టడీ అనంతరం బెయిల్ లభించడం గమనార్హం.

యూట్యూబ్‌లో ఆయుధ వీడియోలపై నిషేధం

న్యూయార్క్: ప్రముఖ వీడియో వెబ్‌సైట్ యూట్యూబ్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఆయుధాల తయారీ, అమ్మకాలకు సంబంధించిన వీడియోలను తమ సైట్‌లో నిషేధించాలని నిర్ణయించింది. ఆయుధాల వాడకంతో సమాజంలో చోటుచేసుకుంటున్న తీవ్ర పరిణామాలతో ఆంక్షలను యూట్యూబ్ కఠినతరం చేసింది. గత నెల అమెరికాలోని పార్క్‌లాండ్ స్కూల్‌లో చోటుచేసుకున్న సామూహిక కాల్పుల ద్వాఎష్త్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ సంస్థ తెలిపింది. నాలుగు నెలలుగా ఈ విషయంపై సంస్థ నిపుణులతో చర్చలు జరిపి ఈ నిర్ణయానికి వచ్చినట్లు వెల్లడించింది. ఆయుధాలను ఎలా ఉపయోగించాలో తెలిపే వీడియోలను యూట్యూబ్ ఇదివరకే నిషేధించిన విషయం తెలిసిందే.

హైదరాబాద్‌లో హెచ్‌సీఎహెచ్ సేవలు ప్రారంభం



హైదరాబాద్: దేశంలో అతిపెద్ద హోమ్ హెల్త్ కేర్ సర్వీస్ ప్రొవైడర్ హెల్త్ కేర్ ఎట్ హోమ్(హెచ్‌సీఎహెచ్) తాజాగా హైదరాబాద్ లో తన క్లినికల్ సేవలను ప్రారంభించింది. దీంతో హైదరాబాద్‌వాసులకు సంస్థాగత వైద్యసేవలు మరింత అందుబాటులోకి వస్తాయని హెచ్‌సీఎహెచ్ తెలిపింది. కాగా హెచ్‌సీఎహెచ్ క్రిటినెక్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుని 24 గంటల వైద్యసేవలు అందించేందుకు ఏర్పాట్లు చేసింది. ఆధునిక వైద్య టెక్నాలజీ సాయంతో, అత్యంత నిపుణులైన వైద్యులు బాధితునికి ఇంటివద్దనే అవసరమైన వైద్య సేవలు అందిస్తారని హెచ్‌సీఎహెచ్ తెలిపింది. ఈ సందర్భంగా హెల్త్ కేర్ హోమ్ సహ భాగస్వామి, సీఈవో వివేక్ శ్రీవత్స మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక వైద్య సదుపాయాల కల్పనలో రోగి హాస్పిటల్ బెడ్ అవసరం లేకుండానే వైద్య సేవలు పొందే అవకాశముందని తెలిపారు. ఇటువంటి సదుపాయాన్ని హెచ్‌సీఎహెచ్ ద్వారా పొందవచ్చని తెలిపారు.

కాసవ్, స్పర్శ్ సినిమాలను ప్రదర్శించిన ఫిల్మ్ క్లబ్



హైదరాబాద్: ఫిల్మ్ క్లబ్, ది ప్రోగ్రామ్ ఫర్ ప్రైమరీ ప్రివెన్షన్ ఆఫ్ సెక్స్‌వల్ వయొలెన్స్ ప్రాజెక్ట్ కలసి శుక్రవారం కాసవ్, స్పర్శ్ సినిమాలను ప్రదర్శించాయి. వీటి ప్రదర్శన అనంతరం, రెండు సార్లు జాతీయ అవార్డులు పొందిన, పద్మశ్రీ అవార్డు గ్రహీత, 2002లో జర్మనీ ప్రెసిడెంట్ నుంచి ప్రతిష్ఠాత్మక ది క్రాస్ ఆఫ్ ఆర్డర్ ఆఫ్ మెరిట్ అవార్డు పొందిన డాక్టర్ మోహన్ అగాషి ఒక చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ సినిమాల్లో ప్రముఖంగా ప్రస్తావించిన మానసిక కుంగుబాటు, పిల్లల లైంగిక దుర్వినియోగం వంటి అంశాలను ఈ సందర్భంగా చర్చించారు. కాగా కాసవ్ సినిమాకు దర్శకద్వయం సుమిత్రా భావె, సునీల్ సుక్తాంకర్ దర్శకత్వం వహించారు. భావె సుక్తాంకర్‌ల నిర్మాణ సంస్థతో కలసి మోహన్ అగాషి దీన్ని నిర్మించారు. 64వ నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్‌లో ఈ సినిమా బెస్ట్ ఫీచర్ ఫిల్మ్‌గా నేషనల్ ఫిల్మ్ అవార్డును పొందింది.

మరిన్ని కష్టాల్లోకి ఫేస్‌బుక్

యూజర్ల డేటాను అమ్మేస్తోంది: ఆరోపించిన ట్రంప్ మాజీ వ్యూహకర్త



న్యూయార్క్ : సోషల్ మీడియా దిగ్గజం ఫేస్‌బుక్ రోజురోజుకి తీవ్ర ఇరకాటంలో కూరుకుపోతోంది. ఈ సోషల్ మీడియా దిగ్గజం ప్రజలు డేటాను అమ్మేస్తుందని డొనాల్డ్ ట్రంప్ మాజీ చీఫ్ స్ట్రాటజిస్ట్, కేంబ్రిడ్జ్ అనలిటికా మాజీ వైస్ ప్రెసిడెంట్ స్టీవ్ బన్నొన్ ఆరోపిస్తున్నారు. ఫైనాన్సియల్ టైమ్స్ న్యూస్‌పేపర్ నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. అయితే ఫేస్‌బుక్ నుంచి తీసుకున్న డేటా మైనింగ్ పొలిటికల్ డేటా అనాలిటిక్స్‌లో వాడుతున్నారనే విషయం మాత్రం తనకు తెలియదన్నారు. ఫేస్‌బుక్ మీ వివరాలన్నింటినీ ఉచితంగా తీసుకుంటోంది. భారీ మొత్తంలో మార్జిన్ల కోసం వాటిని విక్రయిస్తోంది. ఈ కారణంతోనే కంపెనీలు ఎక్కువ విలువతో ట్రేడవుతున్నాయి అని బన్నొన్ చెప్పారు. తర్వాత ఆ కంపెనీలు ఆల్గారిథమ్స్ రాసి, ప్రజల జీవితాన్ని నియంత్రిస్తున్నాయని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ కోసం పనిచేసిన కేంబ్రిడ్జ్ అనలిటికా.. కోట్లాది మంది ఫేస్‌బుక్ యూజర్ల వ్యక్తిగత సమాచారాన్ని దుర్వినియోగం చేసిందనే ఆరోపణలు ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నాయి. అయితే అధ్యక్ష ఎన్నికల్లో ఫేస్‌బుక్ డేటాను కొనుగోలు చేసిన స్కీమ్ ఉన్నట్టు తనకు గుర్తులేదన్నారు. కానీ ప్రపంచవ్యాప్తంగా ఫేస్‌బుక్ డేటా విక్రయించబడుతుందని మాత్రం బన్నొన్ నొక్కి చెప్పారు. ఈ స్కాండల్‌పై స్పందించిన ఫేస్‌బుక్ సీఈవో మార్క్ జుకర్‌బర్గ్, తాము తప్పులు చేసినట్టు ఒప్పుకున్నారు. ప్రస్తుతం కేంబ్రిడ్జ్ అనలిటికాపై అమెరికాలో విచారణ కొనసాగుతోంది.

జేడీఏ సాఫ్ట్‌వేర్‌కు ఎడ్జ్ టెక్నాలజీస్ తోడ్పాటు



హైదరాబాద్: ప్రముఖ సప్లయ్ చైన్ అండ్ రిటైల్ సొల్యూషన్ ప్రొవైడర్ జేడీఏ సాఫ్ట్‌వేర్ తాజాగా సంస్థగతంగా వ్యాపారవిస్తరణకు ఎడ్జ్ టెక్నాలజీ సాయం తీసుకుంటున్నట్లు తెలిపింది. జేడీఎస్ సీఈవో గిరీష్ రిషి భారత్‌లోని కంపెనీని సందర్శించి మీడియాకు పలు సంస్థాగత వివరాలు వెల్లడించారు. అత్యాధునిక విధానాలతో సంస్థను మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు ఎడ్జ్ టెక్నాలజీ సేవలు వినియోగించుకుంటున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలోనే గత సంవత్సరం మస్సాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంఐటీ) తో జతకట్టామని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సంస్థ మరింత అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నామని తెలిపారు.

12 రాష్ట్రాల్లో లోకాయుక్తను ఎందుకు నియమించలేదు?



న్యూఢిల్లీ : 12 రాష్ట్రాల్లో లోకాయుక్తను ఎందుకు నియమించలేదని ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులను సుప్రీం కోర్టు ప్రశ్నించింది. జస్టిస్ రంజన్ గగోయ్, జస్టిస్ ఆర్. భానుమతిలతో కూడిన ధర్మాసనం ఈ అంశంపై విచారణ జరిపింది. లోకాయుక్త నియామకంలో రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితి ఏమిటని ఒడిశా ప్రధాన కార్యదర్శిని ధర్మాసనం అడిగింది. అక్కడ లోకాయుక్త నియామకం జరిగిందా లేదా అనే విషయంపై సుప్రీం కోర్టు వద్ద సమాచారం లేదని వెల్లడించింది. లోకాయుక్తను నియమించని 12 రాష్ట్రాలు ఎందుకు నియమించలేదో కారణం తెలియజేయాలని, అలాగే ఎప్పటిలోగా నియమిస్తారో చెప్పాలని ఆదేశించింది. జమ్ము కాశ్మీర్, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, పుదుచ్చేరి, తమిళనాడు, తెలంగాణ, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో లోకాయుక్త నియామకం జరగలేదు. లోక్‌పాల్, లోకాయుక్త చట్టం 2013లోని సెక్షన్ 63 ప్రకారం ప్రతి రాష్ట్రంలో లోకాయుక్తను నియమించాలి. న్యాయవాది, ఢిల్లీకి చెందిన బిజెపి నేత అశ్విన్ కుమార్ ఉపాధ్యాయ పిటిషన్‌పై కోర్టు విచారణ జరుపుతోంది. ఈ పిటిషన్‌లో రాష్ట్రాల్లో లోకాయుక్త సరిగ్గా పని చేయడానికి కావాల్సిన బడ్జెట్ కేటాయింపులు, మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. కొన్ని రాష్ట్రాలు లోకాయుక్తకు ఎలాంటి సదుపాయాలూ కల్పించకుండా బలహీనపరుస్తున్నాయని పిటిషన్‌లో పేర్కొన్నారు.

20 మంది ఆప్ ఎమ్మెల్యేలకు హైకోర్టులో ఊరట!

● 20 మంది ఎమ్మెల్యేలు ఇతర లాభదాయక పదవుల్లో ఉన్నారని ఆరోపణలు ● వారిపై అనర్హత వేటు వేయాలని కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రపతికి సిఫార్సు ● వేటు పడడంతో హైకోర్టును ఆశ్రయించిన ఆప్ ఎమ్మెల్యేలు ● అనర్హత వేటును పక్కనబెట్టిన హైకోర్టు

న్యూఢిల్లీ: లాభదాయక పదవుల వ్యవహారంలో 20 మంది ఆమ్ ఆద్మీ ఎమ్మెల్యేలకు హైకోర్టులో ఊరట లభించింది. సదరు ఆప్ ఎమ్మెల్యేల అనర్హత వేటును హైకోర్టు రద్దు చేసింది. కాగా, ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన 20 మంది ఎమ్మెల్యేలు ఇతర లాభదాయక పదవుల్లో ఉన్నారని పేర్కొంటూ వారిపై అనర్హత వేటు వేయాలని కొన్ని రోజుల క్రితం కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రపతికి సిఫార్సు చేసింది. మొత్తం 21 మంది ఎమ్మెల్యేలపై లాభదాయక పదవుల్లో కొనసాగుతున్నట్టు ఆరోపణలు రాగా, ఒకరు రాజీనామా చేయడంతో వీరి సంఖ్య 20 అయ్యింది. కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రపతికి చేసిన సిఫార్సు ఆమోదం పొందడంతో ఈ 20 మందిపై వేటు పడింది. దీంతో ఈ సిఫార్సును వ్యతిరేకిస్తూ ఆప్ ఎమ్మెల్యేలు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించడంతో శుక్రవారం నాడు వారికి న్యాయస్థానం నుంచి ఊరట కల్పించింది.




సోనియా గాంధీకి అస్వస్థత



సిమ్లా : కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ అస్వస్థతకు లోనయ్యారు. తన కుమార్తె ప్రియాంక వాద్రాతో కలసి ఆమె సిమ్లా పర్యటనకు వెళ్లగా అక్కడ అనారోగ్యం పాలవడంతో గురువారం రాత్రి ఆమెను చండీగఢ్‌కు తరలించారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో సోనియా గాంధీని ఢిల్లీకి తీసుకువెళ్లారు. చండీగఢ్‌లోని ఇందిరా గాంధీ మెడికల్ కాలేజీలో చికిత్సకు సోనియా నిరాకరించడమే కారణమని ఓ అధికారి వెల్లడించారు. దాంతో ఆమెను ఢిల్లీకి తరలించినట్టు చెప్పారు. సోనియా గాంధీ పరిస్థితి నిలకడగానే ఉందని ఇందిరా గాంధీ మెడికల్ కాలేజీ హాస్పిటల్ సూపరింటెండెంట్ రమేష్ చంద్ స్పష్టం చేశారు. సోనియా గాంధీ, తన కుమార్తె ప్రియాంకతో కలసి బుధవారం సిమ్లాకు 13 కిలో మీటర్ల దూరంలో ఉన్న చర్రబా గ్రామాన్ని సందర్శించారు. అక్కడే ప్రియాంకా కాటేజీ నిర్మాణం జరుగుతోంది.

లింగరాజ్ ఆలయంలో నిలిచిన నిత్య సేవలు



భువనేశ్వర్ : ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లోని లింగరాజ్ ఆలయంలో సేవకులు, ఆలయ పాలక కమిటీ అధికారుల మధ్య వివాదం చోటు చేసుకుంది. దీనితో సేవకులు గురువారం ఆలయంలో నిత్య సేవలు నిలిపివేశారు. దేవునికి నైవేద్యం కూడా వండి పెట్టలేదు. గురువారం ఆలయ సేవల్లో ఉన్న సేవకుడు హరిష్ పూజా పండా మీడియాతో మాట్లాడుతూ 2012లో ఆలయంలో నిత్య సేవల్లో జాప్యం జరిగిందని, అప్పట్లో తలెత్తిన వివాదంపై జవాబు చెప్పాలని ఆలయ పాలక కమిటీకి ఫిర్యాదు చేశానని, ఆరేళ్లు గడిచినా ఇంత వరకు జవాబు చెప్పలేదని, ఈ విషయమై ఆలయ పాలన అధికారులను ప్రశ్నించినా ఉపయోగం లేకపోయిందని అన్నారు. దీంతో గురువారం ఉదయం దేవునికి హారతి ఇచ్చిన తరువాత సేవలు నిలిపివేశామని వివరించారు. ఆలయ పాలక కమిటీ కార్యనిర్వహణ అధికారి రాజీబ్ లోచన్ పరిడా మీడియాతో మాట్లాడుతూ, కారణం లేకుండా సేవకుడు హరిష్ పూజా పండా దేవుని నిత్య సేవలు నిలిపివేశారని ఆరోపించారు. ఆయనపై చర్యలు తీసుకుంటామన్నారు. దేవాదాయ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. దేవుని ఉపవాసం ఉంచిన అంశంపై భక్తుల్లో అసంతృప్తి వ్యక్తమైంది. ఆలయంలో అధికారులు, సేవకుల మధ్య వివాదాలు తలెత్తితే సేవలు స్తంభిస్తున్నాయని భక్తులు ఆరోపిస్తూ, ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వారం రోజుల్లో 3.2 లక్షల ఎలుకలను చంపేశారా?

● మాజీ మంత్రి ఆశ్చర్యం ● బడ్జెట్ సమావేశంలో ఎలుకల నిర్మూలనపై చర్చ ● రోజుకు 45,628 ఎలుకలను చంపడం సాధ్యమేనా అని ప్రశ్న ● చంపేసిన వాటిని ఎక్కడ పడేశారో చెప్పాలని డిమాండ్ ● పిల్లులతో సింపుల్‌గా చంపేస్తే పని అయిపోయేదంటూ నవ్వులు పూయించిన మాజీ మంత్రి

ముంబయి : వారంలో ఏకంగా 3.2 లక్షల ఎలుకలను చంపినట్టు రాష్ట్ర ప్రభుత్వం చెప్పడంతో తాను విస్తుపోయినట్టు మహారాష్ట్ర మాజీ మంత్రి ఏక్‌నాథ్ ఖడ్సే పేర్కొన్నారు. గురువారం ఆయన శాసనసభలో మాట్లాడుతూ సచివాలయంలో ఎలుకల నిర్మూలన తీరుపై దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లో 3.2 లక్షల ఎలుకలను చంపడం సాధ్యమయ్యే పనేనా అని నిలదీశారు. కాంట్రాక్టర్ చెప్పిన దానిని బట్టి రోజుకు 45,628 ఎలుకలను, అంటే నిమిషానికి 31 ఎలుకలను చంపడం నమ్మశక్యంగా లేదన్నారు. 2015-16లో బీఎంసీ నగరంలో 6 లక్షల ఎలుకలను చంపిందని గుర్తు చేశారు. కాంట్రాక్టర్‌కు ఒక్కో ఎలుకకు రూ. 1.5 ఇచ్చినట్టు అసెంబ్లీ బయట విలేకరులకు చెప్పారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఖడ్సే మాట్లాడుతూ, 'సచివాలయంలోని ఎలుకలు ఫైళ్లు, కేబుళ్లను కొరికిపారేస్తుండడంతో సాధారణ పరిపాలన విభాగం ఎలుకల నిర్మూలనకు బిడ్లు ఆహ్వానించింది. ఎలుకల నిర్మూలన కోసం వర్క్ ఆర్డర్ పొందిన కాంట్రాక్టర్‌కు ఆరు నెలల సమయం ఇచ్చింది. అయితే, సదరు కాంట్రాక్టర్ ఏడు రోజుల్లే 3.2 లక్షల ఎలుకలను చంపేసినట్టు పేర్కొన్నాడు. కాంట్రాక్టర్ చెప్పిన దానిని బట్టి రోజుకు 45,628 ఎలుకలను చంపితే వాటి బరువు 9,125 కేజీలు ఉంటుందని, వాటిని బయటపడేయడానికి ఓ ట్రక్కు అవసరమవుతుంది' అని పేర్కొన్నారు. అయితే చంపిన ఎలుకలను ఎక్కడ పడేశారో కూడా ఎవరికీ తెలియదని పేర్కొన్నారు. ఎలుకలను చంపేందుకు కాంట్రాక్ట్ ఇవ్వడం కంటే పది పిల్లులతో పని సులభంగా అయిపోయేదని నవ్వులు పూయించారు.



సీఎంకు టీ ఇచ్చిన రోబో



కొచ్చి : ఈ మధ్య రెస్టారెంట్లలో రోబోల సందడి ఎక్కువ అవుతోంది. వ్యాపారం బాగా జరుగుతుందన్న ఉద్దేశంతో రోబోలను సర్వర్లుగా నియమిస్తూ కస్టమర్లను ఆకట్టుకుంటున్నారు. అయితే ఇప్పుడు కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు ఓ రోబో టీ ఇచ్చి సర్‌ప్రైజ్ చేసింది. 22, 23 తేదీలలో కొచ్చిలో ఏర్పాటు చేసిన ఫ్యూచర్ డిజిటల్ సమ్మిట్ కార్యక్రమానికి విజయన్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన రోబో ఒకటి సీఎంకు టీ ఇస్తూ అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ రోబోను అసీమోవ్ రోబోటిక్స్ కంపెనీ తయారుచేసింది. కస్టమర్ల అవసరాలకు తగ్గట్టు ఈ రోబో చకచకా పనులు చేసేస్తుందట. రూపకర్తలు ఈ రోబోను రెస్టారెంట్లలో కాకుండా ఆరోగ్య రంగంలో ప్రయోగించాలని యోచిస్తున్నారు. ఆసుపత్రిలో ఉండే రోగులకు అత్యవసర సమయంలో సాయం చేసేలా శిక్షణ ఇస్తున్నారు.

అసభ్య వ్యాఖ్యలు
కేరళ ప్రొఫెసర్‌పై కేసు



కోజికోడ్ : ముస్లిం యువతులను ఉద్దేశించి అసభ్య వ్యాఖ్యలు చేసిన కేరళ ప్రొఫెసర్ చిక్కుల్లో పడ్డారు. కోజీకోడ్ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసి నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేశారు. కోజీకోడ్‌లోని ఫరూక్ ట్రైనింగ్ కాలేజ్ ప్రొఫెసర్ జౌహర్ మునవ్వీర్ ఈ మధ్య ఓ మీటింగ్‌లో మాట్లాడుతూ, కాలేజీలోని అమ్మాయిలు బుర్ఖాలు ధరించినప్పటికీ ఛాతి భాగాన్ని మాత్రం పూర్తిగా కప్పుకోరని, ఆ భాగాన్ని పుచ్చకాయలా చూపిస్తూ ఆకర్షిస్తుంటారని, ఆపై లెగ్గిన్స్ అంటూ అసభ్యకరమైన వ్యాఖ్యలు చేశారు. దీంతో ఆయనకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పెద్ద ఉద్యమమే నడిచింది. కొందరు మహిళలు నగ్న ఫోటోలను పోస్ట్ చేయగా మరికొందరు పుచ్చకాయలతో వక్షోజాలను కప్పిపుచ్చుకుని వినూత్న రీతిలో నిరసన తెలుపుతూ తమ ఫోటోలను షేర్ చేశారు. భారతీయ మహిళలకు సరిపడ బట్టలు ఏమిటో చెప్పండి అంటూ జౌహర్‌పై విమర్శలు గుప్పించారు. కాగా, అమృత అనే యువతి ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు అధ్యాపకుడిపై కేసు నమోదు చేసి, వారెంట్ జారీ చేశారు. ఇది ఇలా ఉంటే ప్రొఫెసర్ గత నాలుగు రోజులుగా పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు.

ప్రకృతి విపత్తుల నష్టం రూ. 20 లక్షల కోట్లు

అత్యధికంగా అమెరికాలో 200 బిలియన్ డాలర్లు



న్యూయార్క్ : భారత్, నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంకలలో భారీ వరదలు... అమెరికాలో వరుస హరికేన్లు... ఉత్తర ఆఫ్రికాలో తీవ్ర కరవు... ఇలా గత ఏడాది ప్రపంచవ్యాప్తంగా పలు ప్రకృతి విపత్తులు సంభవించాయి. ప్రకృతి ప్రకోపానికి వేల సంఖ్యలో ప్రజలు బలయ్యారు. లక్షల కోట్ల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లింది. అలా 2017లో ప్రపంచ దేశాలకు ప్రకృతి విపత్తులు, సంబంధిత ఘటనలు మిగిల్చిన నష్టం ఎంతో తెలుసా? అక్షరాల 320 బిలియన్ డాలర్లు. అంటే భారత కరెన్సీలో దాదాపు రూ. 20 లక్షల కోట్లకు పైమాటే. ఈ మేరకు ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యూఎంఒ) 2017 స్టేట్ ఆఫ్ క్లైమేట్ నివేదికలో పేర్కొంది. అంతే కాకుండా, ఇప్పటి వరకూ ప్రకృతి విపత్తుల వల్ల జరిగిన నష్టాల్లో ఇదే అత్యధికం కావడం గమనార్హం. డబ్ల్యూఎంఒ నివేదిక ప్రకారం, 2017లో నేపాల్, బంగ్లాదేశ్, భారత్, శ్రీలంకల్లో పలు చోట్లు భారీ వరదలు సంభవించాయి. మేలో మోరా తుపాను కారణంగా ఉత్తర భారతంలో వరదలు వచ్చాయి. ఆ తరువాత డిసెంబర్‌లో ఓఖీ తుపాను కారణంగా శ్రీలంక సహా దక్షిణ భారతదేశంలోని కన్యాకుమారి, లక్షద్వీప్ అతలాకుతలమైన విషయం తెలిసిందే. అటు ఆగస్టులో భారీ వర్షాల కారణంగా నేపాల్, బంగ్లాదేశ్‌లలో భారీ వరదలు సంభవించాయి. ఈ వరదల వల్ల భారత్, నేపాల్, బంగ్లాదేశ్‌లలో 1200 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఇక అమెరికాలో వరుస హరికేన్లు చోటు చేసుకుని విపరీతమైన ఆస్తి నష్టం సంభవించిన విషయం తెలిసిందే. హరికేన్ హర్వీ, ఇర్మా, మరియా కారణంగా గత ఏడాది అమెరికాలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వరదలు సంభవించిన విషయం తెలిసిందే. ఈ హరికేన్ల వల్ల 2017 జూన్ నుంచి నవంబర్ వరకు అమెరికాలో 17 తుపానులు సంభవించాయి. వాటి వల్ల అగ్ర రాజ్యానికి దాదాపు 202.6 బిలియన్ల ఆస్తి నష్టం సంభవించింది. 2005 తరువాత అమరికాలో మళ్లీ అంతటి నష్టం జరగడం 2017లోనే. ఇక ఇదే సమయంలో తూర్పు ఆఫ్రికాలో తీవ్ర కరవు పరిస్థితులు నెలకొన్నాయి. వర్షాభావం వల్ల అక్కడి ప్రజలకు ఆహార కొరత ఏర్పడింది. ఇలా ప్రకృతి విపత్తులతో గత ఏడాది ప్రపంచ దేశాలు భారీ ఆస్తి, ప్రాణ నష్టాలను చవి చూశాయి.

ట్రంప్ యంత్రాంగం నుంచి మరొకరు ఔట్



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం నుంచి మరో ఉన్నత స్థాయి అధికారిని తొలగించారు. ట్రంప్ జాతీయ భద్రతా సలహాదారు లెఫ్టినెంట్ జనరల్ హెచ్‌ఆర్ మెక్‌మాస్టర్‌ను పదవి నుంచి తొలగించినట్లు శుక్రవారం ట్రంప్ వెల్లడించారు. ఆయన స్థానంలో ఐక్యరాజ్య సమితిలోని మాజీ రాయబారి జాన్ బోల్టన్‌ను నియమించారు. తాజాగా వైట్‌హౌస్‌లో జరిగిన కీలక పరిణామం ఇది. ఇప్పటికే ట్రంప్ యంత్రాంగం నుంచి పలువురు ఉన్నత స్థాయి అధికారులు తప్పుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు మరొకరు ఆ జాబితాలో చేరారు. మెక్‌మాస్టర్‌ను తొలగించినట్లు గత వారమే వార్తలు వెలువడ్డాయి. కాని, అప్పుడు వైట్‌హౌస్ ఆ వార్తలను ఖండించింది. కాగా ఈ విషయాన్ని ట్రంప్ శుక్రవారం ట్విటర్‌లో వెల్లడించారు.

పాశవికమైన శిక్ష

లక్నో : ఉత్తర ప్రదేశ్‌లోని బులంద్ షహర్ జిల్లాలో ఒక అబలకు అత్యంత పాశవికమైన శిక్షను పంచాయతీ విధించగా, దానిని సాక్షాత్తూ కట్టుకున్నవాడే అమలు చేయడం పట్ల సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దాని వివరాల్లోకి వెళితే, దేశ రాజధాని ఢిల్లీకి 60 కిలో మీటర్ల దూరంలోని బులంద్ షహర్ జిల్లాకు చెందిన గ్రామంలోని మహిళ వివాహేతర సంబంధం కలిగి ఉందని ఆరోపిస్తూ ఆమె భర్త పంచాయతీ పెట్టించాడు. దీంతో పంచాయతీ ఆమెను కట్టేసి కొట్టాలని శిక్ష విధించింది. దీంతో ఆమె భర్త పంచాయతీకి వచ్చిన ఊరి ప్రజలందరి ముందు అక్కడే ఉన్న చెట్టుకు ఆమె చేతులు కట్టేసి, సైకిల్ ట్యూబు, టైరుతో కొట్టాడు. దెబ్బలు తాళలేక ఆమె స్పృహ కోల్పోయింది. దానిని చూసిన వారంతా నవ్వుతూ వీడియోలు తీసుకున్నారే కానీ, అది తప్పు అని ఒక్కరు కూడా చెప్పకపోవడం విశేషం. దీనిని సోషల్ మీడియాలో పెట్టడంతో అవి వైరల్ అయ్యాయి. దీనితో కేసు నమోదు చేసిన పోలీసులు ఆమె భర్త, గ్రామ ప్రధాన్‌ను అరెస్టు చేశారు. దీనికి కారణమైన మరి 25 మందిపై కేసులు నమోదు చేశారు.


మొదటి పేజీ తరువాయి

బడుగులే బాసట

ఆంధ్రప్రదేశ్‌కు ఏమి ఇచ్చామో చెబుతూ అన్ని గణాంకాలనూ విడుదల చేస్తామని ఆయన అన్నారు. కేవలం గణాంకాలతో ప్రజలు సంతృప్తి చెందరని గ్రహించిన బీజేపీ అధినేతలు, భావోద్వేగాలతోనే ప్రజల్లోకి వెళ్లాలని భావిస్తున్నట్టూ తెలుస్తోంది. చెప్పుకోతగ్గ ఓటు బ్యాంకు ఉన్న కాపు వర్గాన్ని టార్గెట్ చేసుకుని, వారికి దగ్గర కావాలని, ఇదే సమయంలో ఇతర బడుగు, బలహీన వర్గాల ప్రజలకు చేరువైతే, మొత్తం 25 లోక్ సభ స్థానాల్లో కనీసం 14 స్థానాల్లో విజయం సాధ్యమేనని భావిస్తున్నారు. ఈ మేరకు పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌గా, ఇపమ్పటిక కార్యాచరణను సిద్ధం చేయగా, దాన్ని అమలు చేసే బాధ్యతను రామ్ మాధవ్ భుజాన వేసుకున్నట్టు తెలుస్తోంది. చంద్రబాబునాయుడు విష ప్రచారం చేస్తున్నారని, ప్రత్యేక హోదాకు బదులుగా ప్యాకేజి ఇచ్చామని, ఆ ప్యాకేజీ బాగుందని చెప్పిన చంద్రబాబునాయుడే ఇప్పుడు మాట మార్చి తమను దోషులుగా చూపుతున్నారని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి జీవీఎల్ నరసింహారావు నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రత్యేక హోదా పోరాటం చంద్రబాబును ఆత్మ పరిశీలనలోకి నెట్టేసిందని, తదుపరి ఎన్నికల్లో ఓట్లు రావన్న భయంతో స్వీయ రాజకీయ ప్రయోజనాల కోసమే బీజేపీని దోషిగా చిత్రీకరిస్తూ దుష్ప్రచారానికి తెగబడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలోనూ అనేక మంది బీజేపీ నేతలు తమ వాదన వినిపిస్తూనే ఉన్నారు. తమను రాజకీయంగా ఎదగకుండా అడ్డుకుంటున్న పార్టీలను దెబ్బతీయాలంటే, స్థానిక ప్రాంతీయ పార్టీలను కలుపుకోవాలని, ప్రజల్లో పేరున్న ఓ కాపు నేతను, మరికొందరు బీసీ నేతలను చేరదీయడం ద్వారా ప్రజల్లోకి మరింత వేగంగా వెళ్లవచ్చన్నది బీజేపీ అధిష్ఠానం వ్యూహంగా తెలుస్తోంది. ఇంతకాలమూ స్నేహం ముసుగులో కలిసుండి, ఇప్పుడు తమనే దోషిగా చిత్రీకరిస్తున్న చంద్రబాబును దెబ్బకొట్టాలన్న లక్ష్యంతో పాటు, సాధ్యమైనన్ని ఎక్కువ స్థానాలను దక్కించుకోవడంపైనే బీజేపీ దృష్టి పెట్టింది. ఏపీలో 5 శాతం ఉన్న కాపులు, 10 శాతం ఉన్న కమ్మలు మాత్రమే రాజ్యాధికారాన్ని అనుభవిస్తున్నారన్న భావనలో ఉన్న ఇతర కులాలను ప్రోత్సహించడం ద్వారా అధికారాన్ని పొందాలన్న బీజేపీ ఎత్తుగడలు ఏ మేరకు ఫలిస్తాయో వేచి చూడాలి.




ఎన్డీఏపై కాంగ్రెస్ అవిశ్వాస నోటీసు



వేశారు. ఉదయం సభ ప్రారంభమైన వెంటనే కేవలం మూడు నిమిషాల్లో సభను వాయిదా వేసిన స్పీకర్ మధ్యాహ్నం 12 గంటలకు సభ మళ్లీ ప్రారంభమైన తరువాత మంగళవారానికి (27కు) వాయిదా వేశారు. అంతకు ముందు, టీడీపీ, వైసీపీ ఇచ్చిన అవిశ్వాస తీర్మానాలను స్పీకర్ సుమిత్రా మహాజన్ చదివి వినిపించారు. ఇదే సమయంలో టీఆర్ఎస్, అన్నా డీఎంకే ఎంపీలు వెల్‌లోకి దూసుకువెళ్లి ఆందోళన చేపట్టారు. సీట్లలోకి వెళ్లి కూర్చోవాలని, అవిశ్వాసంపై చర్చకు సహకరించాలని స్పీకర్ పదే పదే కోరారు. అయినా గందరగోళం ఆగకపోవడంతో సభ ఆర్డర్‌లో లేదని, ఈ పరిస్థితుల్లో చర్చను చేపట్టలేమని చెబుతూ సభను వాయిదా వేశారు.

చక్రబంధంలో పవన్ కల్యాణ్?



విమర్శనాస్త్రలు పదునుపెట్టారు. దీంతో పవన్ వ్యాఖ్యలను ఖండించిన టీడీపీ నేతలు కొంతమేర ఎదురుదాడి చేసే ప్రయత్నం చేశారు. అయితే టీడీపీ నేతలు చేసిన ప్రతివిమర్శలు పవన్ కళ్యాణ్‌పై ప్రత్యేకంగా ప్రభావం చూపకపోవడంతో ఈసారి మాత్రం చక్రబంధంలో పవన్ కళ్యాణ్‌ను బంధించేలా విమర్శా అస్త్రాలుండాలని టీడీపీ యోచిస్తోంది. ఇందుకోసం టీడీపీ పక్కా ప్రణాళికను రూపొందించనున్నట్లు తెలుస్తోంది. పవన్ కళ్యాణ్‌ను ఇరకాటంలోకి నెట్టాలని అవసరమయ్యే అంశాలేవి అన్న అన్వేషణలో ఉన్న టీడీపీ తాను ప్రస్తావించాల్సిన అంశాలపై ఇప్పటికే ఓ నిర్ధారణకు వచ్చినట్లు తెలుస్తోంది. ఇక చెడుగుడే...?


తమనే టార్గెట్ చేసుకొని ముందుకెళ్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను ఇక ఏ మాత్రం ఉపేక్షిస్తే అసలుకే ప్రమాదంవాటిల్లుతుందని టీడీపీ నాయకత్వం భావిస్తోంది. ఆయన్ని విమర్శల చక్రబంధంలో బంధించేందుకు సిద్ధమవుతున్న టీడీపీ నాయకత్వం మరీ ముఖ్యంగా జనసేనాని వ్యక్తిగత జీవితం గురించి తెరపైకి ప్రస్తావన తేవాలని యోచిస్తోంది. చిరంజీవి పీఆర్‌పీ పార్టీని స్థాపించి జనంలోకి వెళ్లినప్పుడు ఆ పార్టీకి పవన్ కళ్యాన్ వైవాహిక జీవితం నాడు ప్రధాన విమర్శగా మారిన విషయం తెలిసిందే.

ఒక భార్యను వదిలేసి రేణుదేశాయ్‌తో ఆయన సహజీవనం చేయడం నాడు రాజకీయాలలో పెద్ద దుమారంగా మారింది. దీంతో పవన్ కళ్యాణ్ సైతం వాటిని ఎదుర్కోలేక ఇద్దరు సంతానం కలిగిన అనంతరం రేణ్‌దేశాయ్‌ను పవన్ కళ్యాణ్ పెళ్లాడారు. కేవలం తనపై వచ్చే వ్యక్తిగత విమర్శల వల్ల పీఆర్‌పీకి చెడ్డపేరు రావద్దన్న కారణంతో నాడు చిరంజీవితోసహా ఇతరుల సలహామేరకు పవన్ కళ్యాణ్ వివాహం చేసుకొన్నట్లు సమాచారం. అయితే ప్రస్తుతం పవన్ కళ్యాణ్ రేణుదేశాయ్‌తో కూడా వేరుపడి మూడో వివాహం చేసుకొన్నారు. మూడు వివాహం కూడా పెటాకులైందని, మరో వివాహానికి పవన్ సిద్ధమవుతున్నాడు కూడా నాడు పుకార్లు షికారు చేశాయి.

ఈ నేపథ్యంలో ఇప్పుడు పవన్ వ్యక్తిగత జీవితంను తెరపైకి తేవడం ద్వారా ఆయన్ని ఇరకాటంలోకి నెట్టాలని టీడీపీ యోచిస్తోంది. ఇప్పటికే ఇద్దరు భార్యలను వదిలేయడమే కాకుండా తనకు కలిగిన సంతనాన్ని కూడా రోడ్డున పడేసిన పవన్ కళ్యాణ్ ఇక ప్రజల గురించి మంచిగా ఎలా ఆలోచిస్తారని, తెలుగు సంప్రదాయాలు, కట్టుబాట్లు పాటించని వ్యక్తి తెలుగు ప్రజల ప్రయోజనాలు ఎలా కాపాడుతారన్న ప్రచారం విస్తృతం చేయాలని టీడీపీ యోచిస్తోంది. పెళ్లిళ పేరుతో మహిళలను మోసం చేసే వ్యక్తి పవన్ మున్ముందు తెలుగు మహిళల రక్షణ విషయంలో ఆయన ఎలా చిత్తశుద్ధిని ప్రదర్శిస్తారని ఇలా అనేక రకాలుగా ఆయన వ్యక్తిగత జీవితాన్ని తెరపైకి తేవాలని టీడీపీ యోచిస్తోంది.

ఇదే సందర్భంలో సినీ హీరోగా పవన్ కళ్యాణ్ సంపాదన, ఆయన దానికి చెల్లించిన పన్ను, అది సక్రమంగా ఉందా లేదా అన్నది దృష్టిసారించే దిశగా కూడా టీడీపీ నాయకత్వం సమాలోచనలు చేస్తోంది. తద్వారా పవన్ కళ్యాణ్ దూకుడుకు కళ్లేం వేయాలని అధికార పార్టీ సమాలోచనలు చేస్తోంది.

27న మోడీ ప్రభుత్వంపై అవిశ్వాసం



విజయవాడ, సూర్య బ్యూరో : పార్లమెంట్‌లో ప్రజాస్వామ్యంను అపహాస్యం చేస్తున్న నరేంద్రమోదీ ప్రభుత్వంపైన కాంగ్రెస్ పార్టీ అవిశ్వాసం పెడుతోందని కాంగ్రెస్ పార్టీ లోక్ సభనాయకుడు మల్లికార్జున ఖర్గే ఈ అవిశ్వాస నోటీసుల ఇచ్చిన్నట్లు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ ఎన్.రఘువీరారెడ్డి తెలిపారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో రఘువీరారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక తరగతి హోదా కోసం కాంగ్రెస్ పార్టీ రాజీలేకుండా పోరాడుతోందన్నారు. ప్రధాన మంత్రిగా మోడీ మే 26, 2014న ప్రమాణ స్వీకారం చేసే, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ బృందం జూన్ 1న 2014న ఢిల్లీకి వెళ్లి సోనియాగాంధీని కలిసి ఏపికి ఇచ్చిన ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని అంశాలు అమలయ్యేలా పార్టీ పనిచేయాలని కోరడం జరిగిందన్నారు. జూన్ 2, 2014న సోనియాగాంధీ ప్రధాన మంత్రిమోడికి ఉత్తరం రాసారు అని గుర్తుచేశారు. అనాటి నుంచి నేటి వరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాజీలేకుండా పోరాడుతోందన్నారు. కోటి సంతకాలు, మట్టి సత్యాగ్రహం, ప్రజాబ్యాలెట్, ధర్నాలు, దీక్షలు అనేకం చేశాం అన్నారు. రాహుల్ గాంధీ, ఇతర పార్టీలతో గుంటూరులో హుదా భరోసా సభ నిర్వహించిన్నట్లు తెలిపారు. ఇటీవల మార్చి 5 నుంచి 9వరకు ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక హోదా కోసం ఆత్మగౌరవ దీక్షుల చేసిందన్నారు. రాహుల్‌గాంధీ ఐదుకోట్లు ఆంధ్రప్రదేవ్ ప్రజలకు భరోసా ఇచ్చారు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఏపికి హోదా అమలు చేస్తామన్నారు. ఆ తరువాత ఏపిలోని టిడిపి ఇతర పార్టీలు హోదాపైన ఒక మాట మాట్లాడటం మొదలుపెట్టాయి అని అన్నారు. పార్లమెంట్ సమావేశంల్లో రూల్ 184 కూడా ఇంతముందు ఇవ్వడం జరిగిందని దాన్ని కూడా చర్చ కు రాకుండా మోడి ప్రభుత్వం పారిపోయిందన్నారు. అవిశ్వాసంపైన మోడి ప్రభుత్వం నేరస్తుడు, దొందపరిపోయిన్నట్లు పరిపోతుందన్నారు. ప్రత్యేక హోదా విషయంలో అవిశ్వాసం పెట్టినందుకు మల్లిఖర్జున ఖర్గే, సోనియాగాంధీ, ఏఐసిసి అధ్యక్షులు రాహుల్‌గాంధీ లకు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తరువున ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో ఏఐసిసి కార్యదర్శి డా.శైలజానాథ్, ఏపిసిసి ఉపాధ్యక్షులు సూర్యనాయక్, ప్రధాన కార్యదర్శి జంగా గౌతమ్,లీగల్‌సెల్ చైర్మన్ సుందర్ రామశర్మ, అధికార ప్రతినిధులు జీవి. రెడ్డి, రామచంద్రరెడ్డిలు పాల్గొన్నారు అన్నారు.

మాజీ మంత్రుల భవితవ్యంపై డోలాయమానం



- చక్రం తిప్పిన వారికే తిప్పలు తప్పటం లేదు
- టిక్కెట్ల కోసం చక్కర్లు కొడుతున్న వైనం
- పిసిసిలో అంతా జానియర్లే
- పెద్దరికం,ఆత్మాభిమానం అడ్డువస్తున్నాయా?

(ఖమ్మం–సూర్యబ్యూరో): ఖమ్మంజిల్లాలో మాజీ మంత్రుల పరిస్థితి డోలాయ మానంగా మారింది. సీనియర్లుగా ఉండి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్‌లో చక్రం తిప్పి అనేక మందికి తమ చేతులు మీదుగా టిక్కెట్లు ఇప్పించిన సంభాని చంద్రశేఖర్, వనమా వెంకటేశ్వరరావుల పరిస్థితి దయనీయంగా ఉంది. ఇద్దరు రాష్ట్ర మంత్రులుగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గా పనిచేశారు. సంభాని చంద్ర శేఖర్ సీనియర్ మంత్రి విజయభాస్కర్‌రెడ్డి , రాజశేఖర్‌రెడ్డి, మంత్రివర్గాల్లో మంత్రులుగా పనిచేశారు. వనమా వెంకటేశ్వరరావు రాజశేఖర్‌రెడ్డి మంత్రి వర్గంలో మంత్రిగా పనిచేశారు. జిల్లాలో పేరున్న కాంగ్రెస్ నాయకులు , కాని నేడు వారి పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉంది. జిల్లా కాంగ్రెస్‌లో ఒక వెలుగు వెలిగి చక్రం తిప్పిన నేతలకు తిప్పలు తప్పటం లేదు. వనమా కొత్తగూడెం నియోజకవర్గంలో తిరుగు లేని నేతగా ఉన్నారు. అయితే సిపిఐతో ఎన్నికల అవగాహన మేరకు కొత్తగూడెం అసెంబ్లీని కాంగ్రెస్ పార్టీ సిపిఐకి కేటాయిం చింది. దీంతో వనమాకు టిక్కెట్ దక్కలేదు. దీంతో వనమా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఉన్నప్పటికి కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పి వైయస్ఆర్‌కాంగ్రెస్‌చేరి కొత్త గూడెం నుంచి పోటిచేశారు. ఫలితంగా కాంగ్రెస్ ఆయన్ను బహిష్కరించింది. తరువాత జరిగిన పరిణామాల్లో ఓటమి పాలైన వనమా తిరిగి కాంగ్రెస్ గూటికి చేరాడు. ఎన్నికల ముందు వరకు వైకాపా అభ్యర్థిగా ప్రచారం చేసుకున్న వనమా సమీప బంధువు ఎడవల్లి కృష్ణ తనకు టిక్కెట్ దక్కక పోవటం పైగా తనకు శత్రువుగా ఉన్న వనమా టిక్కెట్ ఇవ్వటంతో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. రేణుకాచౌదరికి దగ్గరైయ్యారు. కొత్తగూడెం కాంగ్రెస్ టిక్కెట్‌పై ఇద్దరు నేతలు ఆశలు పెట్టుకున్నారు. ఎడవల్లికి టిక్కెట్ ఇప్పించేందుకు రేణుకా చౌదరి హామినిచ్చినట్లు ప్రచారం జరుగుతుంది. వనమా కాంగ్రెస్ పార్టీలో తనకున్న పరిచయాలతో టిక్కెట్‌పై నమ్మకం పెట్టుకున్నారు. సీనియర్ నాయకుడుగా ఉన్న వనమా ఎంతో మందికి టిక్కెట్లు ఇప్పించగా తన టిక్కెట్ కోసం ఇతరలపై ఆధా రపడాల్సి రావటంపై వనమా అభిమానలు జీర్ణించుకోలేక పోతున్నారు. వనమా తన కంటూ అనచరగణాన్ని ఏర్పాటు చేసుకోవటంతో పాటు వ్యక్తిగతంగా మంచి పేరు కూడా ఉంది. వయస్సు పై బడిన పప్పటికి కాంగ్రెస్ పార్టీకోసం నిరంత రం శ్రమిస్తున్నాడు. కొత్తగూడెం, పాల్వంచల్లో కార్మికవర్గం బాగా ఉండటంతో వారిలో మంచి సంబంధాలు కలిగి ఉన్నాడు. పలిస్తే పలికే నాయకుడిగా వనమా కు పేరుంది. అయితే తనకు వస్తుందో రాదో టిక్కెట్ అనే సందేహం కూడా వనమాలో ఉంది. ఈ ఒక్కసారి పోటిలో నిలవాలనే కోరిక ఆయనలో ఉంది. అందుకే వయస్సును సైతం లెక్కచేయకుండా తిరుగుతున్నారు. ఈ సారి టిక్కెట్ పై చాలా లెక్కలు ఉన్నాయి. కొత్తగూడెం కీలక నియోజకవర్గం కాంగ్రెస్ సిపిఐ పొత్తులో బాగంగా సిపిఐ ఈ నియోజకవర్గాన్ని కోరి పరిస్థితి ఉంది. లేదా కాంగ్రెస్ టిడిపి పొత్తు కుదిరితే ఇక్కడ సీటును తెలుగుదేశం కోరే చాన్సును కాదనలేమనే వాదన లు వనిపిస్తున్నాయి. అప్పుడు భద్రాద్రికొత్తగూడెం జిల్లా టిడిపి అధ్యక్షుడు కోనేరు చిన్న కోసం తెలుగుదేశం ఈ సీటును అడుతుందనే అభిప్రాయాలు ఉన్నాయి. అలాంట పుడు కొత్తగూడెం టిక్కెట్‌ను ఆశిస్తున్న వనమా , ఎడవల్లిలకు ఇది మింగుడు పడని విషయంగానే ఉంటుంది. ఇక మరో సీనియర్‌నేత మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ గతంలో సత్తుపల్లి నుంచి పోటిచేశారు. ఈ సారి కూడా సత్తుపల్లి నుంచి పోటిచేస్తారా? జనరల్ నియోజకవర్గం నుంచి పోటిచేస్తారా? అనే సస్పెన్స్ కొనసాగుతుంది. ఆయ న ఇటీవల కాలంలో సత్తుపల్లిలో తరచు పర్యటనలు జరుపు తున్నారు. ఈ సారి 60 సంవత్సరాలుదాటిన వారు తప్పుకోవాలని రాహుల్ ప్లీనరీలో పిలుపు నిచ్చారు. అందు వల్ల ఈ ఇద్దరు సీనియర్ మంత్రులకు రిటైర్ మెంట్ ప్రకటిస్తారనే ప్రచారం జరుగుతుండగా లేదు సంభాని ఈ సారి జనరల్ నియోజకవర్గమైన పాలేరు నుంచి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను ఢీకొట్టే ఆవకాశం ఉందనే పుకార్లు సీకార్లు చేస్తున్నాయి. సంభాని గతంలో పాలేరు ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గంగా ఉన్నప్పుడు అక్కడ నుంచి ప్రాతినిధ్యం వహించారు. పాలేరులో సంభానికి మంచి పరిచయాలు ఉన్నాయి. ప్రతి ఊరిలో ఆయన పేరు పెట్టి పిలవ గలిగే వాళ్ళు ఉన్నారు. అందువల్ల ఆయన అభ్యర్థిత్వం పరిశీలనలో ఉందనే ప్రచారం కూడా జరుగు తుంది. దీనిపై సంభాని ఇంతవరకు స్పందించలేదు. 1999




పార్లమెంట్ , అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సంభా ని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడుగా పనిచేశారు. అప్పుడు జిల్లాలోని ఖమ్మం పార్లమెంట్‌కు రేణుకాచౌదరి మొదటి సారిగా కాంగ్రెస్ హైకమాండ్ టిక్కెట్ కేటాయించటంతో ఇక్కడకు వచ్చారు. ఆమెను ఊరురా తిప్పి ఆమె గెలుపులో ప్రధాన పాత్ర వహించారు. తరువాత కాలంలో రేణుకా, సంభాని ల మధ్య తేడాలు వచ్చాయి. జిల్లా కాంగ్రెస్‌లో వర్గ రాజకీయాలు మొదలైయ్యాయి. నాటి నుంచి రేణుకా సంభాని ఎడమొహం పెడమొహంగానే ఉంటున్నారు. జిల్లాలో కాంగ్రెస్ ఎమ్మెల్యేల గెలుపులో కూడా సంభాని కీలకంగా వ్యవహరించారు. సత్తుపల్లి నుంచి పోటికోసం టిక్కెట్ వస్తుందో రాదో తెలియని పరిస్థితి. సత్తుపల్లి నుంచి కల్లూరుకు చెందిన ఉస్మానియా విద్యార్ధి మానవతారాయ్ పేరుకూడా వినిపిస్తుంది. దీంతో సంభాని టిక్కెట్ పై సందేహలు ఉన్నాయి. ఇద్దరు సీనియర్ నేతలు మాజీ మంత్రులు టిక్కెట్స్ కోసం దేవులించాల్సిన పరిస్థితి రావటంపై పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు ఇస్తుపోతున్నారు. ఓడలు బండ్లు , బండ్లు ఓడలు అంటే ఇదేనేమో మరి?????

సోమవారం బాధ్యతలు చేపట్టనున్న సురేంద్రబాబు



విజయవాడ, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రహదారి రవాణా సంస్థ(ఏపీఎస్ ఆర్టీసీ) ఎండీగా నియమితులైన ఐపిఎస్ అధికారి సురేంద్రబాబు సోమవారం నాడు బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం ఆర్టీసి ఎండీగా ఉన్న మాలకొండయ్య గతేడాది డిసెంబర్ 31వ తేదీన డీజీపీగా నియమితుల య్యారు. అయితే ప్రభుత్వం కొత్త ఎండీని నియమించకపోవటంతో మాల కొండయ్య రెండు పదవుల్లోనూ కొనసాగుతున్నారు. 54వేల మంది కార్మికులు, కోట్లాది రూపాయల టర్నోవర్, నిత్యం లక్షలాది మంది ప్రయాణించే ఆర్టీసి వంటి సంస్థకు పూర్తిస్థాయిలో సమయం కేటాయించే అధికారి తప్పనిసరి. దీనిద ష్ట్యా అదనపు డీజీ హోదాలో పనిచేస్తున్న సురేంద్రబాబును ఎండీగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. నిన్నటివరకూ ఆయన ఆక్టోపస్ విభాగానికి అధిపతిగా ఉన్నారు. సోమవారం నాడు ఆయన విధుల్లో చేరనున్నట్లు ఆర్టీసీ వర్గాలు తెలిపాయి. పోలీసు శాఖలో వివిధ విభాగాల్లో పనిచేసి మంచిపేరు తెచ్చుకున్న సురేంద్రబాబు ఆర్టీసీ ఎండీగా రావడంపై ఆర్టీసీ వర్గాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి. గతంలో సురేంద్రబాబు విజయవాడ నగర పోలీస్ కమిషనర్‌గా పనిచేసిన సమయంలో ప్రైవేటు వాహనాల అక్రమ రవాణా నియంత్రణలో కీలకపాత్ర పోషించారు. ఇష్టారాజ్యంగా తిరిగే ప్రైవేటు వాహనాలు తనిఖీ చేయటం, ఆర్టీసీ బస్టాండు సమీపంలోకి ట్రావెల్స్ బస్సులు రానీయకుండా చర్యలు తీసుకున్నారు. తద్వారా ఆర్టీసీకి లాభం చేకూర్చారు. అలాంటి అధికారి ఇవుడు ఆర్టీసీకి బాస్‌గా వస్తుండటంతో సంస్థకు మరింత మేలు జరుగుతుందని ఉద్యోగులు భావిస్తున్నారు.

రైతు సమస్యలపై సర్కారు నిర్లక్ష్యం: బీజేపీ




హైదరాబాద్, మేజర్‌న్యూస్: రైతు సమస్యల పరిష్కారంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని భారతీయ జనతా పార్టీ విమర్శించింది. అనవసర హామీలతో అన్నదాతలను మభ్యపెడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్... కర్షకులకు అన్యాయం చేస్తున్నారని ఆ పార్టీ నేతలు మండిపడ్డారు. రైతు సమస్యల పరిష్కారం డిమాండ్‌తో.... బిజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం చలో అసెంబ్లీ నిర్వహించారు. హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి అసెంబ్లీ వరకు ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, ఆ పార్టీ శాసనసభాపక్షనేత కిషన్ రెడ్డి, ఎమ్మెల్యేలు చింతల రాంచందర్రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే ప్రభాకర్, పలువురు మాజీ ఎమ్మెల్యేలు, కిసాన్ మోర్చా నేతలు పాల్గొన్నారు. పార్టీ కార్యాలయం వద్ద భారీగా మోహరించిన పోలీసులు... నేతలు, కార్యకర్తలను ఎక్కడిక్కడ అరెస్టు చేశారు. అంతకుముందు నగరంలోని వివిధ ప్రాంతాల్లో పోలీసులు ఆ పార్టీ నేతలను గృహనిర్బంధం, అరెస్టులు చేశారు. పార్టీ కార్యాలయం వెపు వస్తున్న నేతలు, కార్యకర్తలనూ అదుపులోకి తీసుకున్నారు. ఆందోళనలో పాల్గొన్న భాజపా నేతలు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. రీ షెడ్యూల్ చేసిన రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలు మంజూరు చేయాలని నినదించారు. శాంతియుతంగా చేపట్టిన నిరసనపై ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నేతలు ధ్వజమెత్తారు. ప్రభుత్వ వైఖరిని ప్రజాక్షేత్రంలో ఎండగడతామని స్పష్టంచే శారు. అరెస్టులను నిరసిస్తూ పార్టీ నేతలు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.

అక్రమాలకు తావులేని రీతిలో ఇళ్ల నిర్మాణం


- కేంద్రం నుండి ఇళ్ల నిర్మాణానికి సహాయం అందడం లేదు
- సగంలో నిలిచిన ఇళ్లకూ సహాయం
- ఈ ఏడాది 5.64 ఇళ్లు నిర్మించాలన్నది లక్ష్యం
- శాసనమండలిలో గ్రామీణ గృహనిర్మాణ మంత్రి కాల్వ శ్రీనివాసులు

(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి) :రాష్ట్రంలో ఇళ్లులేని ప్రతి కుటుంబానికి పక్కా ఇళ్లు నిర్మించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలకు కేంద్రం నుండి తగిన సహకారం లభించడం లేదని రాష్ట్ర గ్రామీణ గ హనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి కాలవ శ్రీనివాసులు అన్నారు. శాసనమండలిలో గ హనిర్మాణంపై శుక్రవారం జరిగిన స్వల్పవ్యవధి చర్చకు మంత్రి సమాధానమిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం బలహీన వర్గాల ఇళ్లనిర్మాణంకోసం వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ కేంద్రం నుండి మంజూరైన ఇళ్లకు కూడా తగిన రీతిలో నిధులు అందడం లేదన్నారు. ఇళ్ల మంజూరులో అన్యాయం జరగడంతోపాటు మంజూరు చేసిన ఇళ్లకు నిధుల విడుదల విషయంలోనూ కేంద్రంలో అలక్ష్య ధోరణి కనిపిస్తోందన్నారు. పట్టణ గ హనిర్మాణానికి తొలివిడతలో రూ.1018 కోట్లు విడుదల చేయాల్సి వుండగా రూ.181 కోట్లు మ్రామే విడుదల చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో బలహీన వర్గాల ఇళ్ల నిర్మాణంలో అక్రమాలకు తావులేకుండా చర్యలు చేపడుతున్నామని మంత్రి పేర్కొన్నారు. అక్రమాలను నిరోధించేందుకు గ హనిర్మాణ శాఖలో పెద్ద ఎత్తున సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని చెప్పారు. నిర్మాణంలో వున్న ఇళ్లు




ఏ స్థాయిలో వున్నాయో తెలుసుకోవడంతోపాటు బిల్లలు సత్వర చెల్లింపుకోసం పారదర్శక విధానాలు అనుసరిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో అర్ధంతరంగా ఆగిపోయిన ఇళ్లను పూర్తిచేసేందుకు రూ.500 కోట్లు బడ్జెట్‌లో కేటాయించామని, ఇళ్ల నిర్మాణం ఆగిపోయిన దశ నుండి ఇంటిని పూర్తిచేసేందుకు అవసరమైన సహాయాన్నిలబ్ధిదారులకు అందించడం జరుగుతుందన్నారు. పేదల సంక్షేమం, అభివ ద్ధే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రజా జీవనాన్ని ఉన్నత ప్రమాణాలకు తీసుకువెళ్లే ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి వేల కోట్లు ఖర్చు చేసేందుకు కూడా వెనుకాడటం లేదన్నారు. గ హనిర్మాణాల ద్వారా రాష్ట్రంలో కొన్ని వేల కోట్ల విలువైన ఆస్తులను స ష్టిస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వాల హయాంలో గ హనిర్మాణానికి మంజూరు చేసిన రుణంలో కొంత సబ్సిడీగా ఇచ్చే వారని, తమ ప్రభుత్వం ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.1.50 లక్షలు పూర్తి ఉచితంగా ఇస్తోందన్నారు. రాష్ట్రంలో ఈ ఏడాది రికార్డు స్థాయిలో మూడు లక్షల ఇళ్లను నిర్మించామన్నారు. వచ్చే మార్చి నాటికి రాష్ట్రంలో పది లక్షల ఇళ్లను నిర్మించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమకు లక్ష్యంగా నిర్దేశించారని, యీ లక్ష్య సాధన దిశగా తాము కషిచేస్తున్నట్టు మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో షెడ్యూల్డు కులాలు, తెగల వారికి వారికి చట్టపరంగా దక్కాల్సిన వాటా కంటే అధికంగా గత మూడేళ్లలో ఇళ్లు మంజూరు చేశామన్నారు. గత మూడేళ్లలో రాష్ట్రంలో 6 లక్షల ఇళ్లను నిర్మించాల్సి వుండగా, ఇప్పటికి 5.31 లోల ఇళ్లకు లబ్దిదారుల ఎంపిక పూర్తయ్యిందన్నారు. ఇందులో ఎస్.సి.లకు 95,679 ఇళ్లు(22.94 శాతం), ఎస్.టి.లకు 29,923 ఇళ్లు(7.17శాతం) మంజూరు చేశామన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వాల హయాంలో రూ.4,150 కోట్ల మేరకు ఇళ్ల నిర్మాణంలో అక్రమాలు జరిగినట్లు విజిలెన్స్ విభాగం నివేదిక అందజేసిందని, 14.4 లక్షల ఇళ్లు రికార్డుల్లో చూపినవి క్షేత్రస్థాయిలో కనిపించడం లేదన్నారు. విజిలెన్స్ విభాగం 149 గ్రామాల్లో నమూనా 12,489 ఇళ్లను నమూనా తనిఖీలు చేసిందని, ఇందులో 1200 ఇళ్ల నిర్మాణంలో అక్రమాలు జరిగినట్లు తేలిందన్నారు. ఇందులో 190 మందికి ప్రమేయం వున్నట్టు నిర్ధారించారని తెలిపారు. ఈ అక్రమాలకు సంబంధించి 554 క్రిమినల్ కేసులు నమోదయ్యాయన్నారు. ఇందులో 113 గ హనిర్మాణ సంస్థ అధికారులు, 15 మంది ఇతర శాఖల అధికారులపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. మరో 55 మంది అనధికారులపై కూడా కేసులు నమోదు చేశారని చెప్పారు.

మోడీకి వ్యక్తిగత కక్ష ఉంటే చంద్రబాబును జైలులో పెట్టుకోవాలి: సీపీఐ నారాయణ



హైదరాబాద్ : 'చంద్రబాబు నాయుడుపై మోడీకి వ్యక్తిగత కక్ష ఉంటే బాబును జైలులో పెట్టుకోండి, మాకు అభ్యంతరం లేదు. కానీ, తెలుగు ప్రజలపై కక్ష ఎందుకు సాధిస్తున్నారు? ఏపీలో బీజేపీకి శాశ్వతంగా పునాదులు లేకుండా పోయే పరిస్థితులు తెచ్చిపెట్టుకున్నారు' అన్నారు సీపీఐ నేత నారాయణ. కాగా, ఈ సందర్భంగా తెలంగాణ సీఎం కేసీఆర్ పైనా ఆయన విమర్శలు చేశారు. 'కేసీఆర్ వంటి వారు కూడా థర్డ్ ఫ్రంట్ పెడతామని అంటున్నారు. థర్డ్ ఫ్రంట్ ఇక్కడ ఏర్పాటు చేస్తామంటారు, అక్కడికి వెళ్లి బీజేపీని సపోర్టు చేస్తారు. కేంద్రంలో ఏమో కేసీఆర్ శిఖండి పాత్ర. తెలంగాణకు వచ్చేసరికి అర్ధనారీశ్వర పాత్ర పోషిస్తున్నారు. ఇలాంటి మోసపూరిత వైఖరి తెలంగాణలో నడుస్తోంది' అన్నారు నారాయణ.

ఇలాంటి వారి వల్ల మీకు చెడ్డ పేరు వస్తోంది : తమ్మారెడ్డి భరద్వాజ



హైదరాబాద్ : ఏపీకి ప్రత్యేక హోదా సాధన కోసం చేస్తున్న పోరాటం వేగవంతమవుతున్న దశలో టీడీపీ ఎమ్మెల్సీ బాబూ రాజేంద్రప్రసాద్ చేసిన వ్యాఖ్యలు మరచిపోక ముందే, ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి (ఎన్ఆర్ఐ) చేసిన వ్యాఖ్యలు చాలా దారుణమని ప్రముఖ దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ మండిపడ్డారు. 'నా ఆలోచన'లో తమ్మారెడ్డి మాట్లాడుతూ, 'ప్రత్యేక హోదా కోసం నాలుగేళ్ల నుంచి పోరాడుతున్న చలసాని శ్రీనివాస్‌ను సంబోధిస్తూ ఓ పోస్ట్ పెట్టారు. ఏపీకి ప్రత్యేక హోదా వస్తే ఆత్మకూరు లేకపోతే ఘనాత్కార్... విభజిత ఆంధ్ర ప్రదేశ్‌ను ఒక విఫల రాష్ట్రంగా చిత్రీకరించే ప్రయత్నాలు చేయకు.. జరుగుతున్న అభివృద్ధి నెమ్మదించేలా వెధవ నాటకాలేద్దామంటే జనం నీ మక్కెలు విరగ్గొడతారు.. అంటూ ఇలాంటి భాషను ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి వాడాడు. నాలుగేళ్ల నుంచి ఓ వ్యక్తి ఉద్యమం చేస్తుంటే.. అది నాటకమని ఈ వ్యక్తి (ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి) చెబుతున్నాడు. చంద్రబాబుగారికి నేను చెప్పేదేమిటంటే, ఇటువంటి సంఘ విద్రోహ శక్తులు (ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి. అతని పేరు చెప్పడానికి నాకు సిగ్గుచేటుగా ఉంది. అందుకే, అతని పేరు చెప్పడం లేదు) దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారు. ఏపీకి న్యాయం జరగాలని చేస్తున్న రాస్తా రోకోకు సపోర్టు చేస్తున్నట్టు కళా వెంకటరావు గారు ప్రకటించారు. మరి, ఆయన మక్కెలు కూడా ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి విరగ్గొడతాడా? ముఖ్యమంత్రి గారు చెప్పారు కాబట్టే కళా వెంకటరావు గారు మద్దతు ఇచ్చారు. ముఖ్యమంత్రి గారి మక్కెలు కూడా ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి విరగ్గొడతాడా? ఏపీకి న్యాయం జరగాలని చేస్తున్న ఉద్యమం కోసం అందరినీ కలుపుకు పోవాలి గానీ, నోరు ఉంది కదా అనో, పదవి ఇచ్చారు కదా అనో, చంద్రబాబు దగ్గర పేరు సంపాదించుకుందామనో.. ఇలా తొత్తులుగా, బానిసలుగా బతుకుదామనుకునే వారినందరినీ దగ్గరకు తీయడం వల్ల చంద్రబాబు నాయుడుగారికి చాలా చెడ్డ పేరు వస్తుంది. ఇలాంటి వారిని (ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి) అరికట్టండి. రాష్ట్రానికి కావాల్సింది సాధించేందుకు మీతో పాటు మేమందరం ఉన్నాం.

అంతే తప్ప, ఇలా వేధించడం, బూతులు తిట్టడం, బెదిరించడం, బద్మాష్ అనడం కరెక్టు కాదు. ఇలాంటి మాటలు నా వంటి వారు మాట్లాడితే ఫర్వాలేదు. కానీ, ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధులై ఉండి ఇలా మాట్లాడడం తగదు. ప్రభుత్వాన్ని రిప్రజెంట్ చేయడమంటే చంద్రబాబునాయుడు గారిని రిపజ్రెంట్ చేయడమే' అని తమ్మారెడ్డి మండిపడ్డారు.

చంద్రబాబును కలిసిన మంత్రులు, ఎమ్మెల్యేలు

అమరావతి : ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును మంత్రులు, ఎమ్మెల్యేలు కలిశారు. సచివాలయ భవంతులు, అసెంబ్లీ ఆకృతులు, ఎమ్మెల్యే క్వార్టర్స్‌పై ఎమ్మెల్యేలు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారితో చంద్రబాబు మాట్లాడుతూ, డిసెంబర్ నాటికి ఎమ్మెల్యే క్వార్టర్లు సిద్ధమవుతాయని, క్లబ్ హౌస్, స్విమ్మింగ్ పూల్, జిమ్ సహా సకల సౌకర్యాలతో ఎమ్మెల్యే క్వార్టర్ల నిర్మాణం జరుగుతుందని, సందర్శకుల కోసం ప్రతి క్వార్టర్‌లోనూ ప్రత్యేక హాల్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. నూతనంగా నిర్మించే అసెంబ్లీ భవనంలోకి అడుగుపెట్టాలన్న సంకల్పంతో కష్టపడి పని చేయాలని, వచ్చే ఎన్నికల్లో తాము గెలిస్తేనే ఇది సాకారమవుతుందని ఎమ్మెల్యేలతో చంద్రబాబు అన్నారు. ప్రభుత్వం కార్యక్రమాలను మరింతగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా చంద్రబాబు ఆదేశించారు.

బ్యాంకులను మోసం చేసిన టొటెం సంస్థ డైరెక్టర్లు అరెస్టు

హైదరాబాద్ : వందల కోట్ల రూపాయల మేరకు బ్యాంకులను మోసగించిన వ్యవహారంలో టొటెం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ డైరెక్టర్లను సీబీఐ అధికారులు శుక్రవారం అరెస్టు చేశారు. ఆ సంస్థ డైరెక్టర్లు తొట్టెంపూడి సలలిత్, కవితలను బెంగళూరులో అరెస్టు చేసినట్టు సమాచారం. కాగా, మొత్తం 8 బ్యాంకులను రూ. 1394 కోట్ల మేరకు సదరు సంస్థ మోసగించింది. హైదరాబాద్‌లోని యూనియన్ బ్యాంకును రూ. 313.84 కోట్ల మేరకు సదరు సంస్థ మోసగించింది. ఈ మేరకు యూనియన్ బ్యాంకు ఫిర్యాదు చేయడంతో ఆ సంస్థ డైరెక్టర్లు ఇద్దరు, మరికొందరిపై సీబీఐ కేసులు నమోదు చేసింది. గురువారం నుంచి టొటెం గ్రూప్ సంస్థల్లో సీబీఐ సోదాలు జరిపింది.

ఏ ప్రాంతీయ పార్టీ కూడా బీజేపీని నమ్మే స్థితి లేదు: మంత్రి సోమిరెడ్డి



అమరావతి : ఏ ప్రాంతీయ పార్టీ బీజేపీని నమ్మే పరిస్థితిలో లేదని ఏపీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఇన్నాళ్లూ రాష్ట్రం కోసం ఎన్నో అవమానాలు భరించామని, అమిత్ షా ఆపరేషన్ ఏడు రాష్ట్రాల్లో అన్నారని, ఏ ఆపరేషన్ కూ టీడీపీ భయపడదని అన్నారు. తెలంగాణలో బీజేపీనే టీడీపీతో తెగతెంపులు చేసుకుందని, ఈ నాలుగేళ్లూ తాము ధర్మాన్ని పాటిస్తే, బీజేపీ అధర్మాన్ని పాటించిందని, ఈశాన్య రాష్ట్రాలకు సాయం చేసిన కేంద్ర ప్రభుత్వం ఏపీని విస్మరించిందని మండిపడ్డారు. వైసీపీ అధినేత జగన్ తనపై ఉన్న కేసుల మాఫీ కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారని, అవినీతిపరులకు ప్రధాని మోడీ అపాయింట్‌మెంట్ ఇస్తున్నారని విమర్శించారు. టీడీపీకి చెందిన మరో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ, తమపై ఉన్న కేసుల మాఫీ, అవినీతి సొమ్మును కాపాడుకునేందుకు వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ప్రధాని చుట్టూ తిరుగుతున్నారని ఆరోపించారు. జగన్ ఫ్యాన్ స్విచ్ మోడీ దగ్గర ఉందని ఆయన విమర్శించారు.

మా గోడు సార్‌కు చెప్పండన్నా!


- ఏళ్ల కమానం వెట్టి చాకిరి చేశాం
- ఏ మాత్రం పట్టించుకోకుండా పక్కన పడేశారు
- ప్రమోషన్ల సంగతి పక్కనబెడితే ఉన్న ఉద్యోగం ఊడగొట్టారు
- సొంత రాష్ట్రంలో ఇంత కష్టం వస్తుందనుకోలేదు
- ఇప్పటికైనా మమ్మల్ని ఆదుకోండి సార్



ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్యను కలిసి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

మేజర్‌న్యూస్, హైదరాబాద్ : సొంత రాష్ట్రం వస్తే... కాంట్రాక్ట్ ఉద్యోగి అనే పేరు లేకుండా చేస్తానన్న ముఖ్యమంత్రి... అందుకు అనుగుణంగానే జీవో తీసుకు వచ్చి కొన్ని విభాగాల్లో కాంట్రాక్ట్ ఉద్యోగులకు రెగ్యులరైజ్ చేసి మాట నిలుపుకున్నారు. కాని అదే కోవలోకి వచ్చే తమ (డిగ్రీ కళాశాలల అధ్యాపకులు)ను మాత్రం ఏ మాత్రం పట్టించుకోకుండా గాలికి వదిలేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేసే రెగ్యులర్ అధ్యాపకులకు పదోన్నతులు కల్పిస్తూ... డిగ్రీ అధ్యాపకులుగా పోస్టింగులు ఇచ్చిన ప్రభుత్వ అధికారుల నిర్ణయం తమను రోడ్డు పాలు చేస్తుందని అనుకోలేదని వాపోతున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న తమ (27 మంది డిగ్రీ కళాశాలల కాంట్రాక్ట్ అధ్యాపకుల) స్థానంలో వేరే వారికి పోస్టింగులు ఇచ్చిన అధికారులు ప్రత్యామ్నాయంగా తమకు పునర్‌నియామకాన్ని ఇవ్వడం మర్చిపోయా రని అంటున్నారు. ఈ కోవలోని వచ్చే 27 మంది అధ్యాపకుల్లో దాదాపు 17 మందికి పైగా కాంట్రాక్ట్ అధ్యాపకుల సర్టిఫికెట్స్‌ను వెరిఫికేషన్ సైతం పూర్తి చేసిన అధికారులు ఆ తరువాత చర్యలకు పూనుకోవడం మానేశారన్నారు. ఉన్నత చదువులు చదివి, ఉన్నతమైన వృత్తిలో కొనసాగిన తాము... ఇలాంటి పరిస్థితుల్లో బతుకు బండి లాగలేక గతరెండు సంవత్సరాలుగా ఆర్థికంగా పూర్తిగా చితికిపోయామని, కుటుంబాలను పోషించుకునేందుకు అప్పుల పాలయ్యామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పరిణామాలను ఎవ్వరికీ చెప్పుకోవాలో తెలియక ఆవేదనకు గురవుతున్నా మని గోడుమంటున్నారు. చాలీ చాలని వేతనాలతో పరాయి పాలనలో వెట్టి చాకిరి చేసిన తామకు సొంత రాష్ట్రంలో ఎంతో కొంత మేలు జరుగుతుందని భావించి భంగపడ్డామని అంటున్నారు. కొట్లాడి రాష్ట్రాన్ని అయితే తెచ్చుకున్నాం కాని, తమ ఉద్యోగంలో మాత్రం తిరిగి చేరలేకపోతున్నామని అంటున్నారు. ఈ పరిస్థితికి కారణం ఎవ్వరో, అసలెవ్వరి నిర్లక్ష్యానికి తాము బలైపోతున్నామో తెలియక అయోమయంలో ఉన్న అధ్యాప కులు అందుబాటులో ఉన్న ప్రతి ఒక్కరిని కలిసి తమ గోడు వెల్లబోసుకుంటు న్నారు. చాలా చోట్ల ఖాళీలు ఉన్న పుటికీ, ఆ పోస్టుల్లో గెస్ట్ ఫ్యాకల్టీస్‌త పని చేయించుకుంటున్న ప్రభుత్వం తమకు ఉద్యోగం ఎందుకు ఇవ్వడం లేదో అర్థం కావడం లేదని అంటున్నారు. ఇందులో భాగంగానే ఈ 27 మంది నిరుద్యోగ అధ్యాపకులు గురువారం రాజధానిలో పలువురు నేతలను కలిసి వినతి పత్రాలను అందజేశారు. ఇప్పటికైనా... ప్రభుత్వం పెద్దలు, విద్యాశాఖ మంత్రి వర్యులు తమ పరిస్థితిని అర్థం చేసుకొని, సమస్యకు పరిష్కారం చూపాలని కోరుకుంటున్నారు.

సిఎమ్ కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



కోదాడ అర్బన్, మేజర్‌న్యూస్ :సిఎమ్ కెసిఆర్ గౌడల పక్షపాతి అని గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కౌన్సిలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, న్యాయవాది కెఎల్ఎన్ ప్రసాద్ పేర్కొన్నారు.శుక్రవారం గౌడ సంఘం ముఖ్య నాయకుల సమావేశం లో మాట్లాడారు.రాజధాని నగరంలో 5 ఎకారాల స్థలం గౌడ భవన్ కు, ఈత తాటి చెట్లకు పన్ను రద్దు, గీత కార్మికుల లైసెన్సుల రెన్యూవల్ గడువు 5 సంవత్సరాల నుండి 10 సంవత్సరాలకు పెంపు వంటి వరాల జల్లు కురిపించడం పట్ల ఆయన సిఎమ్ కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.టిఆర్ఎస్ ప్రభుత్వంలో సిఎమ్‌కెసిఆర్ పాలన లో గౌడ కులస్థులు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా చైతన్యవంతులు అవుతున్నారన్నారు. గౌడ కులుస్థుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సిఎమ్ కెసిఆర్ వెంట గౌడ కులస్థులు నడుస్తారన్నారు.ఈ సంధర్భంగా సిఎమ్ కెసిఆర్ కు ధన్యవాదాలు తెలిపారు.గౌడ యువజన సంఘాలు, విద్యావంతులు, గౌడ నాయకులు సిమ్ కెసిఆర్ పథకాల ను గ్రామాల్లొ ప్రచారం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ మట్టపల్లి శ్రీనివాస్ గౌడ్, పెండెం వెంకటేశ్వర్లు, ఖాజా గౌడ్, కాసాని మల్లయ్య యాదవ్, మండవ చంద్రయ్య గౌడ్, కారింగుల లక్ష్మయ్య గౌడ్, గుండగోని పాపారావు, మేకపోతుల సత్యనారాయణ గౌడ్, గండు సత్యనారాయణ, ఎలుగూరి సాయిరాం, కొంపెల్లి మంగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే ధ్యేయం

ఎక్సైజ్ శాఖ మంత్రి కె.ఎస్.జవహర్

(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : ముఖ్యమంత్రి ముఖ్య ఉద్దేశ్యం ఈ శాఖను ప్రధాన ఆదాయ వనరుగా కాకుండా, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ ఈ శాఖాను నిర్వర్తించమని భాధ్యతలను అప్పగించినప్పటి నుండి ప్రతి అంశంతో ఈ ప్రభుత్వం ముఖ్య లక్ష్యం ఆనంద ఆంధ్రప్రదేశ్, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నవోదయం కార్యక్రమం ద్వారా సమాజాన్ని చైతన్య పరచి రాష్ట్రాన్ని సారా రహిత రాష్ట్రంగా చేయాలని ముఖ్యమంత్రి సంకల్పాన్ని దాదావు 10 జిల్లాల్లో అమలు చేసామని ఎక్సైజ్ శాఖా మంత్రి కె.ఎస్.జవహర్ అన్నారు. మిగిలిన 3 జిల్లాల్లో కూడా 2 జిల్లాలో సిద్ధంగా ఉన్నాయని మరొక జిల్లాల్లో చేయడం జరిగిందన్నారు. గంజాయి పై ప్రధాన దృష్టి పెట్టి దాదావు ఈ రాష్ట్రంలో గంజాయి మెక్కలను 1 కోటి 65 లక్షల మొక్కలను, 10 వేల ఎకరాల్లో విస్తరించినటువంటి ఈ మొక్కలను ఈ సీజన్‌లో ధ్వసం చేయడం జరిగిందన్నారు. నవోదయం, గంజాయి సాగు నిర్మూలన వంటి చర్యల ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలనే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. బెల్ట్ షావులకు సంబందించి 10,687 కేసులను బుక్ చేయడం జరిగిందన్నారు. దాంతో పాటు 6 వేల 2 మంది అరెస్ట్ చేసి వ్యవస్థను పటిష్టం చేసుకుంటూ ముందుకెళ్ళడం జరిగిందన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్నటువంటి గంజాయిని ధ్వంసం చేయడం జరిగిందన్నారు. గిరిజన ప్రాంతాల్లో సాగుకు సంభందించి, గిరిజనులకు చైతన్యం కలగడం కోసం, గంజాయి సాగులో ఉన్న లాభం కంటే, పట్టుబడితే ఏ విధమైన నష్టాలు ఉన్నాయో వారికి వివరించడం కోసం కలాజాతలను ఏర్పాటు జరుగుతుందన్నారు. 70 కోట్ల రూపాయలను బిసి కార్పొరేషన్ ద్వారా ఏర్పాటు చేయడం, చంద్రన్న భీమాతో వారిని అనుసంధానం చేసి మరణానికి 5 లక్షలు ఇచ్చి ముందుకు వెళ్ళడం జరుగుతుందన్నారు.



సంస్కరణలో ఎంతో సంతృప్తి

ఎపి రెవెన్యూ శాఖ మంత్రి కెఇ కృష్ణమూర్తి



(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : రెవెన్యూ శాఖ పై దశాబ్ధాల నుంచి ప్రజల్లో పేరుకుపోయిన అసన్తృప్తిని, ఈ నాలుగు సంవత్సరాల కాలంలో చాలా మేరకు మేము తీసుకొచ్చిన సంస్కరణల ద్వారా తొలగించామనే సన్తృప్తి నాకు వుందని ఎపి రెవెన్యూ శాఖా మంత్రి కెఇ కృష్ణమూర్తి అన్నారు. ఈ నాలుగు సంవత్సరాలలో రెవెన్యూ శాఖ లో ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టి ప్రగతిని సాధించాం. దాని ఫలితంగానే జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు సాధించు కొని అన్ని రాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా నిలిచామన్నారు. జాతీయ స్థాయిలో 170 శాఖలు పోటీపడగా అందులో మన రిజిస్ట్రేషన్ శాఖ దక్కించుకుంది. విభాగంలో నమ్మదగిన, విశ్వసనీయమైన సంస్కరణలు చేపట్టినంతుకు గాను రిజిస్ట్రేషన్ శాఖ ప్రాజెక్టుకు కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా వారు అవార్డును ఇచ్చారన్నారు. జాతీయ స్థాయిలో, ఈ గవర్నెన్స్ క్యాటగిరీలలో రెవెన్యూ శాఖ అవార్డులు సాధించింది. 15 నిమిషాల్లో ఈ టైటిల్ డీడ్గ కమ్ పట్టాదార్ పాస్ బుక్ జారీ సాఫ్ట్ వేర్ కు అలాగే లోన్ ఛార్జ్ క్రియేషన్ సాఫ్ట్ వేర్ ప్రాజెక్టులకు అవార్డులు లభించాయన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడంలో దేశంలోనే ముందుందన్నారు. ముఖ్యమంత్రిగారి ఆలోచన మేరకు ఒక్క క్లిక్‌తో భూమికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని అందించే భూ–సేవ పథకాన్ని త్వరలో ప్రవేశపెడుతున్నాము. రాష్ట్రంలోని పట్టాదారుని ప్రతీ భూభాగానికి ఆధార్ తరహాలో భూధార్ అనే విశిష్ఠ సంఖ్యను అందజే యడం జరుగుతుందన్నారు. ఇప్పటికే జగ్గయ్యపేట మండలంలోని 24 గ్రామా లు, ఉయ్యూరు మున్సిపాలిటీలో ప్రయోగాత్మకంగా పైలెట్ ప్రాజెక్టు చేపట్టా ము. త్వరలో రాష్ట్రమంతటా ప్రాజెక్టుని అమలు చేస్తామన్నరు. దేశంలోనే ఈ తరహా ప్రాజెక్టు ఎక్కడా అమలులో లేదు, మన రాష్ట్రంలోనే తొలిసారిగా అమలు చేస్తున్నామన్నారు. భూ–సేవలో వెబ్ సైట్లో మొత్తం 6 శాఖలకు సంబం. దించిన సమాచారం రెవెన్యూ, రిజిస్ట్రేషన్, సర్వే, మున్సిపల్, పంచాయితీరాజ్ మరియు అటవీశాఖకు సంబంధించిన సమాచారాన్ని అందుబాటులో ఉంచు తామన్నారు. మొత్తం 2 కోట్ల 84 లక్షల వ్యవసాయ భూముల వివరాలు పాటు 50 లక్షల పట్టణ ఆస్తులు మరియు 85 లక్షల గ్రామీణ ఆస్తుల వివరాలను దీని ద్వారా పొందవచ్చున్నారు. రైతులు తమ భూమి వివరాలను తెలుసుకోవడానికి అధికారుల చుట్టూ తిరిగి,వేసారి పోయే స్థితి నుంచి తన ఇంటి వద్ద నుంచే, భూవివరాలు తెలుసుకోవటమే కాకుండా, వాటి నకలును తీసుకొనే సౌలభ్యం కూడా కలిగించామన్నారు. సామాన్య ప్రజలు తమ ఆధార్ లేదా సర్వే నెంబర్ ద్వారా తమ భూరికార్డులు చూసుకొనే విధంగా వెబ్ ల్యాండ్గ ను తెలుగులో రూపకల్పన చేసి మీ–భూమి పేరుతో ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చాము. ఇందుకోసం భూరికార్డులన్నిటినీ ఆధార్ తో అనుసంధానం చేయ డం జరిగింది. ఆధార్ అనుసంధానం చేయడంలో మన రాష్ట్రం, దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని చెప్పడానికి సంతోషిస్తున్నామన్నారు. ప్రజలు, రైతులు తమ భూములు వివరాలు సరిగా లేకపోయినట్లైతే ఫిర్యాదు చేయటా నికి కూడా వెబ్ సైట్ లో వెసులుబాటు కల్పించాం. ఇప్పటివరకు 2 కోట్ల 91 లక్షల మంది ప్రజలు 5 కోట్ల 80 లక్షల భూ రికార్డులను వీక్షించడం జరిగింది. ప్రజల్లో అపూర్వమైన చైతన్యాన్ని చూసాం. ఇంతక ముందు ఈ అవకాశం లేక వివిధ ఆఫీసుల చుట్టూ తిరుగుతూ నానా ఇబ్బదులు పడ్డారన్నారు. ప్రభుత్వ పారదర్శక చర్యలవల్ల గ్రామ, గ్రామాల్లో వున్న ప్రజలు వారి వారి భూయాజ మాన్య హక్కులు చూసుకోవటానికి వీలు పడింది. గతంలో ఏ ప్రభుత్వం ఇటువంటి పారదర్శక చర్యలు తీసుకోలేదు. మీ– భూమి వెబ్‌సైట్‌లోని ఫిర్యా దులను జాయింట్ కలెక్టర్ గారు మానిటర్ చేసి సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. భూ రికార్డుల కంప్యూటరీకరణలో ఏవైనా తప్పులు దొర్లితే వాటిని సరిదిద్దేందుకు ప్రభుత్వం మీ ఇంటికి –మీ భూమి కార్యక్ర మాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమం ద్వారా రెవెన్యూ అధికారులు గ్రామాల్లో పర్య టించి రైతులకు తమ భూమి వివరాలు అందజేసి ఏవైనా తప్పులు ఉంటే అధికారులు రికార్డులను సరిచేశారు. కంప్యూటరీకరించిన భూరికార్డులు ట్యాంపర్ చేయకుండా తాహశీల్దార్ కు బయోమెట్రిక్ అధెంటికేషన్ పద్ధతిని కూడా ప్రవేశపెట్టామన్నారు. అన్నిటి కంటే సన్తృప్తికరమైన విషయం ఏమిటంటే, సంవత్సరాల తరబడి నోచుకోని గ్రామకంఠాల భూముల క్రమబద్దీకరణ, అలాగే కాంగ్రెస్ పరిపాలించిన దశాబ్ద కాలంలో మాజీ సైనికోద్యోగులు, స్వాతంత్ర్య సమరయోధులకు ఇచ్చిన భూముల బదిలీలకు సృష్టించిన అవరో. దాలు తొలగిస్తూ %చీూ% అవసరం లేకుండా బదిలీ చేసుకునే అవకాశం కల్పించామన్నారు. అంతే కాకుండా బ్రిటీష్ కాలం నుంచి పరిష్కారం నోచుకోని చుక్కల భూములను చట్టం ద్వారా క్రమబద్దీకరించేందుకు ఉత్తర్వులు ఇచ్చామన్నారు. నవ్యాంధ్ర రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే పరిశ్రమల కోసం, అలాగే విద్య మరియు వైద్య సంస్థల స్థాపనకు ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు, భూమార్పిడికి వెసులుబాటు కల్పించామన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని ఇళ్ళు నిర్మించుకున్న వారి స్థలాల క్రమబద్ధీకరించాం. కుటుంబాల వారికి ఉచితంగా క్రమబద్ధీకరించామన్నారు. పరిపాలనా సౌలభ్యం కోసం కొత్తగా 9 అర్బన్ తాలుకా ఆఫీసులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇవి విశాఖపట్నం, విజయ వాడ, గుంటూరు, కర్నూలు, మరియు నెల్లూరు పట్టణాల్లో ఏర్పాటు కాబోతు న్నాయి. నేను నిర్వహిస్తున్న రిజిస్ట్రేషన్ శాఖ డబుల్ డిజిట్ గ్రోత్ సాధిస్తూ రాష్ట్ర జిడిపి వృద్ధికి తన వంతు తోడ్పడుతుందని తెలియజేయడాని సంతోషి స్తున్నాను. 2017– 18 ఆర్థిక సంవత్సరానికి ఇచ్చిన 4 వేల కోట్ల లక్ష్యాన్ని దాటి సాధించామన్నారు.

బిజెపీదీ అదే బాట : మంత్రి నారా లోకేశ్




వెలగపూడి, సూర్య బ్యూరో : విభజన వల్ల ఆంధ్రప్రదేశ్ వెలిగిపోతోందని బిజెపీ నేతలు అనడం దారుణమని రాష్ట్ర ఐటీ శాఖమంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రజల్లో ఉన్న ఆందో ళనను అనేకసార్లు కేంద్ర ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మేరకు ఆయన గురువారం ట్వీట్లు చేశారు. ఏపీ గురించి ఒక్క క్షణం ఆలోచించడానికి కూడా కేంద్ర ప్రభుత్వ పెద్దలు సమయం కేటాయించలేదని ఆరోపించారు. పైగా, తమకు న్యాయం చేయాలని కోరితే ప్రజలను రెచ్చగొడుతున్నారని ఎదురుదాడికి దిగుతున్నారని లోకేశ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల్ని మోసం చేసి ఒక జాతీయ పార్టీ నామరూపాలు లేకుండా పోయిందని, ప్రస్తుతం బిజెపీ అదే బాటలో నడుస్తోందని లోకేశ్ అన్నారు.

ఐఐఐటీపై గంటా శ్రీనివాసరావు సమీక్ష



అమరావతి, సూర్య బ్యూరో : రాష్ట్ర ప్రభుత్వం ప్రకాశం జిల్లాల్లో ఏర్పాటు చేయ నున్న ఐఐఐ టీకి సంబం. దించి స్థల సేకరణపై మంత్రి గంటా శ్రీనివాస రావు శుక్ర వారం సమీక్షిం చారు. సచివాల యంలోని తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశం లో మంత్రి శిద్దా రాఘవరావు, ఎమ్మెల్యేలు కదిరి బాబు రావు, పోతుల రామా రావు పాల్గొని తమ అభిప్రాయాలను తెలియ జేశారు. స్థల సేకరణ అంశంపై విస్తృత చర్చ జరిగింది. ఎక్కడ పెట్టాలనే అంశంపై ప్రజాప్రతి నిధుల అభిప్రా యలను మంత్రి గంటా శ్రీనివాసరావు తెలుసుకున్నారు. రెండు రోజుల్లోగా మరోసారి స్థలాన్ని పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఐఐఐటీ ఒంగోలు డైరక్టర్ బసవరాజును మంత్రి గంటా ఆదేశించారు. సాధ్యాసాధ్యాలు, గతంలో జరిపిన పరిశీలనలను వివరించిన ఐఐఐటీ ఒంగోలు అధికారులు, కందుకూరు ఆర్డీవో మంత్రి గంటా కు వివరించారు. సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకొని ముందుకెళ్లాలని, ఆ నిర్ణయంలోపు స్థల సేకరణపై పరిశీలన జరిపి నివేదిక ఇవ్వాలని ఐఐఐటీ ఒంగోలు డైరక్టర్ ను మంత్రి గంటా ఆదేశించారు.


రాయలసీమపై భానుడి ఉగ్రరూపం



కర్నూలు సూర్య ప్రతినిధి : రాయలసీమ జిల్లా ల్లో భానుడు ఉగ్రరూపం దాల్చుతున్నాడు. సా. దారణం కంటే అత్యధికంగా ఉష్ణోగ్రతలు న మోదు కావడంతో ప్రజలు బెంబలెత్తుతు న్నా రు. మార్చి నెల పూర్తికాకముందే ఉష్ణోగ్రత 40 డిగ్రీలకు దాటడంతో ప్రజలు బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ఈ ఏడాది అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని భారత వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరించింది. ఈ తరుణంలో సాధారణం కంటే 2–3 డిగ్రీల వరకు అత్యధిక ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. ప్రధానం గా రాయలసీమ జిల్లాల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. గత వారం రోజులు గా తీవ్రమైన ఎండలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అనంతపురంలో ఇప్పటికే అత్యధికంగా 41, కర్నూలులో 40, నంద్యాలలో 39 డిగ్రీల ఉష్ణోగ్రత లు రికార్డవుతున్నాయి. రాత్రివూట ఉష్ణోగ్రతలు సైతం భారీగా పెరిగాయి. సీమ జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 డిగ్రీల వరకు పెరిగాయి. కర్నూలులో అత్యధికంగా 27, కడప, నంద్యాల, తిరుపతిలో 25 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇటు పగటి పూట బయటకు రావటానికి ఇబ్బందులు పడుతుంటే, రాత్రివూట సైతం ఇళ్లలో ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు.

బాలల హక్కులపై అవగాహన పెరగాలి

స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత



విజయవాడ, సూర్య బ్యూరో : బాలల హక్కులపై అవగాహన కల్పించడంతో పాటు వారి పరిరక్షణను స్వీకరించాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత తెలిపారు. విజయ వాడ ముధురానగర్‌లో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్ష ణ కమిషన్ నూతన కార్యాలయాన్ని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత ప్రారంభించారు. అనంతరం మంత్రి పరిటాల సునీత పాత్రికేయు మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల అనంతరం అమరావతి రాజధానిలో బాలల హక్కుల కోసం కమీషన్ కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించడం జరిగిందన్నారు. నేటి బాలలే రేపటి మంచి పౌరులుగా తీర్చిదిద్దడానికి మా శాఖ ఎంతో నిబద్ధతతో పనిచేస్తుందన్నారు. సమాజంలో నిరాధరణకు గురైన బాల బాలికలను మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో విశేషమైన సేవలు అందిస్తున్నా మన్నారు. టీమ్ వర్క్‌గా డిపార్ట్‌మెంట్ సమిష్టిగా నిర్ణయాలు తీసుకుని అమలు చేయడంలో నిబద్ధతగా పనిచేస్తున్నామన్నారు. ప్రతి బాల కార్మికునికి విముక్తి కల్పించి విద్యను అందుబాటులో ఉంచడంతో పాటు వారి సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఆచారం పేరుతో వెయ్యి మంది బాలబా లికలకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వాటిని అరికట్టడంలో మా శాఖ ఎంతో ముందుచూవుతో వ్యవహరిస్తుందన్నారు. సమాజంలో ఉన్న రుగ్మతలను అరికట్టడంతో పాటు చిన్నపిల్లల పెళ్లిళ్ళను అరికట్టడంలో అందరూ బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. చిన్నతనంలోనే పెళ్ళిళ్ళు చేయడం వల్ల ఆడపిల్లలకు ఎనీమియా లాంటి రుగ్మతలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. మైనర్ మ్యారేజెస్ చట్టరీత్యా నేరమని, ఎక్కడైనా ఇలాంటి పెళ్ళిళ్ళు జరిగితే 1098 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. గ్రామాలలోని అంగన్‌వాడీలలో అన్న అమృతహస్తం క్రింద పాలు, కొడిగుడ్లు, ఆకుకూరలు, సాంబారు తదితరమైనవి అందిస్తున్నామన్నారు. గర్భిణీలకు 7 నెలల తరువాత బాలామృతం క్రింద బలవర్ధకమైన ఆహారం అందిస్తున్నామ న్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్త్రీ , శిశు సంక్షేమ శాఖకు అడిగిన వెంటనే అన్నీ ఇస్తున్నారని తెలిపారు. ఎక్కడైనా అంగన్‌వాడి కేంద్రాలలో పాలు, గుడ్లు అందించడంలో అవకతవకలు జరిగితే సమాచారాన్ని తెలియజేయాల న్నారు. గ్రామాలలో ఎంతో మంది ఉన్నత చదువులు చదువుకున్న వారు ఉన్నారని వారు మరియు ఎన్‌జివోలు, నేతలు ముందుకు వచ్చి తమ ప్రాంతాలలోని అంగన్‌వాడి కేంద్రాలలో అందించాల్సిన బలవర్ధకమైన ఆహారం అందించడంలో కలసి రావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు బాల సంఘాలు, రక్షణ కమిటీలలో చేరి బాలల హక్కుల పరిరక్షణకు ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలోగల ఐ.సి.డి.యస్ లు మరియు జిల్లా బాలల రక్షణ విభాగం (డి.సి.పి.యు) కు సేవలకై సంప్రదించవచ్చున్నారు. బాల మరియు యుక్త వయస్సు కార్మిక నిషేధ మరియు నిర్మూలన చట్టం కాల్‌ప్రా అమలుకు అందరూ సహకరించి నిఘా ఉంచాలని, బాల కార్మిక రహిత ప్రాంతాలను ప్రోత్సహించాలన్నారు. బాలికల సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ వహించి లింగనిర్ధారణ పరిక్షలు వ్యతిరేకించి పిసిపిఎన్‌డిటి చట్టం అమలుకు సహకరించాలని, బాలికల నిష్పత్తి పెంచేందుకు సేవ్ గర్ల్‌చైల్డ్ వంటి చైతన్య కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. బాలలకోసం ప్రభుత్వం అమల్లో ఉన్న ముఖ్యమైన చట్టాలు, ప్రత్యేక పథకాలు పనితీరు పారదర్శకతతో జరిగేలా చూస్తూ సత్ఫలితాలిచ్చేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయవచ్చున్నారు. బాలల సమస్యలపై వాస్తవ స్థితిని మన జిల్లా ప్రజాప్రతినిధులకు నివేదించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ నూతన కార్యాలయ ప్రారంభ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కె.రవికుమార్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి కె.సునీత, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ జి.హైమవతి, సభ్యులు పివివి ప్రసాద్, వీఎస్ వి కృష్ణకుమార్, వి.గాంధిబాబు, కె.అప్పారావు, వై.రాజేశ్వర మ్మ, పి.పద్మలత, ఎన్‌జివోలు, తదితరులు పాల్గొన్నారు.

శాసనసభ్యుల క్రీడలను విజయవంతం చేయండి : మంత్రి కొల్లు రవీంద్ర



(వెలగపూడి సూర్య ప్రత్యేక ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యుల స్పోర్ట్స్, గేమ్స్ మీట్ 2018 ని విజయవంతం చేయాలనీ క్రీడల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పిలువు నిచ్చారు. ఈనెల 24,26 తేదిలలో విజయ వాడ లోని ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడి యం, దండమూడి రాజగోపాల్ మునిసిపల్ ఇండోర్ స్టేడియంలలో శాసనసభ్యుల క్రీడలు జరుగుతాయని మంత్రి తెలియజేసారు. శనివారం, సోమవారం జరిగే ఈపోటీలలో ముఖ్యమంత్రి జట్టు, స్పీకర్ జట్లు ఈపోటీలలో పోటీలలో పోల్గొంటాయని మంత్రి తెలిపారు. క్రీడలలో పాల్గొనేందుకు ఇప్పటికే శాసన సభ్యులు (పురుషూలు) 42 మంది, మహిళా శాసనసభ్యులు 12 మంది తమ పేర్లు నమోదు చేసుకున్నారు. పురుషూలకు క్రికెట్, బాట్మింటన్, టెన్నిస్, వాలీబాల్, అథ్లెటిక్స్, టగ్ ఆఫ్ వార్ తదితర క్రీడలలోనూ, మహిళా శాసనసభ్యులకు బాట్మింటన్,త్రోబాల్, టెన్నికాయిట్, అథ్లెటిక్స్, టగ్ ఆఫ్ వార్ తదితర క్రీడలలో పోటీలు జరుగుతాయని మంత్రి తెలియజేసారు. వీరిలో పలువురు సభ్యులు వేరువేరు క్రీడలలో పాల్గొంటున్నారు. ఇందుకోసం శాసనసభ్యులు(పురుషూలు) నుండి 113 ఎంట్రీలు, మహిళా శాసనసభ్యులు 26 ఎంట్రీలు నమోదయ్యాయి. శాసనసభ్యుల ఆటలపోటీలను కార్యక్రమంలో ప్రింట్, మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొని విజయవంతం చేయమని మంత్రి తెలియజేసారు.

బాక్సింగ్ చాంపియన్‌షిప్‌కు అఖిల్ ఎంపిక

విజయవాడ, సూర్య బ్యూరో : ఈ నెల 24 నుంచి 30 వరకు హర్యానాలో జిరిగే రెండవ జాతీయస్థాయి యూత్ నేషనల్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌కు కృష్ణాజిల్లా క్రీడాకారుడు బి.అఖిల్ ఎంపికైనట్లు ఆంధ్రప్రదేశ్ బాక్సింగ్ అసోసి యేషన్ సంయుక్త కార్యదర్శి, కృష్ణా జిల్లా అధ్యక్షుడు యువి.రాఘవులు ఒక ప్రకటనలో తెలిపారు. అఖిల్ 91+ కేజెస్ విభాగం లో ఈ చాంపియన్‌షిప్‌కు ఎంపిక య్యాడన్నారు.

తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ విభాగము, ప్రత్యేక కలెక్టరు, భూసేకరణ విభాగము
[illegible]
ఫారం–సి ప్రకటన
[illegible] (తెలంగాణ సవరణ) చట్టం–2016 (చట్టం నెం. 21/2017) ద్వారా సవరించబడిన కేంద్ర భూసేకరణ చట్టము, 2013 (చట్టము నెం. 30/2013) సెక్షన్ 11(1) [illegible] 10ఎ [illegible] (రూల్ 6/12 చూడుము)
ప్రత్యేక కలెక్టర్ ఫైల్ నెం. [illegible]/4320/2016–2 తేది : 13.03.2018
[illegible] 1.00 [illegible] తెలంగాణ ప్రభుత్వము / జిల్లా కలెక్టర్, ఆదిలాబాద్ గారు [illegible]
షెడ్యూలు
గ్రామము : [illegible] మండలము : [illegible] జిల్లా : ఆదిలాబాద్

[illegible]	[illegible]	[illegible]	పట్టాదారు (లు) పేరు(లు) తండ్రి / భర్త పేరుతో సహా	అనుభవదారు(లు) పేరు(లు) తండ్రి / భర్త పేరుతో సహా	[illegible]
1	2	3	4	5	6
18/60	[illegible]	1.00	[illegible] తండ్రి సీతారాం	[illegible] తండ్రి [illegible]	-
	మొత్తం	1.00			


[illegible]
భూసేకరణ అధికారి & రెవెన్యూ డివిజనల్ అధికారి, [illegible] — సంయుక్త కలెక్టర్ ఆదిలాబాద్ — జిల్లా కలెక్టర్ ఆదిలాబాద్
DIPR RO No.: 1728/LA/PP/2017-18

మెప్మా పట్టణ సమాఖ్య అవార్డుల ప్రదానం



న్యూఢిల్లీ, సూర్య బ్యూరో : ఢిల్లీలో కేంద్ర గహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ హారదీప్ సింగ్ పూరి చేతుల మీదుగా మెప్మా పట్టణ సమాఖ్యలు అవార్డులను అందుకు న్నారు. గహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛ త ఎక్సెలెన్స్ అవార్డులలో మెప్మా పట్టణ సమాఖ్యలు అవార్డులను పొందయి. మొత్తం 57 అవార్డులు ప్రకటించగా 10 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెప్మా పట్టణ సమాఖ్యలకు దక్కాయి. స్వచ్ఛ భారత్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నందుకుగాను మెప్మా పట్టణ సమాఖ్యలకు కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డులను ప్రక టించింది. ఇందులో గుంటూరుకు రెండు అవార్డులు రాగా నరసరావుపేట, తెనాలి, సత్తెనపల్లి, చీరాల, చీమకుర్తి, సామర్లకోట, నెల్లిమర్ల, సాలూరు పట్టణ మెప్మా సమాఖ్యలు ఒక్కో అవార్డును పొంది నాయి. రాణిఖీ సిటీలు, పట్టణ పరిశుభ్రత కార్యక్రమాలలో పాల్గొని శుక్రవారం భారత ప్రభుత్వంచే స్వచ్ఛత ఎక్సలెన్స్ అవార్డులు స్వీకరిం చిన మెప్మా పట్టణ సమాఖ్యలు రాష్ట్ర గౌరవాన్ని జాతీయ స్థాయిలో గర్వపడేలా చేసారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు మరియు వురపాలక శాఖ మంత్రి నారాయణ గారు అభినందించారు. జాతీయ స్థాయిలో 10 అవార్డులు రావడం ఆంధ్రప్రదేశ్ మహిళా శక్తికి నిదర్శనమని అందరి ప్రసంసలను పొందుతున్నాయి అని మెప్మా ఎండీ పి. చిన్నతాతయ్య హర్షం వ్యక్తం చేశారు.

బ్రహ్మోత్సవాలకు ఏకశిలానగరం ముస్తాబు



(ఒంటిమిట్ట సూర్య ప్రత్యేక ప్రతినిధి) :పురాతన చార్త్రిక ప్రాశస్త్యం గల ఒంటిమిట్ట కోదండరామాలయం. బ్రహ్మో త్సవాలకు ఏకశిలానగరం ముస్తాబైంది. మార్చి 24న అంకురార్పణ, 25న ధ్వజారోహణం. తిరుమల తిరుపతి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న కడప జిల్లా ఒంటిమిట్ట లోని శ్రీకోదండరామస్వామివారి ఆలయం వార్షిక శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతోంది. ఈ ఆలయానికి వురాతన, చార్త్రిక ప్రాశస్త్యం ఉంది. ఒకే శిలపై సీతారామ లక్ష్మణ దేవతామూర్తులు ఉండడం వల్ల ఒంటిమిట్టను ఏకశిలానగరం అని కూడా అంటారు.

ఆలయ చరిత్ర

వురాణాల ప్రకారం ఆలయ చర్త్రి ఇలా ఉంది. శ్రీమహా విష్ణువు త్రేతాయుగంలో శ్రీరామచంద్రునిగా అవతరిం చాడు. సీతాలక్ష్మణ సమేతుడై దండకారణ్యంలో సంచరి స్తుండగా సీతాదేవి దప్పిక తీర్చేందుకు భూమిలోనికి బాణం వేయగా నీరు బుగ్గ వుట్టింది.

అదే ఒంటిమిట్ట రామతీర్థం అయింది. సీతాన్వేషణ కోసం జాంబవంతుడు సహకరించాడు. ఆ జాంబవం తుడు సేవించిన సీతాల క్ష్మణ సమేత శ్రీ రామచంద్రుడే నేడు ఒంటిమిట్ట గుడిలో కొలువై ఉన్నాడు.

శాసనాల ప్రకారం


ఈ ఆలయాన్ని మూడు దశల్లో నిర్మించారని, 14వ శతాబ్దంలో నిర్మాణం ప్రారంభమై 17వ శతాబ్దంలో పూర్తయిందని ఇక్కడున్న శాసనాల ద్వారా తెలుస్తోంది. ఉదయగిరిని పాలించిన కంపరాయలు ఈ ప్రాంతంలో ఒకసారి సంచరిస్తాడు. వేట మీద జీవనం సాగించే వంట డు, మిట్టడు ఇక్కడికొచ్చిన కంపరాయలకు, ఆయన పరివారానికి శ్రీరాముడు స ష్టించిన బుగ్గనీటితో దప్పిక తీరుస్తారు. వీరిరువురి కోరికపై కంపరాయలు ఆలయా న్ని నిర్మించి ఒంటిమిట్ట గ్రామాన్ని ఏర్పాటుచేస్తాడు. క్రీ.శ 1356లో బుక్కరాయలు ఈ ఆలయాన్ని ప్రారంభిం చాడు. ఆ తరువాత కాలంలో విజయనగరరాజులు, మట్లిరాజులు క్రమంగా గుడికి అంతరాళం, రంగమం టపం, మహాప్రాంగణం, గోవురం, రథం నిర్మించారు. ఒంటిమిట్ట చుట్టుపక్కల గ్రామాల రాబడిని ఆలయ కైంకర్యాలకు వినియోగించారు. వావిలికొలను సుబ్బారావు భిక్షాటన చేసి విరాళాలు సేకరించి ఆలయా నికి పూర్వ వైభవం తెచ్చారు.

రాములవారిపై సాహిత్యం : ఎందరో మహాకవులు తన సాహిత్యం ద్వారా శ్రీరామచంద్రుని కరుణకు పాత్రుల య్యారు. పోతన ఇక్కడే భాగవతాన్ని అనువదించినట్టు తెలుస్తోంది. అయ్యల రాజు తిప్పయ్య ఒంటిమిట్ట రఘు వీర శతకం చెప్పారు. రామభద్రుడు 'రామాభ్యుదయం' రచించారు. నల్లకాల్వ అయ్యప్ప ఒంటిమిట్ట రాముని వరం పొంది వరకవి అయ్యారు. ఉప్పు గొండూరు వేంకటకవి ఒంటిమిట్ట రశరథరామ శతకం చెప్పారు. వావిలికొలను సుబ్బా రావు ఆంధ్రవాల్మీకి రామాయణాన్ని మందర వ్యాఖ్యతో రచించారు. తాళ్లపాక అన్నమయ్య రామునిపై పలు సంకీర్తనలు ఆలపించారు.

మార్చి 24న అంకురార్పణ: శ్రీకోదండరామస్వామివారి వార్షిక శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు మార్చి 24వ తేదీ శనివారం ఘనంగా అంకురార్పణ జరుగనుంది. ఈ సందర్భంగా ఉదయం 4 నుంచి 6 గంటల వరకు వ్యాసా భిషేకం(మూలవర్లకు అభిషేకం), రాత్రి 8 నుంచి 10 గంటల వరకు అంకురార్పణ నిర్వహిస్తారు.

మార్చి 25న ధ్వజారోహణం: శ్రీకోదండరామస్వామి వారి ఆలయ వార్షిక శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు మార్చి 25న ఆదివారం ఉదయం 9.03 గంటలకు వ షభ లగ్నంలో ధ్వజారోహణం జరుగనుంది. సాయత్రం 4 నుంచి రాత్రి 7 గంటల వరకు పోతన జయంతి, కవి సమ్మేళనం కార్యక్రమాలు నిర్వహిస్తారు. రాత్రి 8 నుంచి 9.30 గంటల వరకు శేష వాహనంపై శ్రీ సీతారామలక్ష్మణులు భక్తులకు దర్శనమిస్తారు.

'ఆ బాధతోనే సినీపరిశ్రమపై అలా మాట్లాడా'




వెలగపూడి, సూర్య బ్యూరో : ఇటీవల సినీ పరిశ్రమపై తాను చేసిన వ్యాఖ్యలను ఉపసంహ రించుకుంటున్నట్టు తెదేపా ఎమ్మెల్సీ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిలో మాట్లాడారు. ఎవరినీ బాధపెట్టా లని తాను అలా మాట్లాడలేదని, సినిమావాళ్లు కూడా ఉద్యమం లోకి వస్తే రాష్ట్రానికి మేలు జరుగుతుందన్నదే తన ఉద్దేశ మని వివరించారు. సీఎంకు అండగా నిలవాలనే ఉద్దేశంతో తాను చేసిన వ్యాఖ్యలను వారు అర్థంచేసుకోవాలని కోరారు. చంద్రబాబు పడుతున్న కష్టానికి బాధ అనిపించే అలా మాట్లాడానన్నారు. క్లిష్టపరిస్థితుల్లో అందరూ సీఎంకు అండగా నిలవాలన్నదే తన ఉద్దేశమన్నారు. ఇటీవల సినీ పరిశ్రమపై రాజేంద్రప్రసాద్ చేసిన వ్యాఖ్యలు పార్టీకి చెడ్డపేరు తెచ్చాయంటూ ఎంపీ మురళీ మోహన్ ముఖ్యమంత్రికి చంద్రబాబుకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు & భవనముల శాఖ
టెండరు ప్రకటన
సంగారెడ్డి జిల్లాలోని సంగారెడ్డి వద్ద ఇం.నం. 3-5-52 యొక్క క్వార్టర్ నం.6కు మైనర్ మరమ్మత్తుల కొరకు టెండర్లు కోరబడుతున్నవి. పని సుమారు విలువ: రూ. 0.700 లక్షలు. టెండరు షెడ్యూళ్ళ కొరకు దరఖాస్తు స్వీకరణ మరియు టెండరు షెడ్యూళ్ళ జారీ తేది: 21-03-2018 నుండి 28-03-2018, మ.12.00గం.వరకు. టెండర్ల స్వీకరణ తేది: 21-03-2018 నుండి 28-03-2018, మ.2.00గం.వరకు. టెండర్లు తెరచు తేది: 28-03-2018, మ.3.00గం.కు. తదుపరి వివరాలను దిగువ సంతకందారు నుండి పొందవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), జిల్లా R&B అధికారి సంగారెడ్డి జిల్లా
DIPR RO No.3432/CL/Advt/1/1/2017-18, Dt: 23/3/2018



అమెరికా, చైనాల వ్యాపార యుద్ధం



అమెరికాతో వాణిజ్య యుద్దానికి చైనా సై అంది. చైనాలో అమెరికా వస్తువుల దిగుమతులకు చెక్ పెట్టేందుకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ చర్యలు తీసుకొంటున్నారు. ఇప్పటికే చైనా వస్తువులకు అమెరికాలో దిగుమతి చేసుకోవడానికి ట్రంప్ చెక్ పెట్టాడు. దీనికి విరుగుడుగా చైనా కూడా అదే ఫార్మ్యులాను అనుసరించాలని నిర్ణయం తీసుకొంది. అమెరికా, చైనా దేశాల మధ్య ట్రేడ్ వార్ కొనసాగుతోంది. అమెరికాతో వాణిజ్య యుద్దానికి తమకు ఎలాంటి భయాలూలేవని చైనా స్పష్టం చేసింది. స్టీల్, అల్యూమినియం దిగుమతులపై అమెరికా దిగుమతి సుంకానికి ప్రతిస్పందనగా వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్‌ను ఆశ్రయించనుంది. అమెరికాపై చట్టపరమైన చర్యల కోసం చైనా ప్రయత్నాలు చేసే అవకాశం కనిపిస్తోంది. ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు జోక్యం చేసుకోవాలని డబ్ల్యు టిఓను కోరనున్నట్టు చైనా ప్రకటించింది.



చైనాకు చెందిన ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తులపై దిగుమతి సుంకం విధిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయం తీసుకుని సంతకం చేయటంపై ఇరుదేశాల మధ్య భారీ వాణిజ్య యుద్ధానికి కారణమైంది. తమ దేశానికి ఉత్పత్తి అవుతున్న చైనా వస్తువులపై 60 బిలియన్ డాలర్ల సుంకాలను ప్రతిపాదించాలని నిర్ణయించింది. 30 రోజుల సంప్రదింపుల తర్వాతే ఈ నిర్ణయాన్ని అమలు చేస్తామని అమెరికా ప్రకటిం చింది. దీనికి చైనా కౌంటర్ ఇచ్చింది. అమెరికా నుండి దిగుమతయ్యే డ్రైఫ్రూట్స్, వైన్, స్టీల్ పైపులపై 15 శాతం, పంది మాసం ఉత్పత్తులపై 25 శాతం సుంకం విధించాలని చైనా భావిస్తోంది. రెండు దేశాల మధ్య వాణి జ్య సమస్యలపైఒప్పందం కుదరనిపక్షంలోనే 3 బిలియన్ డాలర్ల మేరకు సుంకం విధించనుంది చైనా.

'అమెరికాఫస్ట్'

అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ పదవీ బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తవుతోంది. అధికారం చేపట్టిన వెంటనే 'అమెరికాఫస్ట్' అంటూ అమెరికన్ల ప్రయోజనాల పరిరక్షణ పేరుతో ఆయన ప్రవేశపెట్టిన నూతన విదేశాంగ విధానం అటుఅమెరికాను మాత్రమే కాక యావత్ ప్రపంచాన్ని భారీ కుదుపు కుదిపింది. ఈ ప్రకంపనల ప్రభావం కొత్త ఏడాదిలో కూడా కొనసాగే సూచనలు కన్పిస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన ట్రంప్ విధానాల జాబితాను న్యూయార్కు చెందిన కౌన్సిల్ ఆన్ ఫారిన్ రిలేషన్స్ అనే సంస్థ విడుదల చేసింది. ఇందులో ముఖ్యంగా ఏడు ముస్లిం దేశాల నుండి పౌరుల రాకపోకలపై నిషేధం, అంతర్జాతీయ ఒప్పందాలు, సంస్థల నుండి వైదొలగటం, జెరూసలేంను ఇజ్రాయిల్ రాజధానిగా గుర్తించటం వంటి వాటితోపాటు తనకు ఇష్టం లేని దేశాలను హేళన చేసేందుకు ఆయన ఉపయోగించిన పదజాలం వంటివి ఈ జాబితాలో అగ్రభాగాన నిలిచాయి.

ట్విప్లొమసీ

ట్రంప్ తన విధాన నిర్ణయాలను ప్రకటించేందుకు ట్విట్టర్ను ఉపయోగిస్తుండటాన్ని పరిశీలకులు ముద్దుగా 'ట్విప్లొమసీ' అని పిలుచుకుంటున్నారు. ప్రధానమైన అనేక విధాన నిర్ణయాలను ఆయన ట్విట్టర్ ద్వారానే ప్రకటించిన విషయం తెలిసిందే. వైట్‌హౌస్‌లో అడుగు పెట్టిన తొలి సంవత్స రంలోనే ట్రంప్ పారిస్ వాతావరణ మార్పుల నుండి అమెరికా వైగొలుగుతోందని ప్రకటించారు. దీనితో పాటు గ్లోబల్ ఇంపాక్ట్ ఆన్ మైగ్రేషన్ ఒప్పందం, ఐరాస సాంస్కృతిక విద్యా విభాగం యునెస్కో, ట్రాన్స్ పసిఫిక్ భాగస్వామ్య (టిపిపి) ఒప్పందం వంటి వాటి నుండి కూడా అమెరికా తప్పుకుంటోందని ప్రకటిం చారు. ఈ సంస్థలు, ఒప్పందాలు, అమెరికా నుండి నిధులు తీసుకోవటమే తప్ప అమెరికా ప్రయోజనాలకు ఏమాత్రం ఉపయోగపడటం లేదని ఆయన ఆరోపించారు. కొత్త సంవత్సరంలోకి ప్రవేశించటానికి కొద్ది రోజుల ముందు ట్రంప్ మాట్లాడుతూ ఉ.కొరియా అధ్యక్షుడు కిమ్ జొంగ్ ఉన్ వద్ద ఉన్న అణ్వాయుధ 'బటన్' కన్నా తన ముందు ఇంకా పెద్ద బటన్ వుందంటూ అహంకార పూరితంగా వ్యాఖ్యానించాడు. తరువాత 2015లో అమెరికాతో సహా ఆరుదేశాల కూటమితో ఇరాన్ కుదుర్చుకున్న అణుసహకార ఒప్పందాన్ని రద్దు చేస్తామని బెదిరించారు. దీనికితోడు పాకిస్తాన్‌కు అందిస్తున్న సైనిక సాయాన్ని సస్పెండ్ చేయాలన్న ఆయన నిర్ణయం ఆ దేశానికి తీవ్ర ఆగ్రహం కలిగించింది. ఈ చర్య ద్వారా అమెరికా ఉగ్రవాదంపై పోరులో ప్రధాన భాగస్వామిని కోల్పోయిందని పాక్ విదేశాంగ మంత్రి క్వాజా ఆసిఫ్ వ్యాఖ్యా నించటం గమనార్హం.

మీడియాతోనూ పెడమొఖమే

ఇతర దేశాలతోనే కాదు.. దేశంలోని మీడియాతో సైతం ట్రంప్ ఎడమొహం, పెడ మొహంగా వ్యవహరిస్తున్నారు. ట్రంప్ తన విధాన నిర్ణయాలను ప్రకటిం చేందుకు వినియోగించే ట్విట్టర్ ఖాతాలో ఆయన పదే పదే 'బూటకపు వార్తల' (ఫేక్ న్యూస్) మీడియా అంటూ ఇప్పటికీ అభివర్ణి స్తుండటం మీడియా వర్గాలను తీవ్ర ఆగ్రహానికి గురి చేసింది. ట్రంప్ ట్వీటింగ్ వ్యసనం ఆయన ఇతరులను హేళన చేసేందుకు ఉపయోగించే పదజాలంతో ముడిపడి వుండటం 'ట్విప్లొమసీ'ని అధ్య యనం చేసే కొందరు పరిశోధకులను ఆకర్షించింది.



ఏం జరుగుతోంది.

చైనా వల్ల అగ్రరాజ్యం అమెరికా కూడా సతమతమవుతుంది. చైనా వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఒడుదొడుకులకు లోనవుతుంది. దీని ప్రభావం అమెరికా ఉద్యోగాలపై కూడా ప్రభావం చూపుతోంది. ఈ పరిస్థితికి చైనా దిగుమతులే కారణం. చైనా దిగుమతుల వల్ల... దేశంలో వేలాది పరిశ్రమలు మూతపడి, 20 లక్షల ఉద్యోగాలు తగ్గిపోయినట్లు అమెరికా ఆరోపిస్తుంది.

చైనా అనైతిక వాణిజ్య విధానాలకు పాల్పడుతుందంటూ తీవ్ర విమర్శలు గుప్పించింది. అమెరికాలో ప్రతీ బిలియన్ డాలర్ల వాణిజ్యలోటుకు 6 వేల ఉద్యోగాలు పోతున్నాయని తెలిపింది. దిగుమతుల వల్ల చైనాలో 2 మిలియన్ (20లక్షలు) ఉద్యోగాలు పెరగ్గా, ఆ మేరకు అమెరికాలో ఉద్యోగాలు తగ్గాయని... అధ్యక్ష కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. చైనాతో.. అమెరికా వాణిజ్యలోటు 370 బిలియన్ డాలర్లకు చేరిందని... అమెరికా అధ్యక్ష కార్యాలయం తెలిపింది. దీంతో చైనా ఉత్పత్తులపై అమెరికా భారీ సుంకాలకు తెరతీసింది. చైనా నుంచి దిగుమతి అవుతున్న 60 బిలియన్ డాలర్ల ఉత్పత్తులపై పన్నులను సమం చేయాలని అధ్యక్షుడు ట్రంప్ అధికారులను ఆదేశించారు.

పోరు మేం కోరుకోవటంలేదు

అమెరికాతో ఏవిధమైనా వాణిజ్య పోరు ఉంటే ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మాత్రమే విపత్తు తెచ్చే అవకాశం ఉందని చైనా వాణిజ్య శాఖ మంత్రి జాంగ్ షాన్ ఆదివారం అన్నారు. అమెరికా అధ్యక్షుడు ప్రతిపాదించిన అల్యూమినియం, స్టీల్ సుంకాల పెంపుపై ఆయన విమర్శించారు. ట్రంప్ చైనాను లక్ష్యంగా చేసుకొం టున్నారని, ఈ వాణిజ్య చర్చలే లక్ష్యంగా ఉన్నట్లయితే తాము చట్టబద్ధమైన హక్కులకు రక్షణ కల్పించ డానికి మద్దతునిస్తున్నామని అన్నారు. చైనా వాణిజ్య పోరును కోరుకోవడం లేదన్నారు మిత్రరాజ్యాల నుండి వచ్చిన ఒత్తిడి కారణంగా, అమెరికా ఉక్కు దిగుమతులపై అల్యూమినియంపై పన్నుల నుండి కొంత మినహాయింపులను ఇవ్వాలని అమెరికాను యూరోపియన్ యూనియన్, జపాన్ కోరాయి ఇప్పటికే టోక్యో కూడా శాంతి చర్చలకు పిలుపునిచ్చింది..

భారీగా క్రుంగిన షేర్లు

అమెరికా – చైనా ట్రేడ్ వార్ నేపథ్యంలో స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ నష్టాలతో ప్రారంభమయ్యాయి. అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ ట్రేడ్ వార్‌కి తెరలేపారు. చైనాపై వాణిజ్య ఆంక్షలు విధించారు. దీంతో అమెరికా, ఐరోపా మార్కెట్లు డీలాపడ్డాయి. ఆ ప్రభావం మన దేశ మార్కెట్ల పైన కూడా పడింది. సెన్సెక్స్ 400కు పైగా కోల్పోయింది. నిఫ్టీ 10,000కు పైగా కిందకు పడిపోయింది. అమెరికా–చైనామధ్య ట్రేడ్ వార్ భయాలు నెలకొన్న నేపథ్యంలో మార్కెట్ భారీగా పతనమైంది. నిఫ్టీ 2018లో తొలిసారిగా పదివేల మార్కు పడిపోయింది. దాదావు అన్ని రంగాల షేర్లు నష్టాల్లో ఉన్నాయి. ఐసీఐసీఐ, టాటా స్టీల్, ఇన్ఫోసిస్, మారుతి సుజుకీ, యస్ బ్యాంకు తదితర షేర్లు భారీగా నష్టపోయాయి





అఖిల్ సినిమాకి అధికారిక ముద్ర



తొలిచిత్రం 'తొలిప్రేమ'తో ఘన విజయం అందుకున్న వెంకీ అట్లూరి తన తదుపరి చిత్రాన్ని అఖిల్ అక్కినేనితో చేయనున్నాడంటూ గత కొన్ని రోజులుగా వార్తలొస్తుండడం తెలిసిందే. అయితే ఇప్పటివరకు అధికారిక ముద్ర లభించని ఈ వార్తకు ఇప్పుడది లభించింది.

అఖిల్ అక్కినేని స్వయంగా ఈ వార్తను ధృవీకించారు. అంతేకాదు, 'తొలిప్రేమ' చిత్రానికి మ్యూజిక్ చేసిన తమన్.. ఈ చిత్రానికి కూడా మ్యూజిక్ చేయనున్నాడని చెప్పకనే చెప్పారు. వెంకీ అట్లూరి-తమన్‌లతో కలిసి తీసుకొన్న సెల్ఫీని అఖిల్ తన ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు.

తొలి చిత్రం 'అఖిల్' ఘోర పరాజయం కాగా.. మలి చిత్రం "హలో" కూడా అంతంతమాత్రం అనిపించుకుంది. ఈ నేపథ్యంలో అఖిల్ మూడో చిత్రం కోసం అక్కినేని అభిమానులంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. 'తొలిప్రేమ' చిత్రాన్ని బ్రహ్మాండంగా హ్యాండిల్ చేసిన వెంకీ అట్లూరికి మూడో సినిమా అవకాశం ఇవ్వడం ద్వారా నాగార్జున చాలా మంచి పని చేశాడని వారు ఆనందపడుతున్నారు.

'తొలిప్రేమ' నిర్మాత బి.వి.యస్.ఎన్.ప్రసాద్ అఖిల్ మూడో చిత్రాన్ని నిర్మించనున్నారు. అఖిల్ సరసన నటించే హీరోయిన్ కోసం ప్రస్తుతం అన్వేషణ జరుగుతోంది!!

ముగ్గురూ ముగ్గురే



ఎన్టీఆర్-రాజమౌళి-రామ్‌చరణ్ కాంబినేషన్‌లో డి.వి.వి.దానయ్య నిర్మిస్తున్న చిత్రానికి 'ఆర్.ఆర్.ఆర్' అనే వర్కింగ్ టైటిల్ పెట్టారు. దీంతో ఈ ప్రోజెక్ట్‌ను అధికారికంగా అనౌన్స్ చేసినట్లయ్యింది.

ఎన్టీఆర్-రామ్‌చరణ్‌లతో చాలా క్యాజువల్‌గా, ఎంతో క్లోజ్‌గా ఒక ఫోటో తీయించుకొని దానిని సోషల్ మీడియాలో రాజమౌళి వదలడం తప్ప.. ఈ సినిమా గురించి అటు దర్శకుడు రాజమౌళి కానీ, ఇటు హీరోలు ఎన్టీఆర్, రామ్‌చరణ్‌లలో ఏ ఒక్కరైనా కానీ, నిర్మాత డి.వి.వి.దానయ్య కానీ అధికారికంగా ప్రకటించలేదు.

రాజమౌళి సినిమా అంటే మ్యూజిక్ కీరవాణి, స్టైలింగ్ రమా రాజమౌళి, కెమెరా సెంథిల్ అని ఎలాగూ తెలిసిందే కాబట్టి ఇక మిగతా వివరాల కోసం ఎదురు చూడాలి అవన్నీ ఒక్కసారిగా కాకుండా వాయిదా పద్ధతిలో వెలువడనున్నాయి. ఈ చిత్రానికి 'ఇద్దరూ ఇద్దరూ' అనే టైటిల్ పరిశీలనలో ఉన్న విషయం తెలిసిందే!!

రాజుగాడు వచ్చేస్తున్నాడు



రాజ్ తరుణ్ కథానాయకుడిగా ఎ.కె.ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్న చిత్రం 'రాజుగాడు'. సంజనారెడ్డి దర్శకురాలిగా పరిచయమవుతున్న ఈ చిత్రంలో రాజ్ తరుణ్ సరసన అమైరా దస్తూర్ కథానాయికగా నటిస్తోంది. హిలేరియస్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ చిత్రం టీజర్ ఇటీవల విడుదలై విశేషమైన ఆదరణ చూరగొనడం తోపాటు సినిమా మీద మంచి హైప్ క్రియేట్ చేసింది. ఈ చిత్రాన్ని సమ్మర్ కానుకగా మే 11న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు దర్శకనిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు!!

మరో దర్శకనటుడు



ప్రతి మంచి దర్శకుడిలో, రచయితలో.. మంచి నటుడు ఉంటాడనే విషయం ఇప్పటికే అనేకసార్లు రుజువయ్యింది. కె.విశ్వనాథ్ నుంచి కాశీవిశ్వనాథ్ వరకు పలువురు దర్శకులు.. ఎల్.బి.శ్రీరామ్, తనికెళ్ల భరణి, పోసాని కృష్ణమురళి వంటి పలువురు రచయితలు ఇందుకు సజీవ ఉదాహరణలు.

ఇప్పుడు ఈ కోవలో మరో దర్శకుడు చేరిపోయాడు. అతని పేరు దేవి ప్రసాద్. 'ఆడుతూ పాడుతూ, లీలా మహల్ సెంటర్, బ్లేడు బాబ్జీ' వంటి సూపర్‌హిట్స్ ఇచ్చిన దేవిప్రసాద్ దర్శకత్వంలో రూపొందిన 'మిస్టర్ పెళ్లికొడుకు, కెవ్వు కేక' చిత్రాలు ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయాయి.

మళ్లీ తనదైన శైలిలో మరో హిలేరియస్ ఎంటర్‌టైనర్ తీసేందుకు గత కొంతకాలంగా సన్నాహాలు చేసుకుంటున్న దేవిప్రసాద్‌కి అనూహ్యరీతిలో ఆర్టిస్టుగా అవకాశమొచ్చింది. తను దర్శకత్వం వహించిన సినిమాల్లో సరదాగా అతిథి పాత్రలు పోషించి మెప్పించిన దేవిప్రసాద్.. నటుడిగా తన కొచ్చిన అవకాశాన్ని అద్భుతంగా వినియోగించుకున్నారు.

వేణు ఊడుగులను దర్శకుడిగా పరిచయం చేస్తూ నారా రోహిత్ సమర్పణలో శ్రీవిష్ణు హీరోగా నటించిన 'నీది నాది ఒకే కథ' చిత్రంలో దేవిప్రసాద్.. హీరో ఫాదర్‌గా నటించారు. తన తనయుడు ప్రయోజకుడు కావడం లేదని మథనపడుతూ.. దాని వల్ల వచ్చే కోపాన్ని తన కొడుకు మీద, భార్య మీద చూపెడుతూ సంఘర్షణకు లోనయ్యే మధ్య తరగతికి చెందిన ఓ సగటు తండ్రిగా దేవిప్రసాద్ పరిణితితో కూడిన పెర్ఫార్మెన్స్ ఇవ్వడం అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది.

మన తెలుగు చిత్ర పరిశ్రమకు మరో మంచి క్యారెక్టర్ ఆర్టిస్ట్ దొరికినట్లేనని అభిప్రాయపడుతూ అందరూ దేవిప్రసాద్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. చిత్ర దర్శకుడు వేణు ఊడుగుల రూపంలో మంచి దర్శకుడు టాలీవుడ్‌కి పరిచయమయ్యాడని డెబ్యూ డైరెక్టర్ వేణుని కూడా అందరూ అభినందిస్తున్నారు!!

ఉత్తరాది తనను చిన్న చూపు చూస్తుండడంతో ఇలియానా చూపు టాలీవుడ్ వైపు



టాలీవుడ్‌లో కోటి రూపాయల పారితోషికం తీసుకొన్న తొలి హీరోయిన్‌గా తన పేరిట అరుదైన రికార్డు కలిగిన ఇలియానా.. దక్షిణాదిలో నెంబర్ ఒన్ పొజిషన్‌లో ఉండగా.. తన అందానికి, టాలెంట్‌కి తెలుగు, తమిళ సినిమాలు సరిపోవు అన్నట్లుగా బిల్డప్ ఇచ్చి.. బాలీవుడ్ బాట పట్టింది.

ఈ అమ్మడు అక్కడికెళ్లి అయిదారు సంవత్సరాలవుతోంది. 'బర్ఫీ' మొదలుకొని 'రైడ్' వరకు అర డజనుకు పైగానే సినిమాలు చేసింది. అయినా సరే, ఆశించిన రీతిలో ఈమెకు అక్కడ అవకాశాలు రావడం లేదు. ఎవరైనా ఫామ్‌లో ఉన్న హీరోతో కాకుండా.. ఊరూ పేరూ లేని ఫోటోగ్రాఫర్‌తో ఎఫైర్ పెట్టుకోవడం ఇలియానా కెరీర్‌ని తీవ్రంగా ప్రభావితం చేస్తోందని బాలీవుడ్ ట్రేడ్ పండిట్స్ అంచనా వేస్తున్నారు.

ఇలియానా తాజాగా నటించిన 'రైడ్' చిత్రం మంచి వసూళ్లు సాధిస్తూ వంద కోట్ల క్లబ్‌లో ప్రవేశించేందుకు పరుగులు తీ'స్తున్నా.. అందులో ఇలియానా పోషించిన పాత్రకు తగిన గుర్తింపు రావడం లేదు.

ఈ నేపథ్యంలో ఇలియానా మళ్లీ తెలుగులో నటించేందుకు ఆసక్తి చూపిస్తోందని తెలుస్తోంది. ఈమేరకు ఆమె తనకు గల పరిచయాలతో స్పష్టమైన సంకేతాలు పంపిందని సమాచారం.

పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రవితేజ హీరోగా రూపొందిన 'దేవుడు చేసిన మనుషులు' తెలుగులో ఇలియానా నటించిన చివరి సినిమా. ఈ సినిమా షూటింగ్ మధ్యంలో ఉండగానే ఇలియానా బాలీవుడ్‌కి వెళ్లిపోయింది.

అయితే ఇప్పుడు తెలుగులో కాంపిటీషన్ ఒక రేంజ్‌లో ఉంది. పూజా హెగ్డే, సాయిపల్లవి, అనుపమ పరమేశ్వరన్, కీర్తి సురేష్ వంటి పలువురు హీరోయిన్లు ప్రస్తుతం టాలీవుడ్‌ని రూల్ చేస్తున్నారు. మరి ఈ పరిస్థితుల్లో ఇలియానా మళ్లీ తెలుగులో ఎంట్రీ ఇచ్చినా.. మునుపటి వైభవం పొందగలుగుతుందా అంటే చెప్పడం కష్టమే!!

మేరీ ప్యారీ మెహరీన్ అంటున్న నాగశౌర్య?



ఛలో'తో సూపర్ హిట్ కొట్టిన యువ కథానాయకుడు నాగశౌర్య తదుపరి చిత్రం కూడా సొంత నిర్మాణ సంస్థలో రూపొందుతుండడం తెలిసిందే. మొన్న ఉగాది నాడు పూజా కార్యక్రమాలు జరుపుకున్న ఈ చిత్రం ద్వారా శ్రీనివాస్ చక్రవర్తి దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. 'ఛలో' చిత్రం ద్వారా వెంకీ కుడుములను దర్శకుడిగా పరిచయం చేసినట్లే.. ఈ చిత్రం ద్వారా మరో డైరెక్టర్‌ని ఇంట్రడ్యూస్ చేస్తుండడం విశేషం. 'ఎట్ నర్తనశాల' అనే పేరుతో తెరకెక్కనున్న ఈ చిత్రంలో మెహరీన్ పిర్జాదాను హీరోయిన్‌గా ఎంపిక చేసుకున్నట్లు తెలుస్తోంది.

'ఛలో' చిత్రానికి మ్యూజిక్ చేసిన మణిశర్మ తనయుడు మహతి సాగర్ 'నర్తనశాల'కు కూడా మ్యూజిక్ చేస్తుండగా.. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ విజయ్ సి.కుమార్ కెమెరామెన్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ అతి త్వరలో మొదలు కానుంది!!

ప్రియా ప్రియా.. చంపొద్దే!



ప్రియ ప్రకాష్ వారియర్ నటిస్తున్న 'ఒరు ఆదార్ లవ్' చిత్రం కోసం కేరళ ప్రేక్షకులతోపాటు, దేశవ్యాప్తంగా అన్ని భాషలకు చెందిన ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్న సంగతి తెలిసిందే.

ప్రియాకి ఏర్పడిన పాపులారిటీని క్యాష్ చేసుకునేందుకు మన తెలుగు నుంచి కూడా పలువురు నిర్మాతలు ఈ చిత్రం తెలుగు అనువాద హక్కుల కోసం పోటీ పడ్డారు.

చివరికి ఓ ప్రముఖ నిర్మాత ఈ చిత్రం తెలుగు హక్కులు దక్కించుకున్నాడని, ఇందుకుగాను ఆయన రెండున్నర కోట్లు చెల్లించాడని సమాచారం అందుతోంది. ప్రస్తుతం అనువాద కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈ చిత్రం ప్రమోషన్ కార్యక్రమాల్లో పాలుపంచుకునేందుకు ప్రియా ప్రకాష్ వారియర్ హైద్రాబాద్ రానుందని కూడా తెలుస్తోంది!!

అతిలోకసుందరి స్థానం మాధురి దీక్షిత్‌దే





శ్రీదేవి హిందీలో ప్రవేశించాక అప్పటి హేమమాలిని, రేఖ వంటి అప్పటి స్టార్ హీరోయిన్లు బరిలో నుంచి హుందాగా తప్పుకొని శ్రీదేవికి పగ్గాలు అప్పగించేశారు. మన తెలుగుకే చెందిన జయప్రద కొంతమేర పోటీ ఇచ్చినప్పటికీ.. అప్పటికి తన వైవాహిక జీవితంలో ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉండడం వల్ల జయప్రదకు దక్కాల్సిన అవకాశాలు సైతం శ్రీదేవిని వెతుక్కుంటూ వెళ్లిపోయాయని చెబుతారు.

ఈ నేపథ్యంలో శ్రీదేవికి గట్టి పోటీ ఇచ్చిన నటీమణి ఎవరైనా ఉంటే అది మాధురి దీక్షిత్ మాత్రమే. డాన్స్‌లో, పెర్‌ఫార్మెన్స్‌లో శ్రీదేవికి మంచి పోటీ ఇవ్వగల సత్తా కూడా మాధురికి మాత్రమే ఉండేది. మాధురి నటించిన 'తేజాబ్, బేటా, పరిందా, సాజన్, హమ్ ఆప్‌కే హై కౌన్' వంటి చిత్రాలతో అసాధారణ విజయాలందుకొన్న మాధురి.. శ్రీదేవికి సరిసమానమైన గౌరవాభిమానాలందుకొన్నారు.

అందుకే.. శ్రీదేవి కోసం అనుకున్న పాత్ర కోసం ఇప్పుడు మాధురిని తీసుకుంటున్నారు. మాధురి కూడా శ్రీదేవి కోసం డిజైన్ చేసిన క్యారెక్టర్ చేయనుండడాన్ని గౌరవంగా భావిస్తోందని సమాచారం.

శ్రీదేవి కూతురు జాన్వి కపూర్‌ని హీరోయిన్‌గా పరిచయం చేస్తూ 'ధడకన్' చిత్రం నిర్మిస్తున్న కరణ్ జోహార్‌కి చెందిన ధర్మా ప్రొడక్షన్స్ శ్రీదేవితోనూ ఓ చిత్రం రూపొందించేందుకు అన్ని సన్నాహాలు చేసుకుంది. ఆలియా భట్, వరుణ్ ధావన్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రంలో సంజయ్‌దత్ ప్రధాన పాత్ర పోషిస్తున్నాడు. సంజయ్‌దత్‌కి జోడీగా శ్రీదేవిని తీసుకొని, ఆమె పాత్రను ప్రత్యేక శ్రద్ధతో డిజైన్ చేయించాడు కరణ్ జోహార్.

అయితే శ్రీదేవి అర్ధాంతర మృతితో, ఆమె స్థానాన్ని మాధురితో భర్తీ చేసేందుకు కరణ్ సన్నాహాలు చేస్తున్నారు. తన తల్లి పోషించాల్సి ఉన్న పాత్ర మాధురి పోషించనుండడం తనకు చాలా సంతోషాన్నిస్తోందని శ్రీదేవి కుమార్తె జాన్వి కపూర్ పేర్కొంటోంది!!



బీహార్‌లోనూ మూడో ఫ్రంట్

పాట్నా : బీహార్‌లో రెండు అసెంబ్లీ, ఒక లోక్ సభ సీటుకు జరిగిన ఎన్నికల్లో వెలువడిన ఫలితాలు రాష్ట్ర బీజేపీ సంకీర్ణ కూటమిలో చిచ్చు పెట్టాయి. బీజేపీ ప్రాభవం పడిపోతున్న విషయాన్ని ఈ ఫలితాల ద్వారా గ్రహించిన నితీష్ కుమార్ నాయకత్వంలోని జేడీయూ, రామ్ విలాస్ పాశ్వాన్ నాయకత్వంలోని లోక్ జనశక్తి పార్టీ రాష్ట్రంలో మూడో ఫ్రంట్ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాలని నిర్ణయించాయి. ఈ మేరకు ఆదివారం నితీష్ కుమార్, రామ్ విలాస్ పాశ్వాన్ గంటకు పైగా చర్చలు జరిపారు. ఆ తరువాత నితీష్ కుమార్ జన్ అధికార పార్టీ నాయకుడు, మధేపుర పార్లమెంట్ సభ్యుడు పప్పు యాదవ్‌తో చర్చలు జరిపారు. ఈ నేపథ్యంలోనే తమ రాష్ట్రానికి కూడా ప్రత్యేక హోదా కావాలని జేడీయూ బుధవారం పార్లమెంట్‌లో డిమాండ్ చేసింది. ఆ మేరకు ఓ నోటీసు కూడా అందజేసింది. ఆ డిమాండ్‌కు మద్దతు తెలియజేస్తూ లోక్ జన్ శక్తి పార్టీ కూడా ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ పరిస్థితిని గ్రహించిన బీజేపీ సీనియర్ నాయకులు ధర్మేంద్ర ప్రధాన్, భూపేంద్ర యాదవ్‌లు పాశ్వాన్‌ను, బీజేపీ ముస్లిం నాయకుడు షా నవాజ్ హుస్సేన్ నితీష్ కుమార్‌ను కలుసుకొని సంప్రదింపులు జరిపారు. బీహార్‌లో మత సామరస్యాన్ని కాపాడేందుకు కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా వారికి బీజేపీ నేతలు హామీ ఇచ్చినట్లు తెలిసింది. అయినప్పటికీ నితీష్, పాశ్వాన్ శాంతించలేదు. బీహార్ ఉప ఎన్నికల్లో హిందూ అగ్ర వర్ణాల వోట్ల కోసం బీజేపీ నాయకులు మత విద్వేషాలను రెచ్చగొట్టారు. ఇది నితీష్, పాశ్వాన్‌లకు ఎక్కువ కోపం తెప్పించింది. ఈ ఇరువురు నాయకులు రాష్ట్రంలో మూడో ఫ్రంట్‌ను ఏర్పాటు చేయాలనుకుంటున్నారు.

ఏ రాష్ట్రం నుంచి రాజ్యసభకు ఎవరు?

- రాజ్యసభలోని 59 స్థానాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల
- 33 మంది అభ్యర్థుల ఎన్నిక ఏకగ్రీవం
- తెలంగాణలో మూడు స్థానాలను అధికార టీఆర్ఎస్‌కే
- ఏపీలో మూడు స్థానాలు ఏకగ్రీవం
- బెంగాల్లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి నాలుగు స్థానాలు
- ఉత్తర్‌ప్రదేశ్‌లో భారతీయ జనతా పార్టీ 9 సీట్లు
- సమాజ్‌వాదీ అభ్యర్థి జయా బచ్చన్ గెలుపు

ఉత్తరప్రదేశ్		పశ్చిమ బెంగాల్		కర్నాటక		తెలంగాణ		జార్ఖండ్		ఛత్తీస్‌గఢ్		కేరళ	
బీజేపీ:	9	టీఎంసీ:	4	కాంగ్రెస్	3	టీఆర్ఎస్	3	బీజేపీ	-	బీజేపీ	1	ఎల్‌డీఎఫ్	1
ఎస్పీ	1	కాంగ్రెస్	1	బీజేపీ	1	కాంగ్రెస్	-	కాంగ్రెస్	-	కాంగ్రెస్	-	యూడీఎఫ్	-
బీఎస్పీ	-	లెఫ్ట్	-	జేడీ(ఎస్)	-	టీడీపీ	-	టీడీపీ	-	ఇతరులు	-	ఇతరులు	-
మొత్తం:	10	మొత్తం:	5	మొత్తం:	4	మొత్తం:	3	మొత్తం:	2	మొత్తం:	1	మొత్తం:	1





న్యూఢిల్లీ: రాజ్యసభలోని 59 స్థానాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల వగా.. 33 మంది అభ్యర్థుల ఎన్నిక ఏకగ్రీవమైంది. మిగతా 26 స్థానాలకు శుక్రవారం ఎన్నికలు నిర్వహించగా.. సాయంత్రం ఐదు గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభించారు. తెలంగాణలో మూడు స్థానాలను అధికార టీఆర్ఎస్ గెలుచుకుంది. ఏపీలో మూడు స్థానాలు ఏకగ్రీవమైన సంగతి తెలిసిందే. అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌లో పది రాజ్యసభ స్థానాలను భర్తీ చేస్తుండగా.. బెంగాల్లో ఐదు, కర్ణాటకలో నాలుగు, తెలంగాణలో మూడు స్థానాల చొప్పున ఎన్నికలు నిర్వహించారు. బెంగాల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నాలుగు స్థానాలను గెలుచుకుంది. టీఎంసీ నుంచి సిట్టింగ్ ఎంపీ నదిముల్ హక్, తొలిసారి రాజ్యసభ బరిలో నిలిచిన సుభాషిష్ చక్రబర్తి, అబిర్ బిస్వాస్, సంతను సేన్ రాజ్యసభకు ఎన్నికయ్యారు. టీఎంసీ మద్దతో కాంగ్రెస్‌కు చెందిన అభిషేక్ మను సింఘ్వీ రాజ్యసభకు ఎన్నికయ్యారు. కర్ణాటకలో అధికార కాంగ్రెస్ మూడు స్థానాల్లో గెలుపొందగా.. బీజేపీ ఒక్క సీటును దక్కించుకుంది. డాక్టర్ ఎల్ హనుమంతయ్యా, డాక్టర్ సయ్యద్ హుస్సేన్, జీసీ చంద్రశేఖర్ కాంగ్రెస్ నుంచి గెలవగా.. బీజేపీ నుంచి రాజీవ్ చంద్ర శేఖర్ విజయం సాధించారు. కేరళ నుంచి జేడీయూ రాష్ట్ర అధ్యక్షుడు వీరభద్ర కుమార్ రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీకి చెందిన సరోజ్ పాండే కాంగ్రెస్ అభ్యర్థి లేఖ్రామ్ సాహూపై గెలుపొందారు. యూపీలో అధికార బీజేపీ 8 స్థానాలను కైవసం చేసుకోగా.. సమాజ్ వాదీ పార్టీ ఒక్క స్థానం దక్కించుకుంది. ఓటేసే ముందు బ్యాలెట్ పేపర్‌ను పోలింగ్ ఏజెంట్‌కు చూపలేదనే కారణంతో జేవీఎం తమ పార్టీ ఎమ్మెల్యే ప్రకాష్ రామ్‌పై సస్పెన్షన్ వేటు వేసింది. జార్ఖండ్‌లో రెండు స్థానాలే ఖాళీఉండగా.. బీజేపీ నుంచి ఉర్నవ్, ప్రదీప్ కుమార్ సంథాలియా.. కాంగ్రెస్ నుంచి ధీరజ్ సాహూ పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ 7 సీట్లతో రెండో స్థానంలో నిలిచింది. 5 సీట్లు ఏకగ్రీవంగా గెలుచుకోగా, మరో రెండు సీట్లు తాజాగా గెలుచుకుంది. టీడీపీ ఏకగ్రీవంగా రెండు స్థానాలు గెలుచుకోగా, మరో సీటు కూడా తాజాగా దక్కించుకుని మొత్తం 3 సీట్లు కైవసం చేసుకుంది. వైఎస్ఆర్‌సీపీ ఏకగ్రీవంగా 1 సీటు దక్కించుకుంది. జేడీయూ ఏకగ్రీవంగా 2 సీట్లు, ఆర్జేడీ 2 సీట్లు గెలుచుకున్నాయి. శివసేన 1 సీటును ఏకగ్రీవంగా దక్కించుకుంది. బీజేపీ 3 స్థానాలను ఏకగ్రీవంగా గెలుచుకుంది. టీఆర్ఎస్ 3 స్థానాలనూ కైవసం చేసుకుంది.

టీఎంసీ పోటీ చేసిన నాలుగు సీట్లు కైవసం చేసుకుని పశ్చిమబెంగాల్‌లో తనకు తిరుగులేదని చాటుకుంది. ఐదో స్థానానికి టీఎంసీ బలపరిచిన కాంగ్రెస్ నేత అభిషేక్ మను సింఘ్వి కూడా గెలుపొందారు. కర్ణాటక, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ ఓట్ల లెక్కింపులో జాప్యం చోటుచేసుకుంది. క్రాస్ ఓటింగ్, ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదుల నేపథ్యంలో ఈ జాప్యం తలెత్తింది. ఉత్తర్‌ప్రదేశ్‌లో భారతీయ జనతా పార్టీ 9 సీట్లు గెలుచుకుంది. 8 సీట్లు గెలుచుకున్నట్లు ముందే ప్రకటించారు. 9వ అభ్యర్థిగా బీఎస్పీ నుంచి తలపడిన భీమ్‌రావ్ అంబేద్కర్ గెలుస్తారని అంతా ఆశించారు. అయితే 9వ సీటును కూడా బిజెపి గెలుచుకున్నట్లు అధికారులు ప్రకటించారు. క్రాస్ ఓటింగ్ జరిగినట్లు తెలుస్తోంది. యోగి వ్యూహంతో బిఎస్పీకి ఎదురుదెబ్బ తగిలింది. సమాజ్‌వాదీ పార్టీ నుంచి బిఎస్పీ అభ్యర్థికి మద్దతు లభిస్తుందని మాయావతి ఆశించారు. అయితే నిరాశే ఎదురైంది. గోరఖ్‌పూర్, ఫూల్పూర్ లోక్‌సభ నియోజకవర్గాల్లో ఎస్పీకి బిఎస్పీ మద్దతిచ్చింది. కానీ రాజ్యసభ ఎన్నికల్లో బిఎస్పీకి ఎస్పీ మద్దతివ్వలేదని తేలింది. తమ పార్టీ అభ్యర్థి పరాజయంపై బిఎస్పీ విచారం వ్యక్తం చేసింది. మరోవైపు సమాజ్‌వాదీ అభ్యర్థి జయా బచ్చన్ గెలిచారు.

జనసేనలోకి జేడీ లక్ష్మీనారాయణ?

రాజకీయ రంగ ప్రవేశంపై ఊహాగానాలు



హైదరాబాద్ : స్వచ్ఛంద పదవీ విరమణకు దరఖాస్తు చేసి వార్తల్లోకి ఎక్కిన సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ పవన్ కల్యాణ్ సారథ్యంలోని జనసేన పార్టీలో చేరనున్నట్టు ప్రచారం జరుగుతోంది. మరో వైపు ఆయనను తమ పార్టీలోకి తీసుకువచ్చేందుకు బీజేపీ నేతలు కూడా ఆయనతో టచ్‌లో ఉన్నట్టు చెబుతున్నారు. కర్నూలు జిల్లా శ్రీశైలానికి చెందిన లక్ష్మీనారాయణ 1990 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. జగన్ అక్రమాస్తుల కేసు, ఓబుళాపురం మైనింగ్ కేసుల దర్యాప్తుతో ఒక్కసారిగా ఆయన వెలుగులోకి వచ్చారు. సీబీఐ జాయింట్ డైరెక్టర్ (జేడీ)గా జగన్ కేసును దర్యాప్తు చేస్తున్న సమయంలో ఆయన పేరు మార్మోగిపోయింది. డిప్యూటేషన్ తరువాత తిరిగి ఆయన మహారాష్ట్ర వెళ్లిపోయారు. మరో వైపు స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లోనూ ఆయన చురుగ్గా ఉన్నారు. ఏపీ, తెలంగాణలో పలు కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. లక్ష్మీనారాయణ స్వచ్ఛంద ఉద్యోగ విరమణ విషయం తెలిసి అందరూ ఆశ్చర్యపోయారు. రాజకీయాల్లోకి వచ్చేందుకే ఆయన తన ఉద్యోగానికి రాజీనామా చేసినట్టు ఊహాగానాలు ఊపందుకున్నాయి. లక్ష్మీనారాయణతో బీజేపీ నేతలు కూడా టచ్‌లో ఉన్నట్టు చెబుతున్నారు. ఆయనను ఎలాగైనా పార్టీలో చేర్చుకునేందుకు పావులు కదుపుతున్నట్టు సమాచారం. ఆయన కనుక రాజకీయాల్లోకి వస్తే టీడీపీకే మంచిదని ఆ పార్టీ ఎమ్మెల్సీ పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. తన రాజకీయ రంగ ప్రవేశపై,వస్తున్న వార్తలను లక్ష్మీనారాయణ కొట్టిపడేశారు.

శశికళ కేసులో మరో ట్విస్ట్

స్వయంగా వెల్లడించిన ఆసుపత్రి చైర్మన్ ప్రతాప్ రెడ్డి



చెన్నై : తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి దివంగత జయలలిత కేసులో మరో ట్విస్ట్. తీవ్ర అస్వస్థతతో చెన్నై అపోలో ఆసుపత్రిలో జయ చేరిన తరువాత ఐసీయూలో సీసీ టీవీ కెమెరాలను ఆఫ్ చేసిన విషయం వెలుగులోకి వచ్చింది. ఐసీయూలో ఆమెకు చికిత్స అందించినన్ని రోజులు సీసీ టీవీ కెమెరాలను ఆఫ్ చేసినట్టు అపోలో చైర్మన్ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. జయ ఆసుపత్రిలోని ఐసీయూలో చేరిన తరువాత అక్కడి రోగులను ఇతర ఐసీయూలకు తరలించినట్టు చెప్పారు. 24 బెడ్‌లు ఉన్న ఐసీయూ మొత్తాన్ని ఆమెకే కేటాయించినట్టు చెప్పారు. ఆమెను ఎవరూ చూడకూడదనే ఉద్దేశంతోనే సీసీ టీవీ కెమెరాలను స్విచ్ఛాఫ్ చేసినట్టు వివరించారు. జయలలితకు ఆసుపత్రిలో అందించిన చికిత్స వివరాలను జస్టిస్ ఆర్ముగస్వామి కమిటీకి అందజేసినట్టు ప్రతాప్‌రెడ్డి తెలిపారు. జయ అపస్మారక స్థితిలోనే ఆసుపత్రిలో చేరినట్టు చెప్పిన ప్రతాప్ రెడ్డి డిశ్చార్జ్ చేసే సమయం వచ్చిందనుకుంటున్న సమయంలో ఒక్కసారిగా గుండె పోటు రావడంతో ఆమె మృతి చెందినట్టు వివరించారు.

కేసీఆర్ థర్డ్ ఫ్రంట్ విఫలమవుతుంది



న్యూఢిల్లీ : థర్డ్ ఫ్రంట్ ఏర్పాటు చేసి, జాతీయ స్థాయిలో చక్రం తిప్పాలని తెలంగాణ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు ఒక పక్కా వ్యూహంతో ముందుకు సాగుతున్న సంగతి తెలిసిందే. కేసీఆర్ ప్రయత్నాలకు పలువురు జాతీయ స్థాయి నేతల నుంచి మద్దతు కూడా లభించింది. తాజాగా ఈ ఫ్రంట్ పై, సీపీఎం అగ్ర నేత ప్రకాశ్ కరత్ పెదవి విరిచారు. బీజేపీకి, కాంగ్రెస్‌కు అతీతంగా మూడో కూటమిని నిర్మించడం అంత ఈజీ కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రాంతీయ పార్టీల మధ్య విధానాలు, ప్రయోజనాల్లో ఎన్నో వైరుధ్యాలు ఉంటాయని, ఇవన్నీ వాటి వాటి ప్రాధాన్యతలను ప్రభావితం చేస్తాయని తెలిపారు. ప్రాంతీయ పార్టీలన్నీ ఒకే గొడుకు కిందకు రావడం అంత సులువు కాదని అన్నారు. ఒకవేళ బీజేపీని ఓడించాలనుకుంటే రాష్ట్రాల్లో బీజేపీ వ్యతిరేక వోట్లు చీలకుండా చూసుకోవాలని సూచించారు. దీనికి తోడు డీఎంకే, ఆర్జేడీ వంటి పార్టీలు ఎప్పటికీ కాంగ్రెస్‌తోనే ఉంటాయని కారత్ తెలిపారు. ఇదే సమయంలో టీఆర్ఎస్, టీడీపీ, ఒడిశాలోని బీజేడీలు కాంగ్రెస్‌తో చేతులు కలపడానికి ఇష్టపడవని చెప్పారు. యూపీఏ తరహా కూటమిని మరోసారి ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్ యత్నిస్తోందని, ఇదే సమయంలో కాంగ్రెస్‌పై విశ్వసనీయత లేని ఇతర పార్టీలు దాని సారథ్యాన్ని సమ్మతించవని, దీంతో కాంగ్రెస్ కూటమి కూడా విఫలమవుతుందని కరత్ అన్నారు.

లోక్ పాల్ కోసం కదిలిన అన్నా హజారే



న్యూఢిల్లీ : సామాజిక ఉద్యమకారుడు అన్నా హజారే ఏడేళ్ల విరామం తరువాత మరోసారి లోక్ పాల్ వ్యవస్థ కోసం ఉద్యమం మొదలు పెట్టారు. అవినీతి నిర్మూలనకు లోక్ పాల్‌ను ఆచరణలో పెట్టాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో నిరవధిక నిరాహార దీక్షను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, లోక్ పాల్ బిల్లుతో 80 శాతం అవినీతి అంతం అవుతుందని, రాజకీయ నేతలు మాత్రం దానిని కోరుకోవడం లేదని అన్నారు. వారు లోక్ పాల్‌ను అమలు చేయకపోగా, ఇంకా నిర్వీర్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. తన సత్యాగ్రహ నిరసనకు ప్రభుత్వం అవాంతరాలు కల్పించేందుకు ప్రయత్నిస్తోందన్నారు. ఢిల్లీకి నిరసనకారులను తీసుకువచ్చే రైళ్లను రద్దు చేశారు. వారు హింసకు పాల్పడేలా చేయాలని అనుకుంటున్నారు. 'నా కోసం పోలీసులను నియమించవద్దని లేఖలు రాసినా గానీ, నియమించారు. మీ రక్షణ నన్ను కాపాడలేదు' అని హజారే ప్రభుత్వ తీరును ఎండగట్టారు. హజారే 2011లోనూ రామ్ లీలా మైదానంలో పెద్ద ఎత్తున నిరాహార దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే.

అగ్ని ప్రమాదం: 13 మంది మృతి

హోచిమిన్ సిటీ : వియత్నాంలోని హోచిమిన్ సిటీలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఓ నివాస సముదాయంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగి 13 మంది మృతి చెందారు. మరి 27 మంది తీవ్రంగా గాయపడ్డారు. అగ్ని ప్రమాదం జరిగిన మూడు భవనాల్లో 700 అపార్ట్‌మెంట్లు ఉన్నాయని, వాటిని ఆరు సంవత్సరాల క్రితమే నిర్మించారని అధికారులు తెలిపారు. మృతుల్లో ఎక్కువ మంది పొగ కారణంగా ఊపిరాడకపోవడంతో భవనం పైనుంచి దూకడంతో తీవ్ర గాయాలపాలై మృతి చెందినట్టు వెల్లడించారు. భవనం కింద వాహనాలు నిలిపి ఉంచే స్థలంలో ఈ ప్రమాదం చోటు చేసుకోవడంతో ప్రమాద తీవ్రత ఎక్కువైందని తెలిపారు. ప్రమాద స్థలంలో సుమారు 200 మంది అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు.

కేంద్రంపై కాంగ్రెస్ అవిశ్వాస అస్త్రం



న్యూఢిల్లీ : ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ప్రతిపక్షాలు ఏకమవుతున్నాయి. ఇప్పటి వరకు టిడిపి, వైసిపి కేంద్ర ప్రభుత్వంపై ఇచ్చిన అవిశ్వాస తీర్మానాలకు మద్దతు ఇచ్చిన కాంగ్రెస్ ఈసారి తానే స్వయంగా రంగంలోకి దిగింది. ఈ మేరకు ఆ పార్టీ లోక్‌సభా పక్ష నేత మల్లిఖార్జున ఖర్గే అవిశ్వాస తీర్మానాన్ని స్పీకర్ సుమిత్రా మహాజన్ కార్యాలయానికి పంపారు. మంగళవారం సభా కార్యకలాపాలకు సంబంధించిన జాబితాలో తమ అవిశ్వాస నోటీసును చేర్చాలని విజ్ఞప్తి చేశారు. మరో వైపు, శుక్రవారం కూడా సభ సక్రమంగా సాగ ్క మంగళవారానికి వాయిదా పడటంతో మరోసారి టిడిపి, వైసిపి తమ అవిశ్వా స తీర్మానాలను ఇచ్చాయి. గత శుక్రవారం టిడిపి అవిశ్వాస తీర్మానం ఇచ్చిన తరువాత పార్లమెంట్ ఉభయ సభల వాయిదాల పరంపర కొనసాగుతూ వస్తోంది. అవిశ్వాసానికి మద్దతు ఇవ్వాలని లోక్‌సభ కారిడార్‌లో శుక్రవారం కాంగ్రెస్ లోక్‌సభా పక్ష నేత మల్లిఖార్జున ఖర్గేను కూడా వైసిపి సభ్యులు కలిసి కోరడంపై ఆయన అసహనం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. అవిశ్వాస తీర్మానం ఇచ్చే ముందు తమతో సంప్రదించాల్సి ఉన్నప్పటికీ అలా చేయకుండా నోటీసు ఇవ్వడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. గత వారం జరిగిన కాంగ్రెస్ ప్లీనరీలో ఆంధ్ర ప్రదేశ్ వ్యవహారంపైనా చర్చించిన నేపథ్యంలో శుక్రవారం ఉదయం కాంగ్రెస్‌కు సంబంధించిన ముఖ్య నేతలంతా కలిసి చర్చించిన పిదప ఖర్గే కార్యాలయం నుంచి అవి శ్వాస నోటీసును సుమిత్రా మహాజన్ కార్యాలయానికి పంపారు. దేశంలో అనేక సమస్యలు ఉన్నాయని, రోజుకో బ్యాంకు కుంభకోణం వెలుగు చూస్తోందని, రాఫెల్ విమానాల కొనుగోళ్లలో అక్రమాలు తదితర అంశాలపై చర్చకు రాకుండా ప్రభుత్వం అడ్డుకొనేలా వ్యవహరిస్తోందని కాంగ్రెస్ ఆరోపిస్తూ వస్తోంది. ఇప్పటి వరకు పెట్టిన అవిశ్వాస తీర్మానాలను స్పీకర్ తిరస్కరిస్తున్న నేపథ్యంలో తాము పెట్టిన తీర్మానాన్ని మంగళవారం సభ కార్యకలాపాల జాబితాలో ఉంచాలని ఆయన కోరారు. దీనికి అనుగుణంగానే పార్లమెంట్ సమావేశాలు ప్రారంభానికి ముందే స్పీకర్‌తో భేటీ కావాలని కాంగ్రెస్ నిర్ణయించినట్టు తెలుస్తోంది. సభ ఆర్డర్‌లో ఉంచి అవిశ్వాస తీర్మానాలపై చర్చ, పూర్తి స్థాయిలో నిర్ణయం జరిగే విధంగా, చూడాలని స్పీకర్‌ను కోరనున్నట్టు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

ఫ్రాన్స్‌లో కలకలం... సూపర్ మార్కెట్‌లో కాల్పులు



పారిస్ : ఫ్రాన్స్‌లో కలకలం చెలరేగుతోంది. కార్కాసన్ పట్టణంలోని ఓ సూపర్ మార్కెట్‌లోకి ప్రవేశించిన ఓ దుండగీడు కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ఓ పోలీసుకి గాయాలయ్యాయి. సూపర్ మార్కెట్‌లోని పలువురిని బందీలుగా తీసుకుని బెదరిస్తున్నాడు. ఆ దుండగీడు ఇస్లామిక్ స్టేట్‌కు చెందిన ఉగ్రవాదిగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఓ తుపాకీతో ఆ దుండగీడు ఇప్పటికి ఐదు రౌండ్ల కాల్పులు జరిపాడని అక్కడి అధికారులు తెలిపారు.

బీమా కంపెనీ మాయాజాలం

రైతుకు నష్టపరిహారం 2 రూపాయలు!

చెన్నై : బీమా కంపెనీ రైతులకు అందజేసిన నష్టపరిహారంపై తమిళనాడు అసెంబ్లీ దద్దరిల్లిపోయింది. దాని వివరాల్లోకి వెళితే, వాతావరణం అనుకూలించక పంట నష్టపోయిన దిండిగల్, నాగపట్నం జిల్లాల్లోని రైతులకు దిండిగల్ కేంద్ర సహకార బ్యాంక్ నష్టపరిహారాన్ని చెక్కు రూపంలో అందజేసింది. కరుపసామి అనే రైతు 102 రూపాయల పంట బీమా చేయించగా, అతను నష్టపోయిన పంటకు 10 రూపాయల చెక్కు అందజేసింది. తిరుమలైసామి అనే మరో రైతు 50 రూపాయల ప్రీమియం కట్టగా, అతనికి 5 రూపాయల నష్టపరిహారం చెక్కు ఇచ్చింది. మరో రైతుకు 4 రూపాయల చెక్కు, ఇంకో రైతుకు 2 రూపాయల చెక్కులు అందజేసింది. ఈ చెక్కులను అసెంబ్లీలో ప్రదర్శించిన మాజీ మంత్రి, డీఎంకే నేత కె. పిచ్చాండి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2 రూపాయలకు ఏమి వస్తుందని ప్రభుత్వాన్ని నిలదీశారు. దీనికి తోడు ఈ చెక్కులను మార్చుకోవాలంటే 500 రూపాయలతో బ్యాంకు ఖాతా తెరవాల్సి ఉందని, 2 రూపాయల కోసం 500 ఖర్చుతో బ్యాంకు ఖాతా తెరవడాన్ని మించిన దారుణం ఏమి ఉంటుందని ఆయన ప్రశ్నించారు.

కృష్ణుడి పాత్రలో ఆమీర్ ఖానా?



ముంబయి : మహాభారతంను తెరకెక్కించాలనేది తన ఆలోచన అని ప్రముఖ బాలీవుడ్ నటుడు ఆమిర్ ఖాన్ తన మనసులో మాట వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. భారీ బడ్జెట్‌తో తెరకెక్కించాలనుకున్న ఈ సినిమాకు నిర్మాతగా రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ వ్యవహరిస్తారని బాలీవుడ్ వర్గాల సమాచారం. మహాభారతంలో కృష్ణుడి పాత్రను ఆమిర్ ఖాన్ పోషించాడనుకున్నారని బాలీవుడ్ వర్గాల సమాచారం. ఈ నేపథ్యంలో ఫ్రాన్స్‌కు చెందిన ప్రముఖ కాలమిస్ట్ ఫ్రాంకోయిస్ గ్వాటియర్ ఓ వివాదాస్పద ట్వీట్ చేశారు. 'ముస్లిం అయిన ఆమీర్ ఖాన్ మహాభారతాన్ని తెరకెక్కించడమేమిటి? ఆయన నటించడమేమిటి?' అని ప్రశ్నించారు. మహ్మద్ ప్రవక్త పాత్రలో ఓ హిందువు నటించేందుకు ముస్లిం మతస్థులు ఒప్పుకుంటారా? అంటూ రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేశారు. కాగా, ఈ ట్వీట్‌పై ప్రముఖ పాటల రచయిత జావేద్ అక్తర్ ఘాటుగా స్పందించారు. ఫ్రాన్స్‌కు చెందిన దర్శకుడు పీటర్ బ్రూక్స్ 'ది మహాభారత్'ను తెరకెక్కించలేదా? అని ప్రశ్నించిన అఖ్తర్ ఇలాంటి విషపూరిత వ్యాఖ్యలు చేయమని ఏ విదేశీ ఏజెన్సీ డబ్బులు ఇస్తోందంటూ ఫ్రాంకోయిస్‌పై మండిపడ్డారు.

'నన్ను జైలులో పెట్టించారు.. ఆ పార్టీకి వోటు వేయను'



ఎమ్మెల్యే రఘురాజ్ ప్రతాప్ సింగ్ అలియాస్ రాజా భయ్యా

- ఇండిపెండెంట్ ఎమ్మెల్యే రఘురాజ్ ప్రతాప్ సింగ్
- ములాయం సింగ్ యాదవ్ సీఎం అయిన తరువాత కేసుల ఎత్తివేత
- బిజెపికి వోటు వేసినట్లు చెప్పిన బీఎస్పీ ఎమ్మెల్యే



బీఎస్పీ ఎమ్మెల్యే అనిల్ సింగ్

లక్నో : ఉత్తరప్రదేశ్‌లో 10 రాజ్యసభ సీట్లకు శుక్రవారం జరిగిన పోలింగ్ సాయంత్రం 5 గంటలకు ముగిసింది. అయితే, ఈ ఎన్నికల్లో బీజేపీ 8, ఎస్పీ ఒక స్థానంలో సులభంగా గెలిచేందుకు అవకాశం ఉండగా పదో స్థానం కోసం బీజేపీ అదనంగా బరిలో దించిన అభ్యర్థికి, బీఎస్పీ మధ్య తీవ్రమైన పోటీ నెలకొన్న విషయం తెలిసిందే. అయితే, ఈ ఎన్నికల్లో తన వోటు బీఎస్పీ అధినేత్రి మాయావతి పార్టీకి మాత్రం కచ్చితంగా కాదని ఇండిపెండెంట్ ఎమ్మెల్యే రఘురాజ్ ప్రతాప్ సింగ్ అలియాస్ రాజా భయ్యా అన్నారు. తన వోటు సమాజ్ వాదీ పార్టీకి చెందుతుందని అన్నారు. వోటు వేసిన అనంతరం రఘురాజ్ ప్రతాప్ మీడియాతో మాట్లాడుతూ, 'గతంలో నాపై తప్పుడు కేసులు బనాయించి అప్పటి సీఎం మాయావతి నన్ను జైలుకు పంపారు. ఆ మరుసటి ఏడాది (2003లో) ఎస్పీ అధినేత ములాయం సింగ్ యాదవ్ సీఎం అయిన తరువాత నాపై నమోదైన తప్పుడు కేసుల నుంచి విముక్తి కల్పించారు. అందుకే ఎస్పీకి, ములాయం, అఖిలేశ్ అంటే ఎంతో గౌరవం ఇస్తాను' అని చెప్పారు. 'ఈ ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థి భీమ్‌రావ్ అంబేద్కర్‌కు ఎస్పీ మద్దతు ఇస్తోంది కదా. మీ వోటు బీఎస్పీకి వెళుతుందా' అని మీడియా రాజా భయ్యాను అడగగా ఆ ఎమ్మెల్యే ఇలా స్పందించారు. 'నా వోటు ఎస్పీకే చెందుతుంది. ఎస్పీ–బీఎస్పీ పొత్తు గురించి నాకు ఎలాంటి అభ్యంతరమూ లేదు. కానీ అన్యాయంగా నాపై కేసులు బనాయించి జైలులో పెట్టించిన మాయావతి పార్టీ (బీఎస్పీ)కి మాత్రం నా వోటు ఎప్పటికీ చెందదు' అంటూ ఉద్వేగానికి లోనయ్యారు. దీనిపై అఖిలేశ్ స్పందిస్తూ 'సమాజ్‌వాదీ పార్టీకి మద్దతు తెలిపినందుకు ధన్యవాదాలు' అని ట్వీట్ చేశారు అఖిలేశ్.

రఘురాజ్ ప్రతాప్ సింగ్ అలియాస్ రాజా భయ్యా 1993 నుంచి జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతాప్‌గఢ్‌లోని కుండా నియోజకవర్గం నుంచి వరుసగా గెలుపొందుతున్న విషయం తెలిసిందే. ఉత్తర ప్రదేశ్‌లోని బీఎస్పీ ఎమ్మెల్యే అనిల్ సింగ్ క్రాస్ వోటింగ్‌కు పాల్పడ్డారు. రాజ్యసభ ఎన్నికల్లో తాను బిజెపికి వోటు వేసినట్లు పరోక్షంగా వెల్లడించారు. వోటు వేసిన అనంతరం ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను ఉద్దేశిస్తూ తాను మహారాజ్‌జీ వెంట ఉన్నానని చెప్పారు. దీంతో ఆయన బిజెపికి వోటు వేసినట్లు భావిస్తున్నారు. ఉన్నావ్ ఎమ్మెల్యే అయిన అనిల్ సింగ్ వోటు బిజెపికి కీలకంగా మారనుంది. అనిల్ సింగ్ బీఎస్పీకి వోటు వేశాడని అనుకోవడం లేదని బీఎస్పీ ఉపాధ్యక్షుడు ఉమా శంకర్ కూడా వెల్లడించారు. ఆయన గురువారం రాత్రి పార్టీ సమావేశానికి రాలేదని, బీఎస్పీ అధినేత్రి మాయావతితో ఉదయం అల్పాహారం సమయంలో జరిగిన సమావేశానికి కూడా హాజరు కాలేదని స్పష్టం చేశారు. మరో వైపు కాంగ్రెస్ ఎమ్మెల్యే నరేశ్ సైని కూడా బిజెపికి మద్దతుగా వోటు వేశారని వార్తలు వచ్చాయి. అయితే అవన్నీ వదంతులని, తాను బీఎస్పీ అభ్యర్థి భీమ్‌రావ్ శంకర్‌కే వోటు వేశానని నరేష్ వెల్లడించారు.

ఏడుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఒకేసారి కలసి వెళ్లి వోటు వేశారు. జైలులో ఉన్న ఎస్పీ ఎమ్మెల్యే, బీఎస్పీ ఎమ్మెల్యే వోటింగ్‌కు అర్హులు కారని కోర్టు తీర్పు చెప్పింది. స్వతంత్ర ఎమ్మెల్యే అమన్ మణి త్రిపాఠి తన మద్దతు బిజెపికే అని స్పష్టం చేశారు. ఉత్తర ప్రదేశ్ నుంచి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ కూడా బరిలో ఉన్నారు. యూపీలోని 10 స్థానాల్లో 8 చోట్ల బిజెపి సులువుగా గెలుస్తుండగా ఎస్పీ, బీఎస్పీ, కాంగ్రెస్ పొత్తు కారణంగా మరో సీటు గెలవడంపై అనుమానాలు నెలకొన్నాయి.

స్లెడ్జింగ్ చేయడం ఇష్టం ఉండదు




ముంబయి : క్రికెట్ మైదానంలో స్లెడ్జింగ్ చేయడం ఇష్టం ఉండదు అని చెప్పాడు భారత క్రికెటర్ రహానె. తాజాగా మహారాష్ట్ర మోటార్ వెహికల్ డిపార్ట్‌మెంట్(ఎమ్‌వీడీ) రహదారి భద్రత, శబ్ద కాలుష్యంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఓ కార్యక్రమం చేపట్టింది. ఇందులో భాగంగా మార్చి 24 అంటే శనివారం ముంబయిలోని వాంఖడే మైదానంలో ఓ ఎగ్జిబిషన్ మ్యాచ్ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా రహానె మాట్లాడుతూ.. మైదానంలో స్లెడ్జింగ్ చేయడం ఇష్టం ఉండదు. అలాగే డ్రైవింగ్ చేసే సమయంలో అనవసరంగా కారు హారన్ మోగించడం కూడా నాకు ఇష్టం ఉండదు. ముంబయి లాంటి మెట్రో నగరాల్లో శబ్ద కాలుష్యం అనేది చాలా పెద్ద సమస్య అని అన్నాడు రహానె. రోడ్ సేఫ్టీ ఎలెవన్-నో హాంకింగ్ ఎలెవన్ మధ్య అధికారులు ఓ టీ20 మ్యాచ్ నిర్వహిస్తున్నారు. యువరాజ్ సింగ్, కేఎల్ రాహుల్, దినేశ్ కార్తీక్, హర్భజన్ సింగ్, శిఖర్ ధావన్, హార్దిక్ పాండ్య, సురేశ్ రైనా కూడా ఈ ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో ఆడనున్నారు. ఈ ఏడాది ఐపీఎల్‌లో రహానె రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే. ఏప్రిల్ 7నుంచి ఐపీఎల్ ప్రారంభంకానుంది.

39 తర్వాత జింబాబ్వే తొలిసారి




హరారే: ప్రపంచకప్‌లో ఆడాలన్న జింబాబ్వే ఆశలు ఆవిరయ్యాయి. క్వాలిఫయర్స్‌లో భాగంగా యూఏఈతో ఆఖరి బంతి వరకు ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో జింబాబ్వే ఓటమిపాలైంది. చివరి బంతికి సిక్సర్ కొడితే జింబాబ్వే గెలిచేదే, కానీ క్రీజులో ఉన్న ఇర్విన్ రెండు పరుగులే చేయడంతో యూఏఈ 3 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన యూఏఈ 47.5 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 235 పరుగులు చేసింది. రమీజ్ (59) టాప్ స్కోరర్. వర్షం కారణంగా జింబాబ్వే లక్ష్యాన్ని 40 ఓవర్లలో 230కి కుదించగా.. సీన్ విలియమ్స్ (80) పోరాడినా, జింబాబ్వే 226/7కే పరిమితమై ఓటమిపాలైంది. 1979 తర్వాత జింబాబ్వే ప్రపంచ కప్‌కు దూరం కావడం ఇదే తొలిసారి. వరల్డ్ కప్‌కు జింబాబ్వే అర్హత సాధించలేకపోవడంతో అఫ్గానిస్తాన్, ఐర్లాండ్ జట్లు రేసులోకి వచ్చాయి. శుక్రవారం ఈ రెండు జట్ల మధ్య జరిగే మ్యాచ్ విజేత వరల్డ్‌కప్‌కు అర్హత సాధిస్తుంది. ఈ మ్యాచ్ రద్దయితే రన్‌రేట్ ప్రకారం ఐర్లాండ్ ముందుకు వెళుతుంది.

దీపికతో నటించను : విరాట్



బెంగళూరు : బాలీవుడ్ భామ దీపిక పదుకొణెతో నటించనని భారత క్రికెట్ జట్టు సారథి విరాట్ కోహ్లీ తేల్చి చెప్పినట్లు సమాచారం. ఇంతకీ కోహ్లీ ఏంటి? దీపికతో నటించడం ఏమిటి అనే కదా మీ సందేహం. ప్రస్తుతం భారత్‌లో మెగా ఐపీఎల్ టోర్నీ సందడి మొదలైంది. ఏప్రిల్ 7 నుంచి ప్రారంభమయ్యే ఈ టోర్నీ కోసం ఇప్పటి నుంచి నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) జట్టుకు గోఐబిబో రూ.11కోట్లతో ఒప్పందం కుదుర్చుకుంది. 2017లో బాలీవుడ్ భామ దీపిక పదుకొణెని గోఐబిబో బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించుకుంది. తాజాగా ఆర్‌సీబీతో ఒప్పందం కుదుర్చుకున్న గోఐబిబో విరాట్ కోహ్లీ-దీపిక పదుకొణె మీద ఐపీఎల్ కోసం ఓ యాడ్ తీద్దామనుకున్నారు. ఇదే విషయాన్ని కోహ్లీకి తెలపగా.. దీనికి అతడు నో చెప్పినట్లు సమాచారం. దీంతో గోఐబిబో ఆర్‌సీబీతో ఒప్పందాన్ని రద్దు చేసుకునే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. మా యాడ్‌లో నటించనని కోహ్లీ నో చెప్పలేదు. ప్రచార కార్యక్రమాల్లో మరో సెలబ్రెటీతో నటించనని మాత్రమే చెప్పాడు అని గోఐబిబో నిర్వాహకులు తెలిపారు. ఇప్పటికే ఒప్పో మొబైల్స్‌కి కోహ్లీ, దీపికలు బ్రాండ్ అంబాసిడర్లుగా ఉన్న సంగతి తెలిసిందే. గతంలో ఆర్‌సీబీ జట్టుకు దీపిక పదుకొణె బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న సంగతి తెలిసిందే. 2007-08 సమయంలో ధోనీ ఆ తర్వాత యువరాజ్ సింగ్‌తో డేటింగ్‌లో ఉన్నట్లు కూడా అప్పట్లో వార్తలు వచ్చాయి. దీపిక కోసమే ధోనీ తన పొడవాటి జట్టును కత్తిరించేసుకున్నాడని కూడా రూమర్లు చక్కర్లు కొట్టాయి.

సఫారీ బౌలర్ అరుదైన రికార్డు.!



కేప్‌టౌన్ : దక్షిణాఫ్రికా పేసర్ మోర్నీ మోర్కెల్ అరుదైన రికార్డును సొంతం చేసుకున్నాడు. స్వదేశంలో ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడో టెస్టులో 300 వికెట్ల పడ గొట్టిన ఐదో సాఫారీ టెస్ట్ బౌలర్‌గా గుర్తింపు పొందాడు. అంతకు ముందు అల్లాన్ డోనాల్డ్ (330), షాన్ పొలాక్ (421), మఖాయ ఎన్తినీ (390), డేల్ స్టేయిన్(419) లు ఈ ఘనతను సొంతం చేసుకున్న జాబితాలో ఉన్నారు. తాజాగా ఆసీస్‌తో జరుగుతున్న టెస్టు రెండో రోజు ఆటలో మోర్కెల్ ఆసీస్ బ్యాట్స్‌మన్ ఖాజా, స్మిత్, మార్ష్‌లను అవుట్ చేసి ఈ ఘనతను సొంతం చేసుకున్నాడు. ఇక ఆట అనంతరం మోర్కెల్ మాట్లాడుతూ.. ఈ రికార్డు సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశాడు. దక్షిణాఫ్రికాకు ఆడటమే ప్రత్యేకమన్న మోర్కెల్.. భారత్‌పై అరంగేట్ర మ్యాచ్, టెస్టుల్లో నెం1గా నిలవడం, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌లను వారి సొంత గడ్డలపై ఓడించడం తన జీవితంలో మరిచిపోలేని అనుభూతి ఇచ్చినట్లు చెప్పుకొచ్చాడు.

ప్రాక్టీస్‌లో ధనాధన్...



చెన్నై : ఈ ఏడాది మెగా ఐపీఎల్ టోర్నీ సందడి ఇప్పటికే ప్రారంభమైంది. ఆటగాళ్లందరూ ప్రాతినిధ్యం వహించే జట్లతో చేరిపోయారు. కొత్త జెర్సీలతో ఫొటో షూట్లు, ప్రాక్టీస్‌లతో సందడిగా గడుపుతున్నారు. ఈ నేప థ్యంలో ఆటగాళ్లు ఏం చేస్తున్నారో ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా వెల్లడిస్తున్నారు. రెండేళ్ల నిషేధం ముగించుకుని ఈ ఏడాది తిరిగి ఐపీఎల్ ఆడుతోన్న జట్టు చెన్నై సూపర్‌కింగ్స్. ఐపీఎల్‌లో ఈ జట్టుకు ఉన్న క్రేజ్ ఏంటో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. మహేంద్ర సింగ్ ధోనీ నాయకత్వంలోనే చెన్నై బరిలో దిగుతోంది. తాజాగా ధోనీ బ్యాటింగ్ చేస్తు న్న వీడియోలను చెన్నై సూపర్ కింగ్స్ ట్విటర్ ద్వారా పంచుకుంది. ఐపీఎల్ ప్రారంభ సీజన్ నుంచి ధోనీ చెన్నై జట్టుకు నాయకత్వం వహిస్తున్న సం గతి తెలిసిందే. ఫిక్సింగ్ ఆరోపణల కారణంగా చెన్నై జట్టు గత రెండేళ్లు నిషేధానికి గురైంది. ఆ సమయంలో ధోనీ రైజింగ్ పుణె సూపర్ జెయింట్స్ కు ప్రాతినిథ్యం వహించిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది జనవరి 4న నిర్వహించిన ప్లేయర్ రిటెన్షన్‌లో చెన్నై ధోనీతో పాటు జడేజా, రైనాను తన వద్దే అట్టిపెట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఐపీఎల్‌లో భాగంగా చెన్నై తన తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ముంబయి ఇండియన్స్‌తో తలపడనుంది. ఏప్రిల్ 7న టోర్నీ ప్రారంభ వేడుకల అనంతరం వాంఖడే మైదానంలో ఈ మ్యాచ్ జరగనుంది.

ఆన్‌లైన్‌లో సన్‌రైజర్స్ మ్యాచ్ టికెట్స్ : నగరంలో జరిగే ఐపీఎల్-2018 మ్యాచ్‌లను చూడాలనుకుంటున్న క్రికె ట్ అభిమానులకు సన్‌రైజర్స్ హైదరాబాద్ శుక్రవారం శుభావార్త తెలిపింది. ఉప్పల్ స్టేడియంలో జరిగే మ్యాచ్‌ల టికెట్లను ఆన్‌లైన్‌లో ముందస్తుగా కొనగోలు చేయవచ్చని తన అధికారిక ట్విటర్‌లో పేర్కొంది. మన సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ డేవిడ్ వార్నర్ స్టేడియంలోని స్టాండ్స్‌లో మిమ్మల్ని చూడాలనుకుంటున్నాడు. అమ్మకానికి ఆన్‌లైన్‌లో టిక్కెట్లు అందుబాటులో ఉన్నాయి. తక్షణమే వెళ్లి మీకు నచ్చిన మ్యాచ్‌ను బుక్ చేసుకోండి. అని వార్నర్ వీడియోతో కూడిన సందేశాన్ని ట్వీట్ చేసింది. ఇక మరో ట్వీట్‌లో కప్ కొట్టడానికి మీ మద్దతు కావాలి.. గేమ్ మొదలైంది టికెట్స్ బుక్ చేసుకొండి అని పేర్కొంది. ఉప్పల్ స్టేడియంలో జరిగే మ్యాచ్ ల టికెట్ ధరలు రూ.500, రూ.781, రూ.976, రూ.1,171, రూ.2,734, రూ. 3,906 లుగా ఉన్నాయి. హైదరాబాద్‌లో మెత్తం 7 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇక హైదరాబాద్‌లో ఏప్రిల్ 9న రాజస్థాన్ రాయల్స్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్ తొలి మ్యాచ్ ఆడనుంది. ఐపీఎ ల్-11 తొలి మ్యాచ్ ఏప్రిల్ 7న ముంబైలోని వాంఖ్డే స్టేడియం వేదికగా ఆరంభ వేడుక్ల అనంత్రం డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్, చెన్నై సూప్ర్ కింగ్స్ జట్ల మధ్య జరగనుంది.

నేను సరిగ్గా ఆడిఉంటే... మేమే గెలిచేవాళ్లం

ఫైనల్లో ఓటమిపై బంగ్లా ఆటగాళ్ల ఆవేదన



న్యూఢిల్లీ : నిదహాస్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ ఓటమి బాధ నుంచి బంగ్లాదేశ్ ఆటగాళ్లు ఇప్పట్లో బయటపడేలా లేరు. అప్పటివరకూ తప్పక గెలుస్తాం..కప్ మనదే..అనే ఉత్సాహంతో బంగ్లాదేశ్ బౌలర్లు కట్టుదిట్టంగా బంతులు విసిరారు. దీంతో విజయం దాదాపు బంగ్లాదేశ్ వశమయ్యేలా కనిపించింది. కానీ మనీశ్ పాండే అవుట్ అయ్యాక క్రీజులోకి వచ్చిన భారత వికెట్ కీపర్ దినేశ్ కార్తీక్ ఒక్కసారిగా మ్యాచ్ సమీకరణాలనే మార్చేశాడు. కేవలం 8 బంతుల్లో 29పరుగులతో చెలరేగి ఆడి అటు భారత్‌కు చిరస్మరణీయ గెలువు అందించగా, బంగ్లాదేశ్ జట్టుకు మాత్రం నిద్రలేని రాతలు మిగిల్చాడు. ఈ క్రమంలో బంగ్లాదేశ్ ఓటమికి నేను కారణం అంటే..నేను కారణమంటూ ఒక్కొక్క బంగ్లాదేశ్ ఆటగాళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముందుగా బంగ్లాదేశ్ బౌలర్ రుబెల్ హుస్సేన్ జట్టు ఓటమిని గురించి మొదటగా స్పందించాడు. మ్యాచ్ తర్వాత నిరాశకు లోనయ్యా. మ్యాచ్ గెలిచేస్థాయి నుంచి ఓడిపోయే స్థితికి వస్తామని అనుకోలేదు. ప్రతి ఒక్కర్నీ క్షమాపణ కోరుతున్నా. మమల్ని మన్నించండి అంటూ రుబెల్ ఫేస్‌బుక్ ద్వారా పేర్కొన్నాడు. మ్యాచ్‌లో కీలకమైన 19వ ఓవర్ వేసిన రుబెల్..దినేశ్ ధాటికి 22పరుగులు సమర్పించుకున్నాడు. దీంతో 12 బంతుల్లో 34పరుగులుగా ఉన్న సమీకరణం..ఒక్కసారిగా 6బంతుల్లో 12 పరుగులుగా మరింది. ఇక అనంతరం బంతి అందుకున్న సౌమ్య సర్కార్ ఎలాంటి ఒత్తిడి లేకుండా కట్టుదిట్టంగా బంతులు విసిరే ప్రయత్నం చేశాడు. కానీ నాలుగో బంతిని విజయ్ శంకర్ బౌండరీకి తరలించడం, ఆఖరి బంతిని దినేశ్ కార్తీక్ భారీ సిక్సర్‌గా మలచడంతో మ్యాచ్ బంగ్లాదేశ్ చేజారింది. దీంతో మ్యాచ్ ఓటమిలో తనది కూడా బాధ్యత అంటూ సౌమ్య సర్కార్ మీడియా ముందు తన ఆవేదన వ్యక్తం చేశాడు. నేను అంతకుముందు చాలాసార్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేశాను. కానీ ఇలాంటి కఠిన సమయంలో మాత్రం ఎప్పుడు బౌలింగ్ చేయలేదు. ఐతే ఇలాంటి సంక్లిష్ట పరిస్థితులలో బౌలింగ్ చేసిన అనంతరం..ఇక ఎలాంటి పరిస్థితుల్లోనైనా కట్టుదిట్టంగా బౌలింగ్ చేయగలననే నమ్మకం నాకు వచ్చింది. మా జట్టు క్రమంగా టీ20 గేమ్‌కు అలవాటు పడుతుంది. ఇంతకుముందు మేము టీ20ల్లో భారీ తేడాతో ఓటమిపాలయ్యేవాళ్లం. కానీ ఇప్పుడు మా ప్రదర్శన మెరుగుపడటంతో 200పరుగులు కూడా సాధించగలుగుతున్నాం. అదేవిధంగా ప్రత్యర్థి నిర్దేశించిన భారీ లక్ష్యాలను సులువుగా ఛేదించగలుగుతున్నామని ఈ బంగ్లాదేశ్ బౌలర్ చెప్పుకొచ్చాడు.
మరోవైపు మ్యాచ్ కోల్పోయిన తర్వాత మా డ్రెస్సింగ్ రూమ్‌లో భావోద్వేగ వాతావరణం నెలకొంది. ఇక నా విషయానికొస్తే నేను ఇంకా దాని గురించే ఆలోచిస్తున్నా. ఎప్పుడైనా ఈ ఆలోచన వస్తే మ్యాచ్ కోల్పోవడానికి కారణం నేనేనంటూ చింతిస్తుంటాను. అదే ఆ సమయంలో నేను అద్భుతంగా బౌలింగ్ చేసి ఉంటే, 16కోట్ల మంది ప్రజల పెదవులపై చిరునవ్వును చూసేవాళ్లమని సౌమ్య సర్కార్ ఆవేదనతో మాట్లాడాడు.

కుటుంబాన్ని విచ్ఛిన్నం చేసే కుట్ర : షమీ



కోల్‌కతా : తన కుటుంబాన్ని విచిన్నం చేయడానికి ఎవరో కుట్ర పన్నుతున్నారని టీమిండియా పేసర్ మహ్మద్ షమీ ఆరోపించాడు. తన భార్య హసీన్ జహాన్ చేసిన గృఎహ హింస ఆరోపణలు, క్రిమినల్ కేసులు, కాంట్రాక్ట్ నిలిపివేతలతో పాటు ఫిక్సింగ్ తరహా వివాదంతో గత రెండు వారాలుగా షమీ ఉక్కిరిబిక్కిరవుతున్న విషయం తెలిసిందే. ఫిక్సింగ్ ఆరోపణలతో విచారణ చేపట్టిన బీసీసీఐ అవినీతి వ్యతిరేక విభాగం (ఏసీయూ) షమీకి గురువారం క్లీన్‌చీట్ ఇచ్చింది. ఈ సందర్భంగా షమీ మీడియాతో మాట్లాడుతూ.. తనపై, తన కుంటుంబంపై అసత్య ఆరోపణలు చేస్తూ తన కుటుంబాన్ని విచ్చిన్నం చేయాలని ఎవరో కుట్ర చేస్తున్నారని ఆరోపించాడు. ఈ అసత్య ఆరోపణలపై న్యాయబద్ధంగా పోరాటం చేస్తానన్నాడు. ఇక నుంచి క్రికెట్‌పై పూర్తిగా దృష్టి సారిస్తానని, నా కోపాన్నంతా సానుకూల ధోరణితో ఆటలో చూపిస్తానన్నాడు. ఇకపై తన బౌలింగ్ గురించే మాట్లాడుకునేలా చేస్తానని ధీమా వ్యక్తం చేశాడు. తనే తప్పు చేయలేదని, బీసీసీఐకి ఎంత కృఎతజ్ఞతలు చెప్పినా తక్కువేనని ఈ స్టార్ క్రికెటర్ చెప్పుకొచ్చాడు. ఏసీయూ రిపోర్ట్‌తో బీసీసీఐ షమీని వార్షిక వేతనాల కాంట్రాక్టు జాబితాలో చోటు కల్పించిది. అంతేగాకుండా షమీ ఐపీఎల్‌లో పాల్గొనడంపై కూడా మార్గం సుగుమమైంది. ఫిక్సింగ్ ఆరోపణల్లో క్లీన్ చీట్ వచ్చినా షమీపై ఉన్న గృహహింస కేసులు, పలు ఆరోపణలపై కోల్‌కతా పోలీసులు విచారణ జరువుతున్నారు. ఇక మరోవైవు హసీన్ జహాన్ మ్రాతం వెనక్కి తగ్గడం లేదు.



మమతా బెనర్జీని కలిసిన షమీ భార్య

క్రికెటర్ మహమ్మద్ షమీపై తీవ్ర ఆరోపణలు చేసిన ఆయన భార్య హసీన్ జహాన్ ఈ విషయంపై శుక్రవారం పశ్చిమబంగా ముఖ్యమంత్రి మమతా బెనర్జీని కలిశారు. గృహహింస కేసు సహ మ్యాచ్ ఫిక్సింగ్ కోసం ముడుపులు స్వీకరించాడని ఆమె షమిపై ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. అతనిపై చర్యలు తీసుకోవాలని మమతను అభ్యర్థించారు. షమీపై ఆరోపణలకు సంబంధించి పలు వివరాలను ఆమె ముఖ్యమంత్రికి అందించారు. షమీ తనను వేధిస్తున్నారని ఆరోపిస్తూ అతనిపై గృహహింస కేసు పెట్టారు. మ్యాచ్ ఫిక్సింగ్ కోసం షమీ డబ్బులు కూడా తీసుకున్నాడని హసీన్ ఆరోపించారు.

ఏ స్థానంలోనైనా బ్యాటింగ్‌కు సిద్ధం : సాహా



న్యూఢిల్లీ: ఐపీఎల్‌లో ఏ స్థానంలోనైనా బ్యాటింగ్‌కు సిద్ధమని అంటున్నాడు వృద్ధిమాన్ సాహా. ఈ ఏడాది నిర్వహించిన వేలంలో సాహాను సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ.5కోట్లకు సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా సాహా మాట్లాడుతూ.. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఏ స్థానంలోనైనా బ్యాటింగ్ చేసేందుకు సిద్ధంగా ఉన్నాను. టాప్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేయడాన్ని ఇష్టపడతా. కానీ, డేవిడ్ వార్నర్-శిఖర్‌ధావన్ రూపంలో జట్టుకు మంచి ఓపెనింగ్ జోడీ ఉంది. కాబట్టి ఏ స్థానంలోనైనా, చివరికి లోయర్ ఆర్డర్‌లో అయినా బ్యాటింగ్ చేసేందుకు సిద్ధం అని తెలిపాడు సాహా. గతంలో కింగ్స్ ఎలెవన్ పంజాబ్‌కు ఆడాను. కాబట్టి, మొహాలీలో వికెట్ ఎలా ఉంటుందో నాకు తెలుసు. ఇప్పుడు హైదరాబాద్‌కు ఆడుతున్నాను. ఈ వికెట్‌కు అలవాటు పడేందుకు కాస్త సమయం పట్టొచ్చు. ఇది పెద్ద సమస్య కాకపోవచ్చు. నెట్స్‌లో రషీద్ ఖాన్ బౌలింగ్‌లో కీపింగ్ ప్రాక్టీస్ చేస్తున్నా. అలాగే బ్యాటింగ్ కూడా. అతని బౌలింగ్‌లో ఔటయ్యాను కూడా. ఈ టోర్నీలో చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగే మ్యాచ్ హోరాహోరీగా జరగొచ్చు. నా జట్టే గెలవాలని కోరుకుంటున్నాను. కానీ, చెన్నై బెంచ్ చాలా పటిష్టంగా ఉంది అని సాహా వివరించాడు. ఈ టోర్నీ తర్వాత టీమిండియా ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. అక్కడి పరిస్థితులు పూర్తి విభిన్నం. నెల రోజులు ముందుగానే వెళ్లడం కాస్త కలిసొచ్చే అంశమే. భారత్ తరఫున నేను ఇప్పటి వరకు ఇంగ్లాండ్‌లో ఆడలేదు. ఇండియా-ఎ తరఫున ఆడిన అనుభవం ఉంది అని చెప్పాడు సాహా.

రాష్ట్ర ఖోఖో జట్ల ప్రకటన



హైదరాబాద్ : జాతీయ ఖోఖో చాంపియన్‌షిప్‌లో పాల్గొనే రాష్ట్ర బాలబాలికల జట్లను గురువారం ప్రకటించారు. ఈ జట్లు మణిపూర్‌లోని తౌబాల్ నగరంలో సోమవారం నుంచి శుక్రవారం వరకు జరిగే జాతీయ ఖోఖో టోర్నీలో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తాయి. బాలబాలికల జట్లకు కోచ్‌గా ఎన్. కష్ణమూర్తి, మేనేజర్‌గా గోపాల్ వ్యవహరిస్తారు. ఈ సందర్భంగా శాట్స్ చైర్మన్ ఎ.వెంకటేశ్వర్ రెడ్డి రాష్ట్ర జట్లకు ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. వారికి స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. జాతీయ, అంతర్జాతీయ టోర్నీల్లో తెలంగాణ జట్లు రాణించి రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ఖోఖో సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి వై. శ్రీనివాసరావు, ఉమ్మడి కార్యదర్శి కె. రామకష్ణ, కోశాధికారి ఎన్. కష్ణమూర్తి, మేనేజర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

జట్ల వివరాలు బాలురు : బి. మహేశ్, బి. సోమరాజు, జగతిబాబు, అశోక్ (రంగారెడ్డి), బి. ప్రవీణ్, మాజిద్ పాషా, డి. వినయ్ (వరంగల్), బి. రమేశ్, కె. రమేశ్(ఆదిలాబాద్), నరసింహస్వామి, ధీరజ్ (హైదరాబాద్).

బాలికలు: బి. రేణుక, కె. అనూష (రంగారెడ్డి), ఎ. సంధ్య, పొనిక, శిరీష (వరంగల్), స్రవంతి, మహేశ్వరి (హైదరాబాద్), సి. కారుణ్య, లావణ్య, పరిమళ (నల్లగొండ), జి. కష్ణమ్మ (మహబూబ్‌నగర్), శారద సోని (ఖమ్మం).







హైదరాబాద్ : ప్రతిష్ఠాత్మక తెలంగాణ ప్రీమియర్ లీగ్ (టీపీఎల్) సీజన్-2 క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం హైదరాబాద్‌లోని లాల్ బహదూర్ స్టేడియంలో ప్రారంభమైంది. ఈ పోటీలను హైదరాబాద్ నగర మేయర్ బొంతు రామ్మోహన్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (శాట్స్) చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, టీపీఎల్ చైర్మన్ మన్నే గోవర్దన్ రెడ్డి, టీపీఎల్ ఎండీ దేవేందర్ ప్రారంభించారు. తెలంగాణలోని అన్ని జిల్లాలకు చెందిన యువ క్రికెటర్లతో ఏర్పాటు చేసిన 12 జట్లు ఈ టోర్నీలో పాల్గొంటున్నాయి. ఏప్రిల్ 1న ఫైనల్ మ్యాచ్ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ప్రారంభ మ్యాచ్‌లో రంగారెడ్డి రాయల్స్ జట్టు.. ఖమ్మం కమాండర్స్ జట్టుపై 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. రంగారెడ్డి జట్టు బ్యాట్స్‌మన్ సశ్వంత్ 56 పరుగులతో నాటౌట్‌గా నిలిచి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.